WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

ఆదివారం మే 25, 2025

సంపుటి - 21 | పేజీలు -12 + 8
సంచిక 248 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు




- పారిశుద్య నిర్వహణ ప్రథమ కర్తవ్యం
- ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యం

**శ్రీకాకుళం, (నినాదం):** వచ్చేది వర్షాకాలం. వర్షాకాలంఓనే సీజనల్ వ్యాధులు ఇబ్బంది పెడు తాయి. ఏటా ఇలాంటి సమ్యలు చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలో ఇప్పటి నుంచే సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలి.


TV3 CHANNEL


## సరిహద్దులు దాటుతున్న సన్నబియ్యం

4

- ఆదాయ వనరుగా రూపాయి కిలో పథకం
- విషయం తెలిసినా పట్టించుకోని అధికారగణం



# ఎవరా దయ్యాలు... ఏమిటా రహస్యం

బిఆర్ఎస్‌లో ఏం జరుగుతోందన్న చర్చ | పార్టీలో సంచలనంగా మారిన కవిత వ్యాఖ్యలు

**హైదరాబాద్, (నినాదం):** కేసీఆర్ దేవుడు.. కానీ, ఆయన చుట్టూ కొన్ని దయ్యాలు ఉన్నాయి. వాళ్ల వల్ల చాలా నష్టం జరుగుతోందని ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు బిఆర్ఎస్ రాజకీయాల్లో సంచలనంగా మారాయి. కవిత తాను లేఖ రాసానని ఒప్పుకున్నారు. ఈ లేఖ బిఆర్ఎస్ అంతర్గత రాజకీయాలకే సంబంధించింది తప్ప మరోటి కాదు. తెలంగాణ రాజకీయాలతో దీనికి ఎలాంటి సంబంధంలేదు. బిఆర్ఎస్‌లో జరుగుతున్న నిరంకుశ విధానాలను ఎండగట్టే లక్ష్యంతో కవిత ఈ లేఖ రాసారని అర్థం అవుతోంది. ఇక దయ్యాలు అంటే ఎవ రన్న


వివరాలు 2లో..


## 2 నుంచి అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్



- ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు
- తొమ్మిది ఎస్.ఆర్.వోల్లో అదనపు సిబ్బంది
- నిషేధిత భూముల వివరాలకు ప్రత్యేక పోర్టల్
- వీలైనంత త్వరలో గ్రామపరిపాలనాధికారుల సేవలు
- నేడు రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి


వివరాలు 2లో..


**హైదరాబాద్, (నినాదం):** స్టాంప్స్, రిజిస్ట్రేషన్‌శాఖలో చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానాన్ని జూన్ 2 నుంచి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార



2

## మరోమారు దేశంలో కరోనా డేంజర్ బెల్స్

పలు రాష్ట్రాల్లో నమోదవుతున్న కేసులు

**న్యూఢిల్లీ, (నినాదం):** కరోనా వైరస్ పూర్తిగా తుడిచి పెట్టుకు పోయిందన్న తరుణంలో మరోసారి పంజా విసురుతోంది. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాల్లు ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో వైరస్ కేసులు వెలుగు చూస్తున్నా యి.

## మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది

- పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదు
- అంతర్గత విషయాలు బయట మాట్లాడడం సరికాదు
- మా పార్టీలోనూ రేవంత్ కోవర్టులు ఉంటే ఉండొచ్చు
- కవిత లేఖపై మీడియా సమావేశంలో స్పందించిన కెటిఆర్




**హైదరాబాద్, (నినాదం):** పార్టీ అధినేతకు సూచనలు చేయాలనుకుంటే లేఖలు రాయవచ్చునని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత లేఖపై కెటిఆర్ స్పందించారు. అంతర్గతంగా మాట్లాడే అంశాలు బయట మాట్లాడటం సరికాదని, పార్టీలో అందరం కార్యకర్తలమే..ఇది అందరికీ వర్తిస్తుందని చెప్పారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, కోవర్టులు సమయం వచ్చినప్పుడు వారే బయటపడతారని పేర్కొన్నారు. అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, తమ పార్టీలోనూ సిఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చునని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా


▸▸తరువాయి2లో





# మన అభివృద్ధి వేగాన్ని మరింత పెంచాలి

కేంద్ర, రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా పనిచేయాలి | నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోడీ | సిఎంలతో పిచ్చాపాటిగా చాయ్ కబుర్లు



**న్యూఢిల్లీ, (నినాదం):** కేంద్రం, రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా కలిసి పనిచేస్తే.. ఏ లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో మోడీ అధ్యక్షతన శనివారం నీతి అయోగ్ 10వ పాలక మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మనం అభివృద్ధి వేగాన్ని పెంచాలి. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి వచ్చి టీం ఇండియాలాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యం అసా ధ్యం కాదు అని చెప్పినట్లు నీతి అయోగ్ ఎక్స్ పోస్టు ద్వారా వెల్లడిరచింది. వికసిత్ భారత్ 2047 థీమ్‌తో ఈ కౌన్సిల్ సమావేశం జరిగినట్లు మోడీ వెల్లడిరచారు. ప్రతి భారతీయుడి లక్ష్యం వికసిత్ భారత్, ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు.. భారత్ కూడా వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష అని మోడీ అన్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ నితిఅయోగ్ సమావేశానికి రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు హాజరవ్వాలి. కానీ పశ్చిమబెంగాల్


▸▸తరువాయి2లో




2

## ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు

మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు : మంత్రి ఉత్తమ్

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగాయని ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బహిరంగంగా ఆరోపించారు. నిజాలు బయటపడేందుకు జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్టు స్పష్టం చేశారు.



5

## ఏడాది కావస్తున్న సిఎంను కలవరా?

సినీ పరిశ్రమ తీరుపై డిప్యూటి సిఎం పవన్ ప్రశ్నలు

తెలుగు చిత్ర పరిశ్రమపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యాలయం సంచలన ప్రకటన విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా.. తెలుగు సినిమా సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారా

## వికసిత భారత్ లక్ష్య సాధనలో మాది కీలక భూమిక

- అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక
- ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంత లక్ష్యాలు
- అందుకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్
- నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగం



## మన సంప్రదాయంలో యోగా ముఖ్యం

- అంతర్జాతీయ యోగా నిర్వహించడం అదృష్టం
- హోం మంత్రి వంగలపూడి అనిత




వివరాలు 2లో..


**విశాఖపట్నం,(నినాదం):** భారత్‌లో సంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ యోగా అని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. యోగా ఆరోగ్యానికి అవసరమని అన్నారు. నిత్యం యోగా తో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నాహకంలో భాగంగా విశాఖలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్రలో మంత్రులు

## జల దోపిడిని అడ్డుకోవాలి

- గోదావరి జలాలను ఎత్తుకుపోతుంటే చూస్తారా?
- బనకచర్లకు అనుమతితో తెలంగాణకు బిజెపి ద్రోహం
- దీనిపై వెంటనే కేంద్రాన్ని, ఎపిని నిలదీయాలి
- మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్




**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ, గోదావరి జలాలను ఎత్తుకు పోయేందుకు ఏపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఏం


▸▸తరువాయి2లో


## కోల్ సిటీ... ఇక బ్యూటీ..!




- రామగుండానికి సుందర శోభ
- జీరో ప్రమాద నగరంగా రోడ్ల విస్తరణ
- కావనుకున్నవన్నీ అవుతున్న వైనం

మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా పిలవబడే వెలుగుల సిటీ 'రామగుండం' ముగిసిన జాతరలా ఎందుకు మారింది. కార్పోరేషన్ స్థాయిలో ఉండి కనీస సదుపాయాలులేని దుస్థితి ఎందుకు ఏర్పడింది. పాలించిన ప్రజాప్రతినిధులనెందరినో ఐశ్వర్యవంతులను చేసి తానెందుకు అందవిహీనంగా మారింది. ఈ తరహా సందేహాలకు సమాధానం దొరకాలంటే ఓసారి రామగుండాన్ని సందర్శించాల్సిందే. సానుభూతితో ఒకరు... డ్రైనేజీపేరుతో మరొకరు... ఉద్యమం పేరుతో ఇంకొకరు. ఇలా గత పాలకులు రామగుండాన్ని మరుగుజ్జును చేయగా, ప్రస్తుత ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఎంట్రీ రామగుండం బ్యూటీకి దారులువేసింది. సొంతగడ్డకు ఏదో చేయాలనే తన ఆశయం ప్రగతికి ప్రాణంపోసింది. కళ తప్పిన కోల్ సిటీని బ్యూటీ సిటీగా మార్చేందుకు రాజ్ ఠాకూర్ చేస్తున్న కృషిపై 'నినాదం' ప్రోత్సాహక కథనం.


▸▸తరువాయి 12లో


## 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు

వికసిత్ భారత్ సాకారంతో స్వర్ణాంధ్ర సాధించే లక్ష్యం



- అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి
- 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు
- డిజిటల్ గవర్నెన్స్‌లో గూగుల్,ఎఐ టెక్నాలజీలను వినియోగం
- నీతి ఆయోగ్ సమావేశంలో ప్రజెంటేషన్‌తో వివరించిన సిఎం చంద్రబాబు

**హైదరాబాద్, (నినాదం):** ఎపిని అభివృద్ధి పథంలో ముందు నిలిపేలా...2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్టు ఎపి సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడిరచారు. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నామనే


▸▸తరువాయి5లో


## ఎక్కడి కుప్పలు అక్కడే

- ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం
- ముందస్తు వానలతో వడ్లు వర్షార్పణం
- తడిసి మొలకెత్తుతున్న గింజలు
- ఆందోళనలో అన్నదాతలు




వివరాలు 10లో..


**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ప్రకృతి వైపరీత్యాలు అన్నదాతను అతలాకుతలం చేస్తున్నాయి. ముందస్తు వానలు రైతులను నిండా ముం చుతున్నాయి. ప్రకృతికి తోడు ప్రభుత్వం, అధికార యంత్రాంగం సైతం అన్నదాతల పాలిట శాపంగా మారుతున్నారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వ యంత్రాంగం సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో అన్నదాత ఆగమాగం అవుతున్నాడు. యా సంగి సీజన్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ళు నామమాత్రంగానే జరుగుతున్నాయి. మే చివరి వరకు దాదాపుగా కొనుగోళ్లు పూర్తి కావాల్సి ఉండగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 30 శాతం కూడా ధాన్యం సేకరణ జరగలేదు.

## కేరళను తాకిన రుతుపవనాలు

- 16 ఏళ్ల తరవాత ముందే వచ్చేసిన నైరుతి
- రెండురోజుల్లో ఎపిలోకి ప్రవేశించే అవకాశం



**తిరువనంతపురం, (నినాదం):** నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. దాదాపు ఎనిమిది రోజులు ముందు గానే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ శనివారం తెలిపింది. 2009 తర్వాత రుతుపవనాలు


▸▸తరువాయి2లో


## వంశీ రెండ్రోజుల కస్టడీ పూర్తి

- అస్వస్థతకు గురి కావడంతో ఆస్పత్రికి తరలింపు
- వంశీ ఆరోగ్యంపై మాజీమంత్రి పేర్ని నాని ఆరా


వివరాలు 5లో..




## కేరళను తాకిన రుతుపవనాలు

అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. చివరిసారిగా 2009, 2001 సంవత్సరాల్లో ఇంత త్వరగా రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. అప్పుడు మే 23న రాష్ట్రాన్ని రుతుపవనాలు తాకాయి. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇంత తొందరగా రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించడం ఇదే తొలిసారి. ఈ ఏడాది ముందుగానే రుతుపవనాలు వస్తాయి ఐఎండి ఇప్పటికే తెలిపింది. ఈ క్రమంలో శనివారం ఉదయం నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని కేంద్ర వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో కేరళలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో రెండు రోజుల్లో రుతుపవనాలు విస్తరిస్తాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించనున్నాయి. 2009లో మే 23న రుతుపవనాలు ప్రవేశించాయి. మళ్లీ ఇన్నాళ్లకు త్వరగా రుతుపవనాలు వచ్చాయి. సాధారణ తేదీ కంటే 8 రోజులు ముందే రుతుపవనాలు వచ్చినట్లు– ఐఎండీ పేర్కొంది. వాస్తవంగా రోహిణి కార్తె సమయంలో ఎండలు మండిపోతుంటాయి. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు తలెత్తలేదు. ఇక రోహిణి కార్తె మే 25 ఆదివారం రానుంది. ఇది జూన్ 8 వరకు ఉంటుంది. రాహిణి కార్తె సమయంలో ఎండలు భగభగ మండిపోతాయి. తీవ్ర ఉష్ణోగ్రతతో బండరాళ్లు కూడా పగిలిపోతాయంటారు. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు కనిపించకపోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తొలిసారిగా 1918 మే 11న రుతుపవనాలు ప్రవేశించిన రికార్డ్ ఉంది. అలాగే రుతుపవనాలు ఆలస్యంగా వచ్చిన రికార్డు ఉంది. 1972లో జూన్ 18న రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. గత 25 సంవత్సరాల్లో అత్యంత ఆలస్యంగా రుతుపవనాలు 2016లో వచ్చాయి. జూన్ 9న రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించాయి. ఇదిలా ఉంటే రుతుపవనాల రాకతో మే 29 వరకు కేరళ, తీరప్రాంత కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గంటకు 40–50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. తమిళనాడు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ వర్షాలు మరియు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

### మా పార్టీలో అంతర్గత

## ప్రజాస్వామ్యం ఉంది

మైక్‌లో మాట్లాడిన వారు ఉన్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది. మా పార్టీ అధ్యక్షుడికి ఏవైనా సూచనలు చేయాలను కుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమోక్రసీ ఉంది కాబట్టి.. సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా.. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షుడిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు.. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటుది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్ అని,దెయ్యం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. హైకమాండ్ కు డబ్బులిస్తూ రేవంత్ పదవి కాపాడుకుంటున్నారని, ఇడి ఛార్జ్‌షీట్‌లో పేరున్న రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. నాడు ఓటుకు నోటు స్కామ్.. ఇది సీటుకు రూటు– స్కామ్ అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. నైతికత ఉంటే ముఖ్యమంత్రి స్వచ్ఛందం గా తప్పుకోవాలని, ఆయన తప్పుకోకుంటే అధిష్టానం తొలగించాలని సూచించారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదని, మూటల మనిషి అని చురకలంటించారు. రేవంత్ ఢిల్లీ వెళ్లి చీకట్లో బిజెపి నేతల కాళ్లు పట్టుకుంటున్నారని, అమిత్ షాను రాత్రి కలిసిన రేవంత్ బయటికొచ్చిగట్టిగా మాట్లాడారని మండిపడ్డారు. నిందలు, దందాలు, చందాలు ఇదే రేవంత్ పని అని విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ పై నిందలు, కాంట్రాక్టర్లతో దందాలు, ఢిల్లీకి చందాలు అని కెటిఆర్ దుయ్యబట్టారు. బిజెపి ఎంపిల భూదందాలకు సిఎం వత్తాసు పలుకుతున్నారని, బిజెపి నేతలు రాష్ట్ర కాంగ్రెస్ నేతలను ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. అందుకే నేషనల్ హెరాల్డ్ కేసుపై నేతలు మాట్లాడట్లేదని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని అంశాలపై కేంద్రం చర్య తీసుకోవాలని కెటిఆర్ కోరారు. కేంద్రం స్పందన కోసం నెలరోజులు ఎదురు చూస్తామని, నెల తర్వాత పార్టీలో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తాం అని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్.. దయ్యం రేవంత్ రెడ్డి.. ఈ దయ్యాన్ని, శనిని ఎలా వదిలించాలనేది మా టార్గెట్‌అన్నారు.

## అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

బాపట్ల: అప్పుల బాధ తట్టుకోలేక కౌలు రైతు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి పంగులూరు మండలం జనకవరం గ్రామంలో జరిగింది. బాపట్ల జిల్లా జనకవరం గ్రామానికి చెందిన తల్లపనేని శ్రీనాథ్(37) కరోనాకు ముందు వరకు బళ్లారిలో కౌలు వ్యవసాయం చేశాడు. అక్కడ అప్పుల పాలై వ్యవసాయాన్ని ముందుకు సాగించలేక కరోనా సమయంలో స్వగ్రామమైన జనకవరం వచ్చాడు. అనంతరం గత ఐదు సంవత్సరాల నుండి స్థానికంగా కనకవరంలోనే ఉంటూ, కౌలు వ్యవసాయం చేస్తూ ఈ సంవత్సరం కూడా ఏడు ఎకరాలు కౌలు భూమి తీసుకొని అందులో నల్ల బర్లి, జూటు–, శనగ పంటలను సాగు చేశాడు. ఈ మూడు పంటలు సరైన దిగుబడి రాక వచ్చిన కాస్త కూడా ఇంతవరకు అమ్ముడుపోక అప్పుల పాలయ్యాడు. 30 లక్షలు వరకు అప్పుల పాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పుల బాధ భరించలేక ఇటీవల తనకున్న రెండు ఎకరాల 14 సెంట్లు– భూమిని కూడా అమ్మేసినట్టు చెప్పారు. గ్రామంలో సొంత ఇల్లు కూడా లేదు. ఒకవైపు పండిరచిన పంట అమ్ముడు పోక, అప్పుల బాధను తట్టుకోలేక రాత్రి పొలం వెళ్లిన శ్రీనాథ్ అక్కడే పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మరణించిన శ్రీనాథ్ కు భార్య వందన, తొమ్మిది సంవత్సరాల కుమార్తె, ఆరు సంవత్సరాల కుమారుడు ఉన్నారు.

## ఘాట్‌రోడ్డులో ఘోర ప్రమాదం

### లారీ, కారు ఢీకొని నలుగురు మృతి

కడప: కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్ రోడ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీ, కారు ఢీకొన్న ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. రాయచోటి నుంచి కడపకు కారులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గువ్వలచెరువు ఘాట్ రోడ్డు వద్దకు కారు రాగానే వెనుక వైపు నుంచి లారీ అతివేగంగా ఢీకొంది. ఆ వేగానికి లారీ కారుపై పడడంతో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారుపై పడ్డ లారీని తీసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇంకా వాహనంలో ఎవరైనా ఉన్నారా అనేది తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుల్లో ఇద్దరు పెద్దలు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెద్ద శబ్ధంతో ప్రమాదం జరగడంతో స్థానికులు గమనించి వాహనాల వద్దకు పరుగులు తీశారు. అలాగే పోలీసులకు సమాచారం అందించారు. లారీ ఢీకొనడంతో కారులో ఉన్నవారు అందు లోకి చిక్కుకుపోయారు. దీంతో పోలీసులు, స్థానికులు కలిసి వారిని కారులో నుంచి బయటకు తీశారు.

# ఎవరా దయ్యాలు.. ఏమిటా రహస్యం

చర్చ అప్పుడే మొదలయ్యింది. కుట్ర లు చేస్తున్న ఆ దయ్యాలే.. తన తండ్రికి తాను రాసిన లేఖను లీక్ చేశాయని.. పార్టీలో తనపై అంతర్గతంగా కుట్రలు జరుగుతున్నాయని కవితఆరోపించారు. నిజంగానే కవిత అంటే పడని వారు ఎవరు. పార్టీని గుప్పిట పెట్టుకుని నడిపిస్తున్నది ఆమె సొంత అన్ననే. ఆమనే పెత్తనం చలాయిస్తున్నారు. తరవాత హరీష్ రావు ఉన్నారు. ఆ తరవాత ఒకరిద్దరు ఉన్నా..వారు పార్టీని ప్రభావితం చేసే స్థాయిలో లేరు. దయ్యాలంటే ఈ ఇద్దరేనా అన్న చర్చ సాగుతోంది. కాంగ్రెస్‌కు చెందిన కొందరు నాయకులు కూడా ఇదే కరెక్ట్ అని వ్యాఖ్యానిస్తున్నారు. అన్న కెటిఆర్‌తో కవికు పొసగడం లేదని అంటున్నారు. అమెరికా నుంచి శుక్రవారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకున్న కవిత. ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడారు. తాను తన కుమారుడి గ్రాడ్యుయేషన్ వేడుకకు హాజరై తిరిగి వచ్చేసరికి.. లేఖ లీక్ అయ్యిందంటూ హంగామా జరుగుతోందని, ఆ లేఖ రెండు వారాల క్రితం కేసీఆర్‌కు తాను రాసిందేనని స్పష్టత ఇచ్చారు. గతంలో కూడా కేసీఆర్‌కు తన అభిప్రాయాలను ఇలా లేఖ ద్వారా చెప్పానని కూడా ఆమె పేర్కొన్నారు. ఆనటి లేఖ ఇప్పటి వరకు బహిర్గతంకాలేదు. ఇప్పుడే ఎందుకు బహిర్గతం అయ్యిందన్న వాదనా ఉంది. లేదా డవర్షన్ పాలిట్రిక్స్ లో భాగామా అన్న చర్చ కూడా సాగుతోంది. ఇక పోతే వరంగల్ సభ తరువాత లేఖ ద్వారా తన అభిప్రాయాలను పార్టీ అధినేతకు వెల్లడిరచానని.. కేసీఆర్‌కు లేఖ రాయడంలో తనకు ఎలాంటి వ్యక్తిగతఎజెండా లేదని ఆమెస్పష్టం చేశారు. తండ్రితో చనువు ఉన్న కవిత వివరాలు నేరుగా చెప్పకుండా లేఖ రాయాల్సిన అసవర ఏముందన్నదే అసలు ప్రశ్న. ఇందులో ఏదో తిరకాసు లేకుంటే లేఖ రాయాల్సిన అవసరమేముంటుంది. పార్టీలో అన్ని స్థాయుల్లో ఉన్న వారూ అనుకునే విషయాలు, దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటున్న విషయాలను మాత్రమే తాను లేఖలో రాశానని చెప్పారు. నేను కేసీఆర్‌కు లేఖలు రాయడం కొత్తేమీ కాదు. ఆయనకు తరచుగా సమాచారం (ఇస్తాను. నేను లేఖ ద్వారా వ్యక్తపరిచిన అభిప్రాయాల్లో ప్రత్యేకత ఏమీ లేదని ఆమె తేల్చిచెప్పారు. కానీ, ఈసారి తాను రాసిన లేఖ బయటికి రావడం బాధాకరమన్నారు. తనకు వ్యక్తిగతంగా ఎవరిపైనా ద్వేషంగానీ ప్రేమగానీ లేవని ఆమె పేర్కొన్నారు. అయితే, తన తండ్రికి తాను అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతమైందంటే.. దాని వెనుక ఎవరున్నారనే విషయాన్ని పార్టీనాయకులు, తెలంగాణ ప్రజలు అందరూ ఆలోచించాలని.. దీనిపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని కవిత అభిప్రాయ పడ్డారు. నిజానికి ఇది అంతర్గ విషయమైనప్పుడు చర్చ ఎందుకో అర్థ కాదు. కేసీఆర్ కుమార్తెనైన నేను రాసిన లేఖే బయటికి వచ్చిందంటే.. ఇక సామాన్యుల సంగతేంటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ వ్యవహారాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో తనపై అంతర్గత కుట్రలు, కుతంత్రాలు జరుగుతున్నాయన్న విషయాన్ని తాను ఇటీవలే బహిరంగంగానే చెప్పానని గుర్తుచేశారు. మొత్తంగా ఇప్పుడు దయ్యాలెవరో కవితకే తెలుసు. పార్టీకి సంబంధించిన ముఖ్యంగా కుటుంబానికి సంబంధించిన విషయాలను రచ్చ చేసి ఏ రకమైన రాజకీయ ఆశిస్తున్నారన్నది తెలియాలి.

# జల దోపిడిని అడ్డుకోవాలి

చేస్తున్నట్లని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నిలదీశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ. 80 వేల కోట్లతో నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం 50శాతం నిధులు, మిగతా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిధి మించి రుణ సమీకరణకు ఏపీకి అనుమతించడం అన్యాయం, అనైతికం అని హరీశ్‌రావు మండిపడ్డారు. విభజన చట్టం ప్రకారం, కృష్ణా లేదా గోదావరి నదులపై కొత్త ప్రాజెక్టులు నిర్మించాలనుకుంటే రివర్ మేనేజ్మెంట్ బోర్డుల అనుమతి అవసరం. కానీ అందుకు విరుద్ధంగా, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే అడ్డుకోవాల్సిన కేంద్రం, నిధులిచ్చి సహకరించడం దుర్మార్గం అన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయం అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి ఏం లాభమని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకుంటే, ఎఫ్ఆర్‌బీఎం కింద రికవరీ పెట్టారు, కానీ బనకచర్ల విషయంలో మాత్రం అందుకు భిన్నంగా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిమితి మించి రుణం తీసుకునేందుకు పర్మిషన్ ఇచ్చారు. తెలంగాణపై సవతి తల్లి ప్రేమ, ఆంధ్రప్రదేశ్‌పై వరాల జల్లులు కురిపిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. నాటి సమైక్య పాలకులు పోతిరెడ్డిపాడుతో కృష్ణా జలాల అక్రమ తరలింపుకు ప్రణాళిక వేస్తే, నేటి కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడికి మార్గం సుగమం చేస్తున్నారు. కేంద్రాన్ని నిలదీయలేరు, ఏపీతో పోరాటం చేయలేరు. చేతగాని ప్రభుత్వం వల్ల తెలంగాణ నష్టపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు.

నీతి అ యోగ్ సమావేశానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి ఏపీ అక్రమ ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించి, ఏపీ జల దోపిడిని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# 2 నుంచి అన్నిసబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ఆస్తుల క్రయ విక్రయదారులకు పారదర్శకంగా అవినీతి రహితంగా సమయం ఆదా అయ్యేలా మెరుగైన సేవలు అందించేందుకు ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో ఈనెల 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. రెండు విడతల్లో కలిపి 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని, ప్రజల నుంచి అనూహ్యస్పందన లభించిందని 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని ఈరెండు విడతల్లో కలిపి దాదాపు 36 వేల రిజిస్ట్రేషన్‌లు జరిగాయని తెలిపారు. ఇప్పటికే అమలులో ఉన్న 47 సబ్ రిజి స్ట్రార్ కార్యాలయాలలో మాదిరిగానే మిగిలిన 97 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించారు.ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా సులభతరమవుతుందని ఉదయం 10.30 గంటల నుంచి 1.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయింత్రం 5 గంటల వరకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని ఆస్తుల క్రయ విక్రయ దారులు స్లాట్ బుకింగ్ తర్వాత లాగిన్‌లో డిపార్ట్‌మెంట్ పోర్టల్ లో పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. స్లాట్ బుకింగ్ విధానంపై శనివారం మంత్రి అధికారులతో సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ ప్రజల సమయాన్ని ఆదా చేసేందుకు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు స్వీకారం చుట్టామని తెలిపారు.

ప్రజలకు వేగవంతమైన, సమర్థమైన సేవలందించడమే లక్ష్యంగా సంస్కరణలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయవలసిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు.. రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన సంస్కరణల ఫలితంగా ప్రజలకు మెరుగైన సేవలు అందడమేగాక పారదర్శకత పెరుగుతుందని అన్నారు.అదనపు సిబ్బంది నియామకం స్లాట్ బుకింగ్ విధానం దష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరణ చేస్తున్నామని పని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరువు,యాదగిరిగుట్ట,గండిపేట,ఇబ్రహీంపట్నం, సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం 9 చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తోపాటు సిబ్బందిని నియమిస్తున్నామని తెలిపారు.ప్రత్యేక పోర్టల్‌నిషేధిత జాబితాలోని ఆస్తులను ఎట్టి పరిస్దితుల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని భూ భారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్ ను ఏర్పాటు చేశామని నిషేధిత ఆస్తుల వివరాలను అందులో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా నిషేధిత జాబితాలోని భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే క్షణాల్లోహైదరాబాద్ లోని స్టాంప్స్ , రిజిస్ట్రేషన్ ప్రధాన కార్యాలయంలో ఆన్‌లైన్ లో తెలిసిపోయేలా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లుప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించడానికి ఆదివారం నాడు రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో జెఎన్‌టియు ఆధ్వర్యంలో రాత పరీక్ష నిర్వహిస్తున్నామని ఈ పరీక్షకు సంబంధించి దాదాపు ఐదు వేల మందికి పైగా హాజరవుతారని ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం విఆర్‌వో , విఆర్ఎ వ్యవస్థను రద్దుచేసి గ్రామీణ ప్రాంతాలలో సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్థను పటిష్టపరచడానికి గ్రామాలలో రెవెన్యూ సేవల పునరుద్దరణకు చర్యలు చేపట్టామని ఇందులో భాగంగానే గతంలో విఆర్‌వో , విఆర్ఎలుగా పనిచేసిన వారిలో ఆసక్తి గల వారు

# వికసిత భారత్ లక్ష్య సాధనలో మాది కీలక భూమిక

**న్యూఢిల్లీ, (నినాదం):**
వికసిత భారత్ లక్ష్య సాధన మనందరి ఆశయం. అందులో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని మా ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని సీఎం ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ విజన్ లోని నాలుగు కీలక అంశాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తామన్నారు. 2047 నాటికి మన భారత దేశాన్ని సూపర్ పవర్ గా, నెంబర్ వన్ గా నిలబెట్టాలన్న మోదీ సంకల్పాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు.'వికసిత భారత్' ప్రణాళికను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రధాని మోదీ అధ్యక్షతన 11వ నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పహల్గాంలో మారణకాండ సృష్టించిన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. 1971లో శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్థాన్ ను ఓడిరచి, ఆ దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చిన చరిత్రను గుర్తు చేశారు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు, ఎస్సీల ఉప వర్గీకరణకు ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసి కార్యాచరణలో పెట్టినట్లు– చెప్పారు. అభివృద్ధిలో, సంక్షేమంలో ఆయా వర్గాలకు న్యాయమైన వాటా ఇవ్వాలన్నది తమ సంకల్ప మన్నారు. అందుకే తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన చేపట్టాం. బీసీలకు విద్య, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ.. ఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ అమలు చేయడం గర్వంగా ఉందన్నారు. దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. కులగణనలో తెలంగాణ అనుభవాలను పంచుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2028 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర ఉండేలా విధానాలు రూపొందించినట్లు– సీఎం ప్రకటించారు. మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు, మహిళా సంఘాలకు పాఠశాలల నిర్వహణ, శిల్పారామంలో 100 స్టాళ్లతో మహిళా బజార్ అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. సోలార్ పవర్ జనరేషన్ లోనూ భాగస్వామ్యం కల్పించి మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు అమలు చేశామన్నారు. మన దేశ భవిష్యత్తు మన యువత. తెలంగాణ రాష్ట్ర సాధనలో యువతదే కీలక పాత్ర. అందుకే యువత ఆశయాల సాధనకు అనుగుణంగా యూత్ పాలసీ అమలు చేస్తున్నాం. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం, ప్రైవేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఒకవైపు మానవ వనరులకు డిమాండ్ పెరుగుతున్నా మరోవైపు నిరుద్యోగ సమస్య నెలకొంది. నైపుణ్యాల కొరతే ఈ అంతరానికి కారణమని గుర్తించాం. అందుకే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ–, స్పోర్ట్స్ యూనివర్సిటీ–, పోలీస్ స్కూల్, ఇంటిగ్రే–టెడ్ మోడల్ స్కూల్స్, ఐటీఐలను అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరించి స్కిల్ శిక్షణ ఇస్తున్నామని సీఎం వివరించారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన, వాటికి అడ్డుకట్ట వేయటంలో139 దేశాల్లో తెలంగాణ నెంబర్–1 స్థానం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు రూ.5 లక్షల స్వయం ఉపాధి పథకాన్ని జూన్ 2 నుంచి ప్రారంభిస్తామన్నారు. దేశానికి రైతే వెన్నెముక అని, ఆ వెన్నెముక కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం. వారిని అప్పుల ఊబి నుండి బయటకు తేవడం, తిరిగి ఆ ఊబిలోకి జారిపోకుండా నిలబెట్టాలన్న లక్ష్యాలతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణలో 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణ విముక్తులను చేశాం. సాగు కోసం రైతు మళ్లీ అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశంతో ఎకరాకు రూ.12 వేల రైతు భరోసా సాయం చేస్తున్నాం. బియ్యానికి మద్దతు ధరకు అదనంగా క్వింటాల్ కు రూ.500 చెల్లించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నాం. రైతుకు చేదోడుగా ఉండే వ్యవసాయ కూలీకి రూ.12 వేల ఆర్థిక సాయం చేస్తున్నాం. ఈ రోజు వరి ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్ గా ఉంది. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ఉత్పత్తిని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచాం. ఈ నేపథ్యంలో రైతుల కోసం చేసే వ్యయాన్ని సంక్షేమ కోణంలో కాక... ఆహార సంపద సృష్టికి పెడుతున్న పెట్టుబడిగా చూడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ లక్ష్య సాధనలో తొలి అడుగుగా.. ఏడాదిన్నర కాలంలో అమెరికా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరి యా, దావోస్ లలో పర్యటించి రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. తెలంగాణలో కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ విభాగాల్లో మూసీ రివర్ ఫ్రం ట్ ప్రాజెక్ట్, మెట్రో రైల్ సెకండ్ ఫేజ్, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మాన్యూఫాక్చరింగ్ హబ్, అగ్రిబేస్డ్ పరిశ్రములు ఏర్పాటు– చేస్తామన్నారు. సబ ర్మతీ రివర్ ఫ్రంట్, గంగా పునరుద్ధరణ ప్రాజెక్ట్ మాది రిగా తెలంగాణలో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందని, రేడియల్ రోడ్ల నిర్మాణం తెలంగాణ ప్రతిపాదిత డ్రై పోర్ట్ నుండి మచిలీపట్నం పోర్టుకు ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం తెలంగాణ అభివృద్ధిలో కీలకమవుతాయన్నారు.

## మరోమారు దేశంలో కరోనా డేంజర్ బెల్స్

ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులను గుర్తిస్తున్నారు. మూడేళ్లలో తొలిసారి ఢిల్లీలో 23 మందికి వైరస్ సోకిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దాంతో అన్ని ప్రభుత్వాలు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. ఢిల్లీలో కేసులతో అక్కడి భాజపా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్స్, వ్యాక్సిన్ల లభ్యత సరిచూసుకోవాలని సూచించింది. వివిధ రకాల శ్వాసకోశ వైరస్ కేసుల వివరాలను పొందుపర్చాలని ఆదేశించింది. వైరస్ వేరియంట్లలో కలిగే మార్పులు ప్రస్తుత వ్యాప్తికి సంబంధం ఉందని, దీంతోపాటు ఇమ్యూనిటీ తగ్గడం కూడా మరో కారణంగా పేర్కొంది. కొవిడ్ కొత్త వేరియంట్లు భారత్‌లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్–కోవ్–2 జీనోమిక్స్ కన్సార్టియం శనివారం వెల్లడిరచింది. ఎన్‌బీ.1.8.1 రకం కేసు ఏప్రిల్‌లో బయటపడగా.. ఎల్ఎఫ్.7 కు సంబంధించి నాలుగు కేసులు మేలో గుర్తించినట్లు తెలిపింది. అవి తమిళనాడు, గుజరాత్‌లో నమోదయ్యాయి. ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాం డ్‌తో పాటు చైనాలోనూ కొవిడ్ 19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జ్వరం, ముక్కు కారడం, గొంతు నొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు వెల్లడిరచారు.అయితే, ప్రస్తుతం ఆసియా దేశాల్లో కొవిడ్ వ్యాప్తికి కారణంగా భావిస్తున్న జేఎన్.1 రకం ఆందోళన కలిగించే రకం కాదని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇదివరకే స్పష్టం చేసింది.

## ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు

సూర్యాపేట : కాలేశ్వరం ప్రాజెక్టులో మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. హుజూర్‌నగర్‌లో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపేలా ఉన్నాయి. బెరాజీలు కూలిపోయే పరిస్థితి వస్తే ప్రభుత్వంగా విచారణ జరపాల్సిన బాధ్యత మాపై ఉంటుందని మంత్రి అన్నారు. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘోష్ కమిషన్‌కు నోటీ–సులు అందిన తర్వాత బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు ప్రజలు ఖండిస్తున్నారని మంత్రి చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఇంజనీర్లు ప్రాజెక్టు లోపాలను గుర్తించి, నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. సమస్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఏర్పాటు– చేసిన కమిషన్‌ను బద్నాం చేయడం బాధాకరమన్నారు. నిర్మాణం మొదలైే నెల రోజుల్లోనే ఇంజనీర్లు లోపాలు గుర్తించారు. కానీ, కమీషన్ల కోసం నాలుగేళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారని మంత్రి విమర్శలు గుప్పించారు. తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం జరిగి ఉంటే రైతులకు మేలు జరిగేది అన్నారు. కాలేశ్వరం నిర్మాణం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, ఇరిగేషన్ వ్యవస్థ దెబ్బతిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత సాగునీటి ప్రాజెక్టుగా అభివృద్ధి చేయాల్సిన కాలేశ్వరం తప్పుదోవ పట్టడం బాధాకరమని అన్నారు. ఈ వ్యాఖ్యలన్నీ చూస్తే స్పష్టంగా కనిపిస్తున్నది ఒక్కటే గత పాలనలో జరిగిన అవకతవకలు వెలుగులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా రంగంలోకి దిగినట్టు ఉంది. ఇక ప్రజలు కూడా ఈ విచారణల్లో నిగ్గు తేలే నిజాల కోసం ఎదురు చూస్తున్నారని వివరించారు.

# మన అభివృద్ధి
# వేగాన్ని మరింత పెంచాలి

ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో లాగానే ఈ కౌన్సిల్‌కి హాజరవ్వలేదు. ఢల్లీలోని భారత్ మండపంలో ఈరోజు నీతి ఆయోగ్ కి సంబంధించి కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో 2047 వరకు అభివృద్ధి చెందిన భారతదేశ ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. ప్రధాని మోడీ వారితో టీ తాగుతూ చర్చిస్తున్న ఫొటోలు కనిపించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనూ ప్రధాని మోడీ ముచ్చటించారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులను ప్రధాని మోడీ ఆప్యాయంగా పలకరించారు. మరో ఫోటోలో ప్రధాని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కలిసిన దృశ్యం కనిపించింది. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో భాగం. కానీ.. ప్రధాని మోడీ, ఎంకే స్టాలిన్‌కి మధ్య ఇటీవలి భాషా వివాదంపై వాడీవేడి రాజకీయం రాజుకున్న విషయం తెలిసిందే. భాషా వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కఠిన వైఖరి తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మిశ్రమ వైఖరిని కనబర్చినట్లు– అనిపించింది. అయితే, నీతి ఆయోగ్ సమావేశం తర్వాత భారత్ మండపంలో ఇద్దరు నాయకులు ప్రధాని మోడీతో చాలా ఆప్యాయంగా కనిపించారు. ముచ్చట్లు–పెడుతూ.. నవ్వులు పూయించారు. మరో ఫోటోలో కాంగ్రెస్ పాలిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రధాని మోడీని కలిసిన దృశ్యాలు ఉన్నాయి. ఈ చిత్రంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా కనిపిస్తున్నారు. ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డిని చాలా ఆప్యాయంగా పలకరించారు. ఈ సమావేశంలో, ప్రధాని మోడీ రాష్ట్రాలకు ఓ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి వేగాన్ని పెంచాలని, కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ అసాధ్యం కాదని ప్రధాని అన్నారు. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

## రానున్న ఐదురోజుల్లో భారీ వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణలో రానున్న ఐదురోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. రాబోయే రెండుమూడు రోజుల్లో తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఏపీ వరకు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగానే ఉన్నాయని తెలిపింది. ఈ నెల 27న పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఇక తెలంగాణలో రాబోయే మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఐదు నుంచి ఏడు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశాలున్నాయని తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఆయా జిల్లాకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. 26న నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఈదురుగాలులతో వానలు పడుతాయని చెప్పింది. 27న కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురుస్తాయని చెప్పింది. 28న ఆదిలాబాద్, కుమ్రంభీ ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి: 022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: ఇం.నెం. 1-8-252, 2వ అంతస్తు, మెయిన్ రోడ్, మెట్‌పల్లి.

అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)

దిగువవారికి, రుణగ్రహీతలు/హామీదారుల యొక్క వివరములు: 1. రుణగ్రహీత: దొమ్మాటి సరేందర్ తండ్రి ధర్మపురి, వృత్తి: వ్యాపారం, ఇం.నెం. 3-62, పైడిమడుగు, కోరుట్ల, సెల్ నెం. 8247834118, పిన్ కోడ్: 505325. 2. సహ-రుణగ్రహీత/హామీదారు: గొళ్ళపల్లి భూమేశ్వర్ తండ్రి నారాయణ గౌడ్, వయస్సు: 44 సంవత్సరాలు, ఇం.నెం. 17-1-386/ఎస్/19, ఎస్ఎన్ రెడ్డి నగర్, రోడ్ నెం. 3, చంపాపేట్, హైదరాబాద్, సెల్ నెం. 9248384111, పిన్ కోడ్: 500059. 3. హామీదారు: ఆర్ఎస్‌కుముద్దీన్ తండ్రి ఖాజా అహ్మద్, ఇం.నెం. 11-545, రాయికల్ గ్రా॥ & మం॥, జగిత్యాల జిల్లా, సెల్ నెం. 9866514666, పిన్ కోడ్: 505460.
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు రావలసిన బకాయి వసూలు చేసుకునే నిమిత్తం ఖాతా నెం. MTPL1TF1904300001 కలిగిన గొళ్ళపల్లి భూమేశ్వర్ (రుణగ్రహీత/హామీదారు)కి చెందిన ఆస్తి అమ్మకం.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మెట్‌పల్లి - బ్రాంచ్ వారికి రావలసిన రూ. 72,24,433/- (రూపాయలు డెబ్బై రెండు లక్షల ఇరవై నాలుగు వేల నాలుగు వందల ముప్పై మూడు మాత్రమే)లను నిర్ణీత సమయంలోగా చెల్లించవలసిందిగా కోరుతూ 09.08.2022న డిమాండ్ నోటీసు జారీ చేసియున్నారు, మీరు సదరు నోటీసులో ఇచ్చిన సమయములోపల చెల్లించడములో విఫలమైనందున అధీకృత అధికారి & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడే [illegible]
[illegible]
పడమర వైపు: 30' అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం వైపు: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం వైపు: 30' వెడల్పు రోడ్డు.
గమనిక: "చైన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"గా విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.
తేది: 24.05.2025
ప్రదేశం: మెట్‌పల్లి
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# దోమల వల్ల కలిగే ముప్పుల నివారణకు ఫాగింగ్ కీలకం

- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



**హైదరాబాద్, మే 24(నినాదం న్యూస్) :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోన్ పరిధిలో ఎంటమాలజీ మాస్ ఫాగింగ్ కార్యక్రమాన్ని తార్నాకలోని క్యాంప్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, దోమల వల్ల కలిగే ముప్పుల నివారణకు ఫాగింగ్ అనేది కీలకమని, ప్రజల ఆరోగ్యం కోసం జిహెచ్ఎంసి విస్తృతమైన కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మాస్ ఫాగింగ్ ద్వారా తార్నాక డివిజన్‌లోని ప్రతి గల్లీ, కాలనీలో ఫాగింగ్ నిర్వహించబడిందని, ప్రజల ఆరోగ్యం కోసం పారిశుద్ధ్య చర్యలను తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జిహెచ్ఎంసి ఎంటమాలజీ విభాగం సహకారంతో విజయవంతంగా పూర్తి కాగా, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

UNITY Small Finance Bank
Unity Small Finance Bank Limited
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. ద్వాలి ఫౌల్ట్రీ ఫామ్, 2. ధరావత్ సురేష్, 3. ధరావతు ద్వాలి<br>రుణఖాతా నెం. USFBWARLOAN000005007035<br>స్వాధీనతా రకం & తేది: భౌతిక స్వాధీనతా & తేది: 23.05.2025 | డిమాండ్ నోటీస్ తేది: 09.12.2024<br>తేది: 06.12.2024 నాటికి రూ. 26,24,085.04/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఇరవై నాలుగు వేల ఎనభై ఐదు మరియు పైసలు నాలుగు మాత్రమే) ప్లస్ వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు |
| తనఖా ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్ రిజిస్ట్రార్ నర్సంపేట కార్యాలయ అధికార పరిధిలో వరంగల్ జిల్లా, నర్సంపేట, చెన్నారావుపేట, అహ్మదాబాద్, సూర్యాపేట తండా వద్ద సర్వే నెం. 225/^Aలో 4840.00 చ.గ.ల విస్తీర్ణము గల భూమి యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: ధరావత్తు కొండా యొక్క వ్యవసాయ భూమి, దక్షిణం: స్వంత దారి, పడమర: ధరావత్తు అగ్యా యొక్క వ్యవసాయ భూమి, ఉత్తరం: ధరావత్తు ద్వాలి యొక్క వ్యవసాయ భూమి. | |
| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
| 1. న్యూ మెట్రో ఫుట్‌వేర్ షాప్ 2. ఎండి గౌస్ 3. ఖాజా భాను<br>రుణఖాతా నెం. USFBHYDLOAN000005013431<br>స్వాధీనతా రకం & తేది: లాంఛనముగా స్వాధీనతా & తేది: 23.05.2025 | డిమాండ్ నోటీస్ తేది: 10.02.2025<br>తేది: 03.02.2025 నాటికి రూ. 47,71,937.36/- (రూపాయలు నలభై ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల ముప్పై ఏడు మరియు పైసలు ముప్పై ఆరు మాత్రమే) ప్లస్ వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు |
| తనఖా ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: తెలంగాణ-509103, సబ్ రిజిస్ట్రేషన్ & రిజిస్ట్రేషన్ జిల్లా, వనపర్తి మండలం & జిల్లా, వనపర్తి టౌన్ & మున్సిపాలిటీ, హైస్కూల్ రోడ్డు వద్ద గల 33×22.3=81.58 చ.గ.లు లేదా 68.21 చ.మీ.ల మొత్తం విస్తీర్ణము ఏసిసి షీట్స్ (453.75 చ.అ.లు) తో కవర్‌చేయబడి 3 గదులతో ఇ.నెం. 31-56 గల గృహము యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: 8' రోడ్డు, దక్షిణం: అబ్దుల్లాఖాన్ ఇల్లు, తూర్పు: ఎండి షరీఫ్ ఇల్లు, పడమర: అబ్దుల్లాఖాన్ ఇల్లు. | |

తేది: 25.05.2025, ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి-యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# దగ్గర పడుతున్న పుష్కరాలు.. పెరుగుతున్న భక్తుల రద్దీ

- శివనామస్మరణతో మారుమ్రోగుతున్న కాళేశ్వరం
- నది తీరంలో ప్రత్యేక జాగ్రత్తలు







**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో / మహాదేవపూర్ మే 24, ( నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సరస్వతీ పుష్కరాలు దగ్గర పడుతున్న వేళ భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. మరో రెండు రోజులే పుష్కరాల నిర్వహణ చేరుకుంటుండగా పదవరోజు కాలేశ్వర క్షేత్రానికి త్రివేణి సంఘంలో సరస్వతీ పుష్కర స్నానాలు ఆచరించేందుకు లక్షలాది మంది భక్తులు ఉదయం నుండే బారులు తీరారు దీంతో జిల్లా అధికార యంత్రాంగం ట్రాఫిక్ జామ్ కాకుండా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరె లు వాకి టాకీ ద్వారా జిల్లా యంత్రాంగాన్ని ఎప్పటికీ అప్పుడు సూచనలు ఇస్తూ పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**పెరిగిన నీటిమట్టం**

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు త్రివేణి సంగమ తీరంలో కాస్త నీటిమట్టం పెరిగింది దీంతో అధికారులు భక్తులను అధికంగా లోతుకు వెళ్లకుండా గజ ఈతగాళ్లను బోట్ల ద్వారా పుష్కర స్నానాలు ఆచరించే భక్తులకు హెచ్చరికలు జారీ చేస్తూ నదిలో వేసిన ట్రంచ్ అవతలికి వెళ్లకుండా భక్తులను హెచ్చరిస్తూ పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నదిలో తీసుకుంటున్న జాగ్రత్తలపై కలెక్టర్ పర్యవేక్షిస్తూ అధికారులను అప్రమత్తంగా ఉండాలనిసూచిస్తున్నారు.

**దర్శనంలో ఇబ్బంది పడుతున్న భక్తులు**

పుష్కర స్నానాలు ఆచరించిన భక్తులు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనం కోసం నాన్న ఇబ్బందులను ఎదుర్కొంటున్నా రు గంటల తరబడి క్యూ లైన్ లో భక్తులు వేచి ఉంటుండడం తో కొంతమంది భక్తులు కళ్ళు తిరిగి కింద పడిపోతు న్నారు అంతేకాకుండా ఆలయం వద్ద డ్యూటీ చేస్తున్న అటవీ శాఖ అధికారికి ఫిట్స్ వచ్చింది వెంటనే రిస్క్యూటిమ్ సభ్యులు అతన్ని మెడికల్ క్యాంపు తరలించారు. ఇది గమనించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వెంటనే స్పందించి ఆలయం వద్ద 108 అంబులెన్స్ తో పాటు మెడికల్ సిబ్బందిఉండాలని ఆదేశించారు.

**పుష్కర స్నానం ఆచరించిన పాలకుర్తి ఎమ్మెల్యే**

కాళేశ్వరం లో పదవరోజు జరిగిన సరస్వతి పుష్కరాలలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కుటుంబం పుష్కర స్నానాలు ఆచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆమెకు ఆలయ పూజారులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు పూజారులు ఆమెకు స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు మహదాశీర్వాదాన్ని అందజేశారు.

**పుష్కర స్నానాలు ఆచరించిన శివసత్తులు**

పదవరోజు సరస్వతి పుష్కరాలలో శివసత్తులు పుష్కర స్నానాన్ని ఆచరించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శించుకుని శివనామస్మరణ చేశారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్




**ములుగు ప్రతినిధి, (నినాదం):** గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ మాట్లాడుతూ మే 25న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని, అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ మరియు వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హానర్ హోమ్స్ ఎక్స్పీరియెన్స్ సెంటర్‌కు వన్నె తెచ్చిన మిస్ ప్రపంచ అందాల భామలు




**హైదరాబాద్, మే 24(నినాదం న్యూస్) :** సాంస్కృతిక అంతర్జాతీయ స్నేహబంధాన్ని ఘనంగా జరుపుకుంటూ, హానర్ హోమ్స్ గర్వంగా మిస్ వరల్డ్ 2025లో పాల్గొన్న అందాలరాణులను- 65,000 విస్తీర్ణం కలిగిన, భారతదేశపు అతిపెద్ద రియల్ ఎస్టేట్ ఎక్స్పీరియెన్స్ హబ్ అయిన హానర్ హోమ్స్ ఎక్స్పీరియెన్స్ సెంటర్ వద్ద ఆతిథ్యం ఇచ్చింది. ఈ కార్యక్రమం శిల్పకళా వైవిధ్యం మరియు సాంస్కృతిక వ్యక్తీకరణల కలయికగా మిగిలింది.ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ దేశాల నుండి వచ్చిన పోటీదారులను హానర్ హోమ్స్ సంప్రదాయ ఆతిథ్యంతో స్వాగతం పలికింది. వారు హానర్ హోమ్స్ యొక్క విశాలమైన వెల్కమ్ గ్యాలరీ, కనెక్ట్ డెస్టినేషన్, హానర్ సిగ్నాటిస్ మోడల్ అపార్ట్మెంట్లు, విజన్ హబ్ ను సందర్శించారు. అనంతరం తెలంగాణ సంప్రదాయ వారసత్వాన్ని ప్రతిబింబించే అద్భుత సాంస్కృతిక ప్రదర్శనను ఆస్వాదించారు. ఈ అవకాశాన్ని అందించినందుకు హానర్ హోమ్స్, తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. గ్లోబల్ ఈవెంట్ను హైదరాబాద్కు తీసుకొచ్చిన వారి దూరదృష్టిగల నాయకత్వాన్ని నిబద్ధతను ప్రశంసించింది. ప్రపంచపటంపై హైదరాబాద్ను సాంస్కృతిక మరియు జీవనశైలికి ప్రతిబింబంగానిలబెట్టడంలో వారు పోషించిన పాత్ర అమూల్యమని పేర్కొంది. అత్యాధునిక భద్రత, 360ళీ పర్యవేక్షణ మరియు మునుపెన్నడూ చూడని నిర్మాణశైలి కలిగిన ఎక్స్పీరియెన్స్ సెంటర్ ఈ సందర్శనకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా హానర్ హోమ్స్, ప్రతినిధులకు ప్రత్యేక గైడ్ టూర్‌ను ఏర్పాటు చేసింది. దీనివల్ల హైదరాబాద్ లో అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాలను మరియు విభిన్న సంస్కృతులను దగ్గరగా చూడటానికి అవకాశమిచ్చింది. ఈ కార్యక్రమంలో హానర్ హోమ్స్ సహ-వ్యవస్థాపకులు మేనేజింగ్ డైరెక్టర్లు అయిన ఎస్.రాజమౌళి, పి.వెంకటేశ్వర్లు, ఎం. బాలు చౌదరి, వై. స్వప్నకుమార్లు ప్రతినిధులను హృదయపూర్వకంగా స్వాగతించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశిస్తూ, "మిస్ వరల్డ్ 2025 పోటీకి హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వడం గొప్ప అవకాశమనే విషయాన్ని మేము గర్వంగా భావిస్తున్నాం. ఈ సందర్భంగా మా ఎక్స్పీరియెన్స్ సెంటర్ను సందర్శించిన మిస్ వరల్డ్ అందాలరాణులకి రాష్ట్ర సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి చూపించే అవకాశం లభించింది. మేము దీనిని అత్యున్నత ప్రమాణాలతో, అంకితభావంతో రూపొందించాం. మిస్ వరల్డ్ 2025 పోటీదారులు మా హానర్ హోమ్స్కు రావడం మాకు ఒక చిరస్థాయి జ్ఞాపకం. హానర్ హోమ్స్ కుటుంబం తరఫున వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం!" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోటీ అధికారులు, గౌరవ అతిథులు పాల్గొని- లక్ష్యసాధన, స్ఫూర్తి మరియు అంతర్జాతీయ ఐక్యతా భావంతో జయప్రదంగా ఈ వేడుకను ముగించారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి: 022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: ఇం.నెం. 1-8-252, 2వ అంతస్తు, మెయిన్ రోడ్, మెట్‌పల్లి.

అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)

[illegible]
తేది: 24.05.2025
ప్రదేశం: జగిత్యాల
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి: 022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
[illegible]

అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)

[illegible]
ఉత్తరం వైపు: మీనా సహాని యొక్క భూమి, దక్షిణం వైపు: పొరుగువారి ఖాళీ స్థలం.
గమనిక: "చైన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"గా విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.
తేది: 24.05.2025
ప్రదేశం: నిజామాబాద్
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# విద్యాసామర్థ్యాల ఎంపునకు కృషి చేయాలి

- చెల్పూర్ హైస్కూల్ హెచ్ఎం అశోక్



**భూపాలపల్లి , మే 24 (నినాదం న్యూస్):** ఉపాధ్యాయులు విద్యార్థుల్లో విద్యాసామర్థ్యాల పెంపునకు కృషి చేయాలని చెల్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ అన్నారు ఐదు రోజుల పాటు భూపాలపల్లి జిల్లా ఘనపురం మండలం చెల్పూర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ అసిస్టెంట్ బయాలజీ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధిగా ఆయా పాఠశాలల్లో అమలు చేసి విద్యాసామర్థ్యాల పెంపుకు కృషి చేయాలన్నారు. ఐదు రోజులపాటు బయో ఫిజికల్ సైన్స్ రిసోర్స్ పర్సన్లు శక్తి వంచన లేకుండా కృషి చేసి సామర్థ్యారిత బోధన కెపాసిటీ బిల్డింగ్ చేశారని ప్రయోగాలు టి.ల్ ఎం ల తయారీ యూనిట్ ప్లాన్ లెసన్ ప్లాన్ అకాడమిక్ స్టాండర్డ్స్ హాట్ ఫుల్ ఎస్ లైఫ్ స్కిల్స్ తదితరల మీద శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవశాస్త్రం భౌతిక శాస్త్ర రిర్సర్స్ సంకోజు సతీష్ కుర్రి శ్రీనివాస్ ఈ కుమారస్వామి మామిడి సురేష్ భజన్ నాయక్ అనిల్ కుమార్ గోనె శ్రీనివాస్ సుమన్ తో పాటు సుమారు 230మంది శిక్షణ పొందగా బాపు రావు బయాలజీ ఫోరం అధ్య క్షులు ప్రభాకర్ రెడ్డి డా మార్క వీణా వాణి కామిడి సతీష్ రెడ్డి కుసుమ వెంకటేశ్వర్లు బిల్లా రఘునాథ్ రెడ్డి రాజ బాబు తంగళ్ళ పల్లి కుమార్ స్వామి రేగూరి శుభాకర్ రెడ్డి వేల్పుల రాజు పద్మజ పాకాల శ్రీనివాస్ రెడ్డి బొమ్మ తిరుపతి రెడ్డి కొమ్మ జ్యోతి వసుధ ప్రియ కొండ శ్రీనివాస్ గొట్టె ముక్కుల రవి భీమేశ్వర్ రాచకొండ భాస్కర్ ఆనంద్ రమేష్ పాల్గొన్నారు.

# ఎస్ఐ వెంకట్‌కు మాజీ సర్పంచ్ సత్కారం

- అంతర్గాం ఎస్సైని సన్మానించిన తాజా మాజీ సర్పంచ్

**గోదావరిఖని, మే 24 (నినాదం న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్, సిటీజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా పోలీస్ స్టేషన్ ల వారిగా టాప్ 10 ఎంపికలో పెద్దపల్లి జోన్ అంతర్గాం పోలీస్ స్టేషన్ మూడవ స్థానం సాధించడం జరిగింది.ఈ అవార్డు ను డిజిపి జితేందర్ చేతుల మీదుగా అంతర్గాం ఎస్ఐ వెంకట్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పొట్యాల తాజా మాజీ సర్పంచ్ ఎదులాపురం నీరజా వెంకటేష్ అంతర్గాం ఎస్సై బి. వెంకట్ ను కలిసి శు భాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు.




# సమాజ నిర్మాణం టీచర్ల చేతుల్లోనే ఉంటుంది

- మండల తహసీల్దార్ దండు శ్రీనివాస్



**మహాముత్తారం, మే 24(నినాదం):** తరగతి గదుల్లోనే నవ సమాజ నిర్మాణం జరుగుతుందని, అది ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందని మండల తహశీల్దార్ దండు శ్రీనివాస్ అన్నారు. మహాముత్తారం మండల కేంద్రంలో జరిగిన ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు సమావేశం మండల విద్యాశాఖ అధికారి ఎం రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిశీలన అధికారి స్వామితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి అన్నిటి కంటే గౌరవ ప్రధానమైందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు జీవన నైపుణ్య విలువలను పెంపొందిం చాలని ఈ సందర్భంగా కోరారు. మండల విద్యాధికారి కోర్సు డైరెక్టర్ మండల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పు చెందాలని విద్యార్థులలో అవసరమైన అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని అది వృత్యంత శిక్షణలతో నేర్చుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం అమలు పరుస్తున్న ఎఫ్ఎల్ఎన్ ఏఎక్స్ఎల్ ఐసీటీ ఏఐ లర్నింగ్ పట్ల ప్రతి ఉపాధ్యాయుడు అవగాహన పెంపొందించుకోవాలని వాటిని సమర్థవంతంగా తరగతి గదిలో అమలు పరచాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలుపరిచినప్పుడే విద్యాసామర్థులు పెంపొందించబడతాయని వచ్చే విద్యాసంవత్సరం ప్రతి పాఠశాల విద్యార్థుల నమోదు శాతం పెంపొందించాలని ఆయన కోరారు.కాగా ఈ శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులలో బెస్ట్ పార్టిస్పెంట్స్‌ను గుర్తించి సన్మానించారు.

సంపాదకీయం

## దుబారా పథకాలను
# సమీక్షించాలి!

ఈ మధ్య తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు ఆదాయం పెంచడమెలా అన్న దానిపై అధికారులతో వరుస సమీక్షలు చేశారు. ఆదాయాలు తెచ్చిపెట్టే శాఖల్లో అలసత్వం లేకుండా చూడాలని, అవసరమైతే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఉపయోగించాలని సూచించారు. ఉన్న ఆదాయాలను ఎకాకెకిన డబుల్ కావాలని కోరుకుంటున్నారు. ఎందుకంటే వీరు ఓటు బ్యాంక్ కోసం అమలు చేస్తున్న పథకాలకు నిధులు కావాలి. చేసిన అప్పులకు వడ్డీలు కట్టాలి. ప్రస్తుతం ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న టాస్క్ ఇదే..రోడ్లు వేయడం, ఆస్పత్రులు కట్టడం, విద్యారంగానికి కేటాయింపులు పెంచడం,ఉద్యోగ ఖాళీలను పూర్తిగా భర్తీ చేయడం వంటివన్నీ తదుపరి ప్రాధాన్యంలో ఉన్నాయి. అప్పులకు వడ్డీలు కట్టడం, జీతాలు, పెన్షన్లు ఇవ్వడంతోనే ప్రభుత్వాల పనితీరు సరిపోతోంది. కొత్త పథకాలు. ఆలోచనలు లేకుండా పోతున్నాయి. దీనికంతటికీ గుదిబండ పథకాలు,పెన్షన్లే ప్రధాన కారణమని చెప్పుకోవాలి. అయితే ఆదాయం పెరగాలని చూస్తున్న ముఖ్యమంత్రులు ఖర్చులను తగ్గించుకోవడం, దుబారాలు తగ్గించడం, గుదిబండ పథకాలను పక్కన పెట్టడంపై ఆలోచన చేయడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం అందచేస్తున్న కిలో రూపాయి బియ్యం పథకం గుదిబండగా మారింది. ఇటీవల ఇంటింటికి బియ్యం సరఫరా పేరుతో జరిగిన దోపిడీకి ఎపి ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. ఇచ్చే రూపాయి బియ్యం కూడా వాహనాల ద్వారా ఇంటింటికి పంపిణీకి గత జగన్ ప్రభుత్వం చేపట్టగా దానిని ఇటీవల కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. గుడ్డిలో మెల్ల అన్నచందంగా ఇది కొంత ఆదా అయినట్లే భావించాలి. అలాగే దీనివల్ల లబ్ధిపొందుతున్న వారిలో ఎంతమంది అర్హులో గుర్తించడం లేదు. గుడ్డిగా బియ్యం సరఫరా చేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కనీసం సగం కార్డుదారులు అనర్హులని ఏ గ్రామం వెళ్లినా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారిని ఏరివేస్తే సగం భారం తప్పుతుంది. కానీ ఓట్లతో ఇమిడివున్న పథకం కావడంతో పాలకులు దీనిజోలికి పోవడం లేదు. పేదలకు పట్టెడన్నంపెట్టాలన్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆరామారావు 1983 ఉగాది రోజు ప్రారంభంచారు. పేదలకు అన్నం పెట్టాలన్న ఆలోచనతో ఉమ్మడి ఎపిలో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారు. దాదాపు 42 ఏళ్ల కిందటి మాట. కానీ ఇప్పుడు అదే బియ్యం ధర 40 నుంచి 50కిచేరింది. కానీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కిలో రూపాయకే బియ్యం ఇస్తున్నారు. ఈ బియ్యాన్ని అమ్ముకోవడం, వ్యాపారం చేసుకోవడం అన్నది జరుగుతోంది. చాలామంది హోటళ్లకు అమ్ముకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై దాదాపు 26రూపాయలకు పైగానే సబ్సిడీ ఇస్తోంది. ఇలా ఖర్చుతో కూడుకున్న పథకం అమలు చేయడం ఎంతవరకు న్యాయం. ప్రజల డబ్బును దుబారా చేస్తున్న ఈ పథకం విధానాన్ని సమీక్షించాలి. ఆదాయ పథకాలపై కాకుండా దుబారా పథకాలపైనా సమీక్షిస్తే నిజాయితీ తెలుస్తుంది. పక్కదారి పడుతున్న పథకంపై కన్నేయాల్సిందే. నిరుపేదలకు ఉచిత పథకాలపై సమీక్షించ కుంటే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థికమాంద్యం కూడా తీవ్ర ప్రభావం చూపగలదు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా పథకాలతో దుబారా చేస్తున్న పథకాలకు చరమగీతం పలకాలి. ప్రజల డబ్బులకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు తమకు అనుగుణంగా, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను కొనసాగించడం సరికాదు. నిరుపేదల కడుపు నింపడానికి పంపిణీ చేయాల్సిన రాయితీ బియ్యం యథేచ్ఛగా నల్ల బజారుకు తరలి అక్రమార్కుల జేబులు నింపుతోంది. సిబ్బంది కొరత, కొరవడిన తనిఖీలకు ప్రజల అమాయకత్వం జత కలవడంతో ప్రజా పంపిణీ వ్యవస్థ గాడి తప్పింది. బియ్యం అక్రమ రవాణా చేయడం నిత్యకృత్యంగా మారినా అరికట్టాల్సిన అధికారులు చేష్టలుడిగి ప్రేక్షక పాత్రకు పరిమితమవు తున్నారు. ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేస్తే కనీసం ఓ వేయికోట్లు నెలకు ఆదా అవుతాయని ప్రజలు కూడా అంటున్నారు. కొందరు డీలర్లు కార్డులను తమ వద్దే ఉంచుకొని బియ్యాన్ని స్వాహా చేస్తూ రాష్ట్రాలను దాటిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అమాయక ప్రజలు చేసేది లేక ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆనాటి ముఖ్యంత్రి ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు బియ్యం అందచేయాలన్న లక్ష్యంతో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని అమలు చేశారు. ఆనాడది సంచలన నిర్ణయంగా నిలిచింది. ఆ తరవాత చంద్రబాబు సిఎం అయ్యాక దానిని ఐదు రూపాయలకు పెంచారు. దీంతో కొంత దుబారా తగ్గిందనే చెప్పాలి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ కిలో రెండు రూపాయలకు చేశారు. ఇలా చేయడం వల్ల కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలు దాగి ఉన్నాయి. దీనిని కిరణ్ కుమార్ రెడ్డి సర్కార్ కిలో రూపాయికే మార్చడం ద్వారా దుబారాకు తెరలేపారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం వల్ల ఏదో ఘనకార్యం చేశామని గొప్పగా ప్రకటించుకున్నారు. తెలంగాణలో మరో అడుగు ముందుకేసి ఇప్పుడు సన్నబియ్యం సరఫరా చేసి గొప్పలు చెప్పుకుంటున్నారు. పేదవారి ఇంట్లో సన్నబియ్యంతో భోజనం చేశామని మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నారు. రూపాయికి కొత్తఖర కూడా లభించని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాన్నికొనసాగించడం ఆర్థిక భారం తప్ప మరోటి కాదు. చంద్రబాబు మరో అడుగు ముందుకు వేసి దీనిని కూడా నగదు బదిలీగా మార్చాలని చూస్తున్నారు. అంటే నేరుగా డబ్బులు పందేరం చేయడమన్న మాట. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. ఓట్ల కోసం ఎంతకైనా తెగిస్తారనడానికి ఈ ఒక్క పథకం చాలు. ఆర్థిక మందగమనం నేపథ్యంలో అనేక పథకాలను సమీక్షించాల్సి ఉంది. ఆదాయాలు తెచ్చే శాఖలపై కాదు..ఆదాయాలు పోతున్న శాఖలపైనా సమీక్షించాలి. కిలో బియ్యం పథకంతో పాటు, పేదలకు ఇస్తున్న పెన్షన్లు తదితర పథకాలను కూడా సమీక్షించాలి. ఖచ్చితంగా నిరుపేదలకే పథకాలు అమలయ్యేలా చూడాలి.

# సరిహద్దులు దాటుతున్న సన్నబియ్యం



**ఆదాయ వనరుగా రూపాయి కిలో పథకం**

**విషయం తెలిసినా పట్టించుకోని అధికారగణం**

**నిజామాబాద్, మే 24 :** బియ్యం పథకంపై ఆజమాయిషీ లేకపోవడం వల్ల చౌక బియ్యా న్ని తినడానికి బదులు అమ్ము కోవడానకే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇది కొందరికి వనరుగా, మరికొందరికి ఆదాయ వనరుగా మారింది. ఈ బియ్యం తో హోటళ్లలో టిఫిన్లు తయారవుతున్నా యి. అలాగే సరిహద్దులు దాటి సన్నబి య్యంగా మారుతున్నాయి. పాలకుల దూరాలోచన లేని కారణంగా ఈ బియ్యం కేవలం వ్యాపార దృక్పథంతో సాగుతున్నా యి. సన్నబియ్యం రూపాయికే వస్తాయా అన్నది ఆలోచించడం లేదు. రాయితీ బియ్యం అక్రమ రవాణాను కొందరు వృత్తిగా మార్చు కున్నారు. తెలంగాణ జిల్లాలకు మహారాష్ట్ర అతి సమీపంలో ఉండటం, అక్కడ బియ్యం ధర అధికంగా ఉండటంతో పేదల ఆకలి తీర్చాల్సిన రాయితీ బియ్యాన్ని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. రైళ్లలో అక్రమ రవాణా జరుగుతున్నా, బియ్యాన్ని పోలీసులు పట్టుకోవడం నిత్యం జరుగుతున్నా అవక తవకలకు అడ్డుకట్ట పడడం లేదు. దీనిపై సమీక్షించి కఠినంగా వ్యవహరించడంతో పాటు కిలో రూపాయిని కనీసం ఐదు రూపాయలకు పెంచాల్సిన అవసరం ఉంది. ఈ మొత్తాన్ని రైతుల కు మద్దతు ధరలకు కేటాయిస్తే మరీ మంచిది. వేలకోట్లు దండగమారి పథకానికి ఖర్చు చేస్తున్నారు. ఎపి విడిపోయిన తరవాత కూడా ఇంకా ఈ పథకాన్ని అమలు చేస్తున్న తీరు కారణంగా అవినీతి పెరిగి పోతోంది. వేలకోట్లు ఈ పథకం కోసం ఖర్చవుతున్నా మళ్లీ సమీక్ష చేయలేక పోతున్నారు. ఎక్కడ ఓట్లు పోతా యో అన్న అభయం వెన్నాడుతున్న ట్లుగా ఉంది. రేషన్ కార్డులు తగ్గించడమంటే పేదవారికి బియ్యం దక్కకుండా అడ్డుకో వడం కాదు. రేషన్ బియ్యం తినే ప్రతిఒక్క రికీ బియ్యం అందిస్తాం అంటూ ప్రజలు కట్టే పన్నులకు పాతరే స్తున్నారు. చౌకధర లకు తీసుకుని బయట అమ్ముకునే వారిని గుర్తించి తొలగించడం లేదు. కార్డులు తగ్గించకున్నా అక్రమాలపై దృష్టి పెట్టడం లేదు. పేదలకు బియ్యం అందించాలన్న సదుద్దేశ్యాన్ని ఎవరూ కాదన లేరు. కానీ రూపాయికే ఇవ్వాలను కోవడం, అలా ఇచ్చి న బియ్యం అక్రమంగా తరల కుండా కఠి నంగా చర్య తీసుకోకపోవమే ఆక్షేపణీయం.

# సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

**పారిశుద్ధ్య నిర్వహణ ప్రథమ కర్తవ్యం**

**ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యం**



**శ్రీకాకుళం, మే 24 :** వచ్చేది వర్షాకాలం. వర్షాకాలంఅంటేనే సీజనల్ వ్యాధులు ఇబ్బంది పెడుతాయి. ఏటా ఇలాంటి సమ్యలు చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలో ఇప్పటి నుంచే సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలి. వర్షాకాల వ్యాధులపై చైతన్యం చేయాల్సి ఉంది. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. కరోనా మరోమారు భయపెడుతోంది. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతలకు అలవాటు పడాలి. ఇది కొనసాగితే విషజ్వరాలు లేదా, అంటువ్యాధులు ప్రబలవని వైద్యనిపుణులు అంటున్నారు. ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాలం వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొల గించుకోవాలని కోరారు. అప్పుడే సీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్థాల ను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. అయితే కరోనా పరిస్తితి కారణంగా ఇప్పుడు ప్రజలకు గుణపాఠం వచ్చిందనే చెప్పాలి. అయితే ఇది ఎంతకాలం అన్నది కూడా చూడాలి. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతు న్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం మరో రకంగా కనిపిస్తోంది. పారిశుధ్య లేమి కారణంగానే ఇటు వంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవు తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశా లు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి. ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశు ద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాముల ను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు.


# కర్తవ్య బోధన !

**తిరుమల :** భగవద్గీత పారాయణం ప్రతి ఒక్కరికీ నిత్యకృత్యం కావాలి. శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి కర్తవ్య నిర్వహణ ఎట్లా చేయాలో తెలియక తపన చెందే హృదయానికి ఉపశమనంగా అనుగ్రహించినటువంటి మహోపదేశం భగవద్గీత. అర్జునుడికే కాదు, కర్తవ్య నిర్వహణలో ఎదురయ్యే సమస్యలకి సందిగ్ధతకి సమాధానంగా భగవద్గీత ఈ నాటికీ ప్రమాణంగా నిలుస్తుంది, ఏ నాటికీ ప్రమాణంగా నిలుస్తుంది. ఏ పని ఎట్లా చేయాలి, ఎంత వరకు చేయాలి అనే సంశయం కలిగిన వ్యక్తికి ఒక శ్రేయ సాధనంగా భగవద్గీత ఉపయోగపడుతుంది. నాకు కర్తవ్యం ఏమిటో తెలియట్లేదు కానీ, 'ఏ శ్రేయస్యం నిశ్చితం భూహితన్మే' నేను శ్రేయస్సుని కోరుకుంటున్నాను, నాకేది శ్రేయస్సో అది చెప్పు అని అర్జునుడు అడిగినది. శ్రేయస్సుని పొందాలి అనుకున్నవాడికే ఏమైనా చెప్పడం అవసరం, ఆ శ్రేయస్సు కోరే వ్యక్తి ఏ స్తాయిలో ఉన్నా అందరికి అందేలా శ్రీకృష్ణ భగవానుడు అందించిన ఉపదేశమే భగవద్గీత. అది వ్యక్తి గతంగా చిన్న స్థాయిలో కావచ్చు, యువ స్థాయిలో కావచ్చు, ఒక గృహస్తుగా జీవించే వ్యక్తి స్థాయిలో కావచ్చు, లేక వ్యాపారమో, వాణిజ్యమో, ఔద్యోగికమో ఏదో రకమైన శ్రేయస్సుని పొందాలి, అది అత్మోజ్జీవ నకరమై ఉండాలి అనే వ్యక్తికి భగవంతుడు చేసిన అతి శక్తి వంతమైన ఉపదేశమే శ్రీమద్భగవద్గీత.మనకూ సంశయాలు తీరుతాయి, చేయాల్సిన కర్తవ్యం గుర్తిస్తాం. చేసే తెలివి కలుగుతుంది. జీవితాన్ని సుఖమయం చేసుకుంటాం. ఉపద్రవాలు వస్తూనే ఉంటాయి, అవి ఉపశమించాలి, అపన్నులైన వ్యక్తులను ఆదుకొనే హృదయ సౌకుమార్యం ఏర్పడాలి. మనం చెదరకుండా ఉండేందుకు మనో ధైర్యం ఏర్పడాలి. ఇవన్నీ కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిద్దాం.



# రాజస్థాన్ కోటలో ఆత్మహత్యలు ఆపలేమా?

**రాజస్థాన్ నడిబొడ్డున ఉన్న కోట నగరం దశాబ్దాలుగా లక్షలాది యువత ఆశయాలకు నిలయంగా మారింది. భారతదేశ "కోచింగ్ రాజధాని"గా పేరొందిన ఇది ఐఐటి, ఎయిమ్స్ వంటి అత్యంత ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలల్లో ప్రవేశానికి సువర్ణ మార్గం అందిస్తుందని వాగ్దానం చేస్తుంది. అయితే ఈ విద్యాపరమైన ఆశల వెనుక భయంకరమైన వాస్తవం ఉంది. ఇక్కడ విద్యార్థుల ఆత్మహత్యల నిరంతర ప్రవాహంగా మారింది. 2023లో నగరం 26 విద్యార్థి ఆత్మహత్యలు, 2025లో ఇప్పటికే 14 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఈ భయంకర సంఖ్య జాతీయ స్థాయిలో ఆందోళన రేకెత్తించి, భారత సుప్రీంకోర్టు నుండి తీవ్ర విమర్శలకు దారితీసింది.**



**సుప్రీం కోర్టు తీవ్ర ప్రశ్న:**

ఇటీవల మే 23, 2025న, భారత సుప్రీంకోర్టు కోటలో విద్యార్థుల ఆత్మహత్యల ఆందోళనకర పెరుగుదలపై రాజస్థాన్ ప్రభుత్వాన్ని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రశ్నించింది. దేశవ్యాప్తంగా ప్రతిధ్వనించిన అత్యున్నత న్యాయస్థానం ఆవేదనతో రాజస్థాన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. "ఈ పిల్లలు ఎందుకు చనిపోతున్నారు? రాష్ట్రంగా మీరు ఏం చేస్తున్నారు? ఈ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు ? కోటలో మాత్రమే ఎందుకు? మీరు దీని గురించి ఆలోచించలేదా?" వంటి అనేక ప్రాణాలను సంధించింది. అనేక చర్యలు ప్రకటించినప్పటికీ, విద్యార్థుల మరణాలు నిరంతరంగా ఆమోదయోగ్యం కాని రీతిలో ఉండటం సుప్రీం కోర్టు జోక్యానికి దారితీసింది. ఇది తీవ్రమైన విద్యా పోటీలో చిక్కుకున్న బలహీన యువతను రక్షించడంలో వ్యవస్థాగత వైఫల్యాన్ని హైలైట్ చేస్తుంది. సుప్రీంకోర్టు ఉపరితల పరిష్కారాలకు మించి పటిష్టమైన సమర్థవంతమైన పరిష్కారాలను ఆశిస్తున్నట్లు వ్యాఖ్యలు సూచిస్తున్నాయి.

**కోట ప్రత్యేక ఆకర్షణ – ఆశయాల కేంద్రం:**

"కోచింగ్ రాజధాని"గా కోట ప్రత్యేక గుర్తింపు ఐఐటి, ఎయిమ్స్ వంటి దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడంపై దాని ఏకైక దృష్టి నుండి ఉద్భవించింది. సంప్రదాయ పాఠశాలలకు భిన్నంగా ఈ కేంద్రాలు ఈ నిర్దిష్ట పరీక్షలను ఛేదించడానికి రూపొందించబడిన అత్యంత ప్రత్యేకమైన, తీవ్రమైన శిక్షణను అందిస్తాయి. కోచింగ్ కేంద్రంగా కోట దృగ్విషయం 1980ల చివరలో 1990ల ప్రారంభంలో సంక్లిష్ట పరీక్షలను ఛేదించడానికి క్రమబద్ధమైన విధానాన్ని ప్రారంభించిన కొద్దిమంది దార్శనిక ఉపాధ్యాయులకు గుర్తించవచ్చు. మాజీ ఇంజనీర్ వి.కె. బన్సాల్‌ను కోట కోచింగ్ పరిశ్రమ పితామహుడిగా పరిగణిస్తారు. ఆయన విజయం బన్సాల్ క్లాసెస్ స్థాపనకు దారితీసింది. ఇది ఇతరులకు నమూనాగా మారింది. అలెన్ కెరీర్ ఇన్‌స్టిట్యూట్, రెజొనెన్స్, వైబ్రెంట్ అకాడమీ, కెరీర్ పాయింట్ వంటి ఇతర ప్రముఖ సంస్థలు విజయం, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు తమ పిల్లలకు ప్రయోజనం కోరుకునే తల్లిదండ్రుల డిమాండ్‌తో ఆకర్షించబడ్డాయి. మెట్రో నగరాలతో పోలిస్తే నగరంలోని ప్రశాంతమైన వాతావరణం, తక్కువ జీవన వ్యయం, తక్కువ అంతరాయాలు ప్రారంభంలో దాని ఆకర్షణకు దోహదపడ్డాయి.

**ఒత్తిడికి నిలయం – కోచింగ్ కేంద్రాలు సౌకర్యాలు:**

ఇటీవలి నివేదికల ప్రకారం, కోటలో 250కి పైగా నమోదిత కోచింగ్ సంస్థలు ఉన్నాయి. నమోదు కాని లేదా చిన్న కేంద్రాల సంఖ్య గణనీయంగా ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. అగ్రశ్రేణి కోచింగ్ కేంద్రాలు ఆధునిక తరగతి గదులు, గ్రంథాలయాలు, కొన్నిసార్లు హాస్టల్ సౌకర్యాలు అందిస్తున్న ప్పటికీ, చాలా మంది విద్యార్థుల జీవన పరిస్థితులు చాలా తేడా ఉంటాయి. చాలా మంది విద్యార్థులు ప్రైవేట్ హాస్టళ్లలో లేదా పేయింగ్ గెస్ట్ వసతులలో నివసిస్తున్నారు. ఇవి ఇరుకుగా, వ్యక్తిత్వం లేనివిగా, తగిన భావోద్వేగ మానసిక ఆరోగ్య మద్దతు లేనివిగా ఉండవచ్చు. విద్యా విషయాలపై మాత్రమే దృష్టి ఉంటుంది. తరచుగా వినోద కార్యకలాపాలు, వ్యక్తిగత స్థలం, ఆరోగ్యకరమైన పని-జీవిత సమతుల్యతను నిర్లక్ష్యం చేస్తారు.

**విద్యార్థుల్లో ఒత్తిడి కారణాలు:**

కోట విద్యార్థులపై ఉన్న తీవ్ర ఒత్తిడి బహుముఖంగా ఉంటుంది. రోజుకు 12–18 గంటల తీవ్రమైన అధ్యయన షెడ్యూల్స్, వారపు పరీక్షలు, నిరంతర ర్యాంకింగ్, నిరంతర పోటీ, పనితీరు ఆందోళన వాతావరణాన్ని సృష్టిస్తాయి. చాలా మంది విద్యార్థులు మధ్యతరగతి కుటుంబాల నుండి వస్తారు. వారు కోట కోచింగ్‌లో తమ జీవితకాల పొదుపును పెట్టుబడిగా పెడతారు. వారి పిల్లలు విజయం సాధించి ఆర్థిక త్యాగాన్ని సమర్థించుకోవాలని అపారమైన ఒత్తిడి ఉంటుంది. ఇంజనీరింగ్ మెడిసిన్ భారతదేశంలో ఏకైక "విజయవంతమైన" వృత్తి మార్గాలుగా పరిగణించబడతాయి. ఇది ఈ పరీక్షలకు ముడిపడి ఉన్న తీవ్రమైన సామాజిక ధృవీకరణకు దారితీస్తుంది. మొదటిసారి ఇంటికి దూరంగా, కుటుంబం పరిచయస్తుల మద్దతు వ్యవస్థలకు దూరంగా ఉండటం తీవ్రమైన ఒంటరితనం, ఇంటిపై బెంగకు దారితీస్తుంది. కోచింగ్ పరిశ్రమ లాభాల ఆధారిత నమూనా తరచుగా ఫలితాల కోసం విద్యార్థుల శ్రేయస్సును విస్మరిస్తుంది. ఈ పరీక్షలలో వైఫల్యం జీవితంలో వైఫల్యానికి సమానమనే నమ్మకం నిరాశ నిస్సహాయ భావాలకు దారితీస్తుంది.

**విషాదానికి మూల కారణాలు:**

ఆత్మహత్యల రేట్లు పెరుగుదలకు కారణాలు సంక్లిష్టంగా ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. నిరంతర మూల్యాంకనాలు, ర్యాంకుల బహిరంగ ప్రదర్శనలు ప్రమాణాలను అందుకోలేకపోతామనే భయాన్ని పెంచుతాయి. కుటుంబ మద్దతు లేకపోవడం, అర్థవంతమైన సంబంధాలను ఏర్పరచుకోవడంలో ఇబ్బంది, గంటల తరబడి ఒంటరిగా చదువుకోవడం వల్ల ఏకాంతం ఒంటరితనం పెరుగుతాయి. మానసిక ఆరోగ్య సమస్యలకు సహాయం కోరడానికి సామాజిక కళంకం, తల్లిదండ్రుల అపార్థం కారణంగా సంకోచం ఉంటుంది. కఠినమైన షెడ్యూల్‌లు విశ్రాంతి, వినోదం, భావోద్వేగ ప్రక్రియకు చాలా తక్కువ సమయాన్ని ఇవ్వడం వల్ల బర్న్అవుట్ అలసట కలుగుతాయి. విద్యార్థులు తరచుగా భావోద్వేగ స్థితిస్థాపకత, ఒత్తిడి నిర్వహణ నైపుణ్యాలతో సిద్ధంగా ఉండరు. ఇటీవలి ఆదేశాలు ఉన్నప్పటికీ, అర్హత కలిగిన కౌన్సెలర్లు, చికిత్సకుల లభ్యత, ప్రాప్యత సరిపోదు. కోచింగ్ పరిశ్రమ లాభాల-ఆధారిత స్వభావం కొన్నిసార్లు ఫలితాల కోసం విద్యార్థుల శ్రేయస్సును విస్మరిస్తుంది.

**ఇప్పటివరకు తీసుకున్న చర్యలు:**

సంక్షోభానికి ప్రతిస్పందనగా, రాజస్థాన్ ప్రభుత్వం కోచింగ్ సంస్థలు వివిధ చర్యలను అమలు చేశాయి. కోచింగ్ కేంద్రాలకు కొత్త మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి. వీటిలో తప్పనిసరి వారపు సెలవులు, పరీక్షల సమయ నియంత్రణ, పనితీరు ఆధారంగా విద్యార్థులను విభజించకపోవడం, తప్పనిసరి మానసిక కౌన్సెలింగ్, 120 రోజులలోపు సులభంగా నిష్క్రమించే రీఫండ్ విధానాలు ఉన్నాయి. మానసిక ఆరోగ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, కోచింగ్ కేంద్రాలలో వృత్తిపరమైన మానసిక వైద్యులు, కౌన్సెలర్లను తప్పనిసరిగా నియమిస్తున్నారు. ప్రమాదంలో ఉన్న విద్యార్థులను గుర్తించడానికి సిబ్బందికి గేట్‌కీపర్ శిక్షణ నిర్వహిస్తున్నారు. హాస్టళ్లకు "ఆత్మహత్య-నిరోధక" సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇందులో సీలింగ్ ఫ్యాన్‌లకు స్ప్రింగ్-లోడెడ్ పరికరాలు, బాల్కనీలలో లాబీలలో ఆత్మహత్య ప్రయత్నాలను భౌతికంగా నిరోధించడానికి వలలను అమర్చడం వంటివి ఉన్నాయి. పర్యవేక్షణలో భాగంగా, హాస్టల్ వార్డెన్ల ద్వారా విద్యార్థులను తనిఖీ చేయడానికి "దర్వాజే పే దస్తక్" వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. మహిళా విద్యార్థుల భద్రత కోసం పోలీసుల "కాలికా స్క్వాడ్" కూడా పనిచేస్తుంది. ప్రభుత్వ చట్టం పరంగా, రాజస్థాన్ కోచింగ్ సెంటర్ల (నియంత్రణ) బిల్లు 2025 ఈ రంగాన్ని నియంత్రించడం, వాణిజ్యీకరణను అరికట్టడం, నమోదును తప్పనిసరి చేయడం, నిబంధనలను పాటించని వారికి జరిమానాలు విధించడం లక్ష్యంగా పెట్టుకుంది. జిల్లా యంత్రాంగం ద్వారా "కలెక్టర్‌తో డిన్నర్", "సంవాద్" వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ చర్యలు ప్రశంసనీయం అయినప్పటికీ, చాలా మంది విమర్శకులు అవి ఎక్కువగా ప్రతిస్పందన "తాత్కాలిక పరిష్కారాలు" అని వాదిస్తున్నారు. అవి తీవ్రమైన పోటీ, అవాస్తవ అంచనాలు, ఒత్తిడిని నడిపించే వాణిజ్యీకరణ వంటి ప్రాథమిక వ్యవస్థాగత సమస్యలను పరిష్కరించవు.

**ముందుకు వెళ్లే మార్గం: మానవీయ భవిష్యత్తు కోసం సమగ్ర పరిష్కారాలు**

కోటలో ఆత్మహత్యలను నిరోధించడానికి అన్ని వాటాదారుల భాగస్వామ్యంతో బహుముఖ, సానుభూతితో కూడిన నిరంతర విధానం అవసరం. వ్యవస్థాగత విద్యా సంస్కరణలు చేపట్టాలి. ఇందులో జేఈఈ, నీట్ వంటివాటి ఏకైక దృష్టిని తగ్గించడం, వృత్తి శిక్షణ, నైపుణ్య ఆధారిత విద్య, చిన్న వయస్సు నుండే ప్రత్యామ్నాయ వృత్తి మార్గాలను ప్రోత్సహించడం వంటివి ఉంటాయి. బట్టీ పట్టడం కాకుండా సామాజిక-భావోద్వేగ అభ్యాసం, విమర్శనాత్మక ఆలోచన, జీవిత నైపుణ్యాలను పాఠ్యప్రణాళికలో చేర్చడం ద్వారా సమగ్ర అభ్యాసాన్ని ప్రోత్సహించాలి. పరీక్షా నిర్మాణాలను, గ్రేడింగ్ విధానాలను తిరిగి మూల్యాంకనం చేసి విద్యార్థులపై భారాన్ని తగ్గించాలి. తల్లిదండ్రులు, సమాజం ఆలోచనలను మార్చడం అత్యవసరం. తల్లిదండ్రులకు వాస్తవిక అంచనాలపై, విద్యా మార్కుల కంటే మానసిక శ్రేయస్సును పెంపొందించడంపై, మానసిక ఆరోగ్య కళంకాన్ని తొలగించడంపై తప్పనిసరి వర్క్‌షాప్‌లు, అవగాహన ప్రచారాలు నిర్వహించాలి. విజయం విస్తృత నిర్వచనాన్ని ప్రోత్సహించాలి, తద్వారా ప్రతి బిడ్డ వారి పరీక్ష ఫలితాలతో సంబంధం లేకుండా విలువైనదిగా భావించే సంస్కృతిని పెంపొందించవచ్చు. పటిష్టమైన మానసిక ఆరోగ్య మౌలిక సదుపాయాలు అవగాహన కల్పించాలి. తగినంత సంఖ్యలో అర్హత కలిగిన మనస్తత్వవేత్తలు, మనోరోగ వైద్యులు, కౌన్సెలర్లు విద్యార్థులందరికీ సులభంగా అందుబాటులో ఉండేలా చూడాలి. అన్ని కోచింగ్ సంస్థలు, పాఠశాలలలో తప్పనిసరి మానసిక ఆరోగ్య విద్య, ఒత్తిడి నిర్వహణ వర్క్‌షాప్‌లు అమలు చేయాలి. మానసిక ఆరోగ్య సమస్యలకు సహాయం కోరడాన్ని సాధారణీకరించాలి. బాగా ప్రచారం చేయబడిన, తగినంత సిబ్బందితో కూడిన ఇరవై నాలుగు గంటల సంక్షోభ హెల్ప్‌లైన్‌లు అందుబాటులో ఉన్నాయని నిర్ధారించుకోవాలి. కోచింగ్ సంస్థలకు కఠిన నిబంధనలు జవాబుదారీతనం అవసరం. ప్రస్తుత కొత్త మార్గదర్శకాలను కఠినంగా అమలు చేయాలి, నిబంధనలను పాటించని వారికి గణనీయమైన జరిమానాలు విధించాలి. హామీతో కూడిన విజయాన్ని వాగ్దానం చేసే తప్పుదారి పట్టించే ప్రకటనలను నిషేధించాలి. తరగతి పరిమాణాలను పరిమితం చేయాలి, ఆరోగ్యకరమైన విద్యార్థి-కౌన్సెలర్ నిష్పత్తిని తప్పనిసరి చేయాలి, శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే మరింత మానవీయ అభ్యాస వాతావరణాన్ని ప్రోత్సహించాలి. తమకు సరిపోదని భావించే విద్యార్థులకు సులభమైన నిష్క్రమణ ఎంపికలు, పూర్తి, సకాలంలో రీఫండ్‌లను నిర్ధారించాలి. కమ్యూనిటీ మద్దతును పెంపొందించడం ద్వారా సానుకూల వాతావరణం సృష్టించవచ్చు. విద్యార్థుల నాయకత్వంలో మద్దతు సమూహాలు, మార్గదర్శక కార్యక్రమాలు, విద్యా విషయాలకు వెలుపల సామాజిక సంభాషణకు అవకాశాలను సులభతరం చేయాలి. విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకోవడానికి సమతుల్య జీవితాన్ని నిర్వహించడానికి క్రీడలు, కళలు ఇతర పాఠ్యేతర కార్యకలాపాలకు తగిన స్థలాలను అవకాశాలను అందించాలి. విద్యార్థులందరికీ ప్రామాణికమైన, సాధారణ, గోప్యమైన మానసిక ఆరోగ్య చెక్-ఇన్‌లను అమలు చేయాలి.

**విషాదకర నష్టం:**

కోట యువ ప్రాణాల విషాదకర నష్టం శక్తివంతమైన బాధాకర జ్ఞాపకం. మానసిక శ్రేయస్సుపై దృష్టి సారించకుండా విద్యా నైపుణ్యం కోసం ఏకైక అన్వేషణ వినాశకర సమీకరణం. అధిక-ఒత్తిడి, ఫలితాల-ఆధారిత పర్యావరణ వ్యవస్థలో ప్రాథమిక మార్పులు జరిగి, నిజంగా సహాయక వాతావరణం ఏర్పడే వరకు, కోట ఆశలు, తరచుగా, అవి పూర్తిగా వికసించకముందే క్రూరంగా అంతమైపోయే నగరంగానే కొనసాగే ప్రమాదం ఉంది.



– డి జె మోహన రావు
9440485824

# వంశీ రెండ్రోజుల కస్టడీ పూర్తి

**విజయవాడ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ రెండు రోజుల కస్టడీ పూర్తి అయ్యింది.. రెండు రోజుల పాటు నకిలీ పట్టాల పంపిణీ వ్యవహారంలో వంశీని కంకిపాడు పోలీసులు ప్రశ్నించారు.. నకిలీ పట్టాల వ్యవహారంపై వంశీ నుంచి వివరాలు సేకరించారు.. అయితే, రాత్రి కంకిపాడు పోలీస్ స్టేషన్‌లోనే ఉన్న వల్లభనేని వంశీ అస్వస్థతకు గురికావడం.. ఆస్పత్రికి తరలించడం.. ఆ తర్వాత మళ్లీ పీఎస్‌కు తీసుకొచ్చి ప్రశ్నించడం జరగగా.. మరోసారి అస్వస్థతకు గురయ్యారు. ఇక, రెండు రోజుల కస్టడీ కూడా పూర్తి కావడంతో.. కంకిపాడు పోలీస్ స్టేషన్ నుంచి వంశీని విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు కంకిపాడు పోలీసులు.. వల్లభనేని వంశీకి విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు ముగిసిన తర్వాత తిరిగి విజయవాడ సబ్ జైలుకు తరలించనున్నారు. అయితే గత రాత్రి కంకిపాడు పీఎస్‌లో వల్లభనేని వంశీ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు కంకిపాడు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. విషయం తెలుసుకున్న వంశీ సతీమణి పంకజశ్రీ కంకిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. కృష్ణా జిల్లా వైసీపీ అధ్యక్షుడు మాజీ మంత్రి పేర్ని నాని సైతం ఆసుపత్రికి వచ్చారు. ఆసుపత్రిలో వంశీకి చికిత్స అందించారు.. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో కంకిపాడు పోలీస్ కస్టడీ లో ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. వంశీ ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. మెరుగైన వైద్యం కోసం వంశీని ఎయిమ్స్ కి తరలించాలని పేర్ని నాని ఆసహనం వ్యక్తం చేశారు. కాగా, కంకిపాడు ఆస్పత్రి నుంచి పీఎస్‌కు తరలించి.. ఇక, రెండు రోజుల కస్టడీ ముగియడంతో.. విజయవాడ ఆస్పత్రికి తరలించారు పోలీసులు.

## మన సంప్రదాయంలో యోగా ముఖ్యం

డీబీవీ స్వామి, అనిత పాల్గొన్నారు. విశాఖ బీచ్ రోడ్‌లో యోగాసనాలు వేశారు. అనంతరం మంత్రి అనిత విరీడియాతో మాట్లాడారు. 11వ యోగా దినోత్సవం విశాఖలో నిర్వహించనుండటం అదృష్టం అన్నారు. దీనికి ప్రధాని రావడం మరింత సుదినమని అన్నారు. రోజూ గంట ఆసనాలు వేస్తే రోజంతా ఉత్సాహంగా ఉంటాం. వచ్చే నెల 21న విశాఖలో జరిగే యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతారని మంత్రి అనిత తెలిపారు. ఆరోగ్యమే మనకు గొప్ప ఆస్తి అని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. అందరిలో ఆరోగ్య భద్రత పెరిగిందని, ప్రస్తుతం పాత తరం ఆహారపు అలవాట్ల వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. విశాఖలో జరిగే యోగాలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.

# కేరళను తాకిన రుతుపవనాలు

- 16 ఏళ్ల తరవాత ముందే వచ్చేసిన నైరుతి
- రెండురోజుల్లో ఎపిలోకి ప్రవేశించే అవకాశం



**తిరువనంతపురం:** నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. దాదాపు ఎనిమిది రోజులు ముందుగానే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ శనివారం తెలిపింది. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. చివరిసారిగా 2009, 2001 సంవత్సరాల్లో ఇంత త్వరగా రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. అప్పుడు మే 23న రాష్ట్రాన్ని రుతుపవనాలు తాకాయి. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇంత తొందరగా రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించడం ఇదే తొలిసారి. ఈ ఏడాది ముందుగానే రుతుపవనాలు వస్తాయి ఐఎండి ఇప్పటికే తెలిపింది. ఈ క్రమంలో శనివరాం ఉదయం నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని కేంద్ర వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో కేరళలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో రెండు రోజుల్లో రుతుపవనాలు విస్తరిస్తాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించనున్నాయి. 2009లో మే 23న రుతుపవనాలు ప్రవేశించాయి. మళ్లీ ఇన్నాళ్లకు త్వరగా రుతుపవనాలు వచ్చాయి. సాధారణ తేదీ కంటే 8 రోజులు ముందే రుతుపవనాలు వచ్చినట్లు-ఐఎండీ పేర్కొంది. వాస్తవంగా రోహిణి కార్తె సమయంలో ఎండలు మండిపోతుంటాయి. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు తలెత్తలేదు. ఇక రోహిణి కార్తె మే 25 ఆదివారం రానుంది. ఇది జూన్ 8 వరకు ఉంటుంది. రాహిణి కార్తె సమయంలో ఎండలు భగభగ మండిపోతాయి. తీవ్ర ఉష్ణోగ్రతతో బండరాళ్లు కూడా పగిలిపోతాయంటారు. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు కనిపించకపోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తొలిసారిగా 1918 మే 11న రుతుపవనాలు ప్రవేశించిన రికార్డ్ ఉంది. అలాగే రుతుపవనాలు ఆలస్యంగా వచ్చిన రికార్డు ఉంది. 1972లో జూన్ 18న రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. గత 25 సంవత్సరాల్లో అత్యంత ఆలస్యంగా రుతుపవనాలు 2016లో వచ్చాయి. జూన్ 9న రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించాయి. ఇదిలా ఉంటే రుతుపవనాల రాకతో మే 29 వరకు కేరళ, తీరప్రాంత కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. తమిళనాడు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ వర్షాలు మరియు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# కృత్రిమ అవయవాలతో ఆత్మస్థైర్యం

- ఆత్మవిశ్వాసంతో ముందుడగు వేసే శక్తి
- ఎన్‌టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం



**విజయవాడ :** ప్రమాదాల్లో కాళ్లు, చేతులు కోల్పోయిన వారికి, విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ అవయవాలు అమర్చడం ద్వారా వారిలో మానసిక ధైర్యం లభిస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. అంతేగాకుండా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసే శక్తి చేకూరుతుందని అన్నారు.. ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు చేయడం, కృత్రిమ అవయావాలు పంపిణీ చేయడం వంటి గొప్ప కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎన్‌టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం విజయవాడలోని బసవపున్నయ్య భవన్‌లో ఎన్‌టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో డా. బండ్లమూడి బసవేశ్వరరావు సమక్షంలో ఉచిత దంత వైద్య శిబిరం జరిగింది. కార్యక్రమంలో 300 మందికి ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అదేవిధంగా ఎన్‌టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 150 మందికి కృత్రిమ చేతులు, కాళ్లు పంపిణీ చేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జి.లక్ష్మీశ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడి, మందులు పంపిణీ చేశారు. పేదలకు భరోసా కల్పించేలా కార్యక్రమాలను నిర్వహిం చిన నిర్వాహకులను కలెక్టర్ అభినం దించారు. భవిష్యత్తులోనూ ఎన్‌టీ-ఆర్ ట్రస్టు ద్వారా మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు నిర్వహిస్తామని డా. బసవేశ్వరరావు తెలిపారు. కార్యక్రమం లో సుధీక్షణ్ ఫౌండేషన్ ప్రతినిధి చిగురుపాటి విమల తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడితోనే మెరుగైన ఫలితాలు



**విజయనగరం :** రైతులు పంట మార్పిడి చేసుకోవడం ద్వారా భూసారాన్ని కాపాడు కోవడంతో పాటు, పంటల దిగుబడి పెంచుకోవచ్చని వ్యవసాయాధికారులు తెలిపారు. ఏటా ఒకే పంట వెయ్యడం వలన దిగుబడులు ఆశించిన స్థాయిలో రావడం లేదని తెలిపారు. స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతులు పంట మార్పిడే కాకుండా కనీసం రకాలను మార్చడం లేదన్నారు. చెరకులో నూతన రకాలు ఉన్నాయని వాటిని సాగు చేసుకోవాలని చెప్పారు. విత్తనం నిమిత్తం ప్రత్యేకంగా తోటలు పెంచుకోవాలని వివరించారు. ఆరునెలల వయసు గల చెరకును విత్తనంగా వాడాలని చెప్పారు. చెరకులో బిందు సేద్యం ద్వారా నీరు, ఎరువులు ఇవ్వాలని చెప్పారు. జిల్లాలో ఏటా పూర్తిస్థాయిలో వర్షాలు పడుతున్నా కురుస్తున్న రోజుల సంఖ్య తగ్గిపోతోందన్నారు. ఒకేసారి ఎక్కువ వర్షం పడుతోందని.. ఇదంతా వృథాగా పోతోందని వివరించచారు. ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. బిందు సేద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, రైతులకు 90 శాతం రాయితీ ఇస్తున్నారని చెప్పారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విజయవాడ చంద్రబాబు కాలనీలో విషాదం

**-విద్యుత్ షాక్‌తో ముగ్గురు దుర్మరణం**

**విజయవాడ :** విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలో శనివారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. చంద్రబాబు కాలనీలోని ఓ భవనంలో కరెంట్ షాక్ తగిలి ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో దంపతులతోపాటు- ఇంటికొచ్చిన బంధువు కూడా ఉన్నారు. స్థానిక వివరాల మేరకు ... నారా చంద్రబాబు నాయుడు కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్ లో దంపతులు నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం 8 గంటల 20 నిముషాలకు భార్య ముత్యాలమ్మకు కరెంటు షాక్ తగిలి కుప్పకూలిపోయింది. ఆ సమయంలో అక్కడే ఉన్న భర్త ఆమెను కాపాడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అతనూ ప్రమాదానికి గురయ్యాడు. వీరిద్దరిని చూసిన వారి బంధువు వారిని కాపాడే ప్రయత్నం చేయగా అతడికి కరెటంట్ షాక్ కొట్టింది. దీంతో ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతుల్లో ఒకరు ముత్యాలమ్మగా గుర్తించారు. మరో ఇద్దరి వివరాలను సేకరిస్తున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్.. ఇద్దరు మావోల మృతి

**రాంచీ :** జార్ఖండ్‌లోని లటేహర్ జిల్లాలో శనివారం తెల్లవారుజామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. శనివారం తెల్లవారుజామున భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సందర్భంగా మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. మృతి చెందినవారు మావోయిస్టు పార్టీ చీలిక వర్గమైన జార్ఖండ్ జన ముక్తి పరిషత్ చీఫ్ పప్పు లోహరా, ప్రభాత్ గంఝూగా గుర్తించారు. పప్పూపై రూ. 10 లక్షలు, ప్రభాత్‌పై రూ. 5 లక్షల చొప్పున రివార్డు ఉన్నదని పోలీసులు తెలిపారు. అయితే ఈ కాల్పుల్లో మరో వ్యక్తికి గాయలవ్వగా చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో మరో సైనికుడికి కూడా బుల్లెట్ గాయం అయింది. అతన్ని చికిత్స కోసం రాంచీలోని ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ ఆపరేషన్ మొత్తం జార్ఖండ్ డిజిపి అనురాగ్ గుప్తా మార్గదర్శకత్వంలో జరిగింది.

## అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

**బాపట్ల :** అప్పుల బాధ తట్టుకోలేక కౌలు రైతు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి పంగులూరు మండలం జనకవరం గ్రామంలో జరిగింది. బాపట్ల జిల్లా జనకవరం గ్రామానికి చెందిన తల్లపనేని శ్రీనాథ్(37) కరోనాకు ముందు వరకు బళ్లారిలో కౌలు వ్యవసాయం చేశాడు. అక్కడ అప్పుల పాలై వ్యవసాయాన్ని ముందుకు సాగించలేక కరోనా సమయంలో స్వగ్రామమైన జనకవరం వచ్చాడు. అనంతరం గత ఐదు సంవత్సరాల నుండి స్థానికంగా కనకవరంలోనే ఉంటూ, కౌలు వ్యవసాయం చేస్తూ ఈ సంవత్సరం కూడా ఏడు ఎకరాలు కౌలు భూమి తీసుకొని అందులో నల్ల బర్లి, జూటు-, శనగ పంటలను సాగు చేశాడు. ఈ మూడు పంటలు సరైన దిగుబడి రాక వచ్చిన కాస్త కూడా ఇంతవరకు అమ్ముడుపోక అప్పుల పాలయ్యాడు. 30 లక్షలు వరకు అప్పుల పాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పుల బాధ భరించలేక ఇటీవల తనకున్న రెండు ఎకరాల 14 సెంట్లు-భూమిని కూడా అమ్మేసినట్టు చెప్పారు. గ్రామంలో సొంత ఇల్లు కూడా లేదు. ఒకవైపు పండించిన పంట అమ్ముడు పోక, అప్పుల బాధను తట్టుకోలేక రాత్రి పొలం వెళ్లిన శ్రీనాథ్ అక్కడే పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మరణించిన శ్రీనాథ్ కు భార్య వందన, తొమ్మిది సంవత్సరాల కుమార్తె, ఆరు సంవత్సరాల కుమారుడు ఉన్నారు.

## ఘాట్‌రోడ్డులో ఘోర ప్రమాదం

**-లారీ,కారు ఢీకొని నలుగురు మృతి**

**కడప :** కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్ రోడ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది. లారీ, కారు ఢీకొన్న ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. రాయచోటి నుంచి కడపకు కారులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గువ్వలచెరువు ఘాట్ రోడ్డు వద్దకు కారు రాగానే వెనుక వైపు నుంచి లారీ అతివేగంగా ఢీకొంది. ఆ వేగానికి లారీ కారుపై పడడంతో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారుపై పడ్డ లారీని తీసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇంకా వాహనంలో ఎవరైనా ఉన్నారా అనేది తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుల్లో ఇద్దరు పెద్దలు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెద్ద శబ్ధంతో ప్రమాదం జరగడంతో స్థానికులు గమనించి వాహనాల వద్దకు పరుగులు తీశారు. అలాగే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. లారీ ఢీకొనడంతో కారులో ఉన్నవారు అందులోకి చిక్కుకుపోయారు. దీంతో పోలీసులు, స్థానికులు కలిసి వారిని కారులో నుంచి బయటకు తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతులు బద్వేల్ ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించారు. బెంగళూరు నుంచి కారులో బద్వేల్‌కు వెళుతుండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఏడాది కావస్తున్న సిఎంను కలవరా?

**అమరావతి (నినాదం న్యూస్):** అని పవన్ పేషీ ప్రశ్నించింది. గత ప్రభుత్వం సినిమా రంగంవారిని, అగ్ర నటులను ఛీత్కరించిన తీరును గుర్తు చేసింది. ఇకపై ప్రభుత్వంతో వ్యక్తిగత చర్చలు ఉండవని, సినిమా సంఘాల ప్రతినిధులే రావాలని స్పష్టం చేసింది. కూటమి ప్రభుత్వం వ్యక్తులను కాదు.. సినిమా రంగం అభివృద్ధినే చూస్తుంది. ఏపీలో తెలుగు సినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి, అభివృద్ధి చేయాలని.. ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు భంగం వాటిల్లకుండా చూస్తుంటే.. తెలుగు సినీ రంగంలో ఉన్నవారికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం ఏర్పా-ట్కె ఏడాది కావస్తున్నా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని తెలుగు సినిమా సంఘాలు కనీసం ఒకసారి కూడా మర్యాదపూర్వకంగా కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం సంఘటితంగా రాలేదు. అందరూ కలిసి రావాలి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించినా సానుకూలంగా స్పందించలేదు. తెలుగు సినిమా రంగంలోని అగ్ర నటు-లను, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఛీత్కరించి.. ఇక్కట్ల పాలు చేసిందో తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, మూవీ ఆరిస్ట్ అసోసియేషన్ లాంటి సంఘాలు మరిచి పోయినట్లున్నాయి. రూ.కోట్ల రూపాయల పెట్టుబడులతో రూపొందే చిత్రాలకు అన్ని విధాలా ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు-, సృజనాత్మకత ముడిపడిన ఈ వ్యాపారంలో ఉన్నవారి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లకూడదు. గత ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. కక్ష సాధింపులకు దిగేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో తహసీల్దార్లను థియేటర్ల దగ్గర నియమించి ఎన్ని ఇబ్బందులుపెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా? ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పిన విధంగానే కూటమి ప్రభుత్వం వ్యక్తులను చూడలేదు. అక్కినేని నాగార్జున కుటుంబానికి చెందినవారి చిత్రం విడుదల్కెనప్పుడు సైతం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సహించింది. వ్యవస్థ బాగుండాలి, దానిపై ఆధారపడ్డవారు ఇబ్బందిపడకూడదు అనేదే కూటమి ప్రభుత్వ విధానం. తెలుగు సినిమా రంగంవారు తమ సినిమా విడుదల సమయంలో వ్యక్తిగతంగా వచ్చి అర్జీలు ఇచ్చి, టిక్కెట్ ధర పెంచమని కోరడం ఎందుకు.. అందరూ కలిసి వచ్చి ప్రభుత్వంతో స్పష్టంగా చర్చించమని పవన్ కల్యాణ్ గారు సూచించారు. దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేశ్ బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర నిర్మాతలు కలిసినప్పుడు అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమగా అభివృద్ధి చేయవచ్చు అని కూడా చెప్పారు. అయినా ఎవరికి వారు వ్యక్తిగతంగా వచ్చి తమ సినిమాలకు టికెట్ ధరలు పెంచమని సినిమాటోగ్రఫీ శాఖకి అర్జీలు ఇస్తూ వచ్చారు. సినిమా రంగానికి పరిశ్రమ హోదా ఇచ్చేందుకు ఆలోచనలు చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తెలుగు సినిమాకి చెందిన కొందరు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్‌ను కూడా తగిన విధంగానే స్వీకరించాలని నిర్ణయించుకున్నారని పేర్కొంది.

# సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

- పారిశుద్ధ్య నిర్వహణ ప్రథమ కర్తవ్యం
- ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యం




**శ్రీకాకుళం :** వచ్చేది వర్షాకాలం. వర్షాకాలంఓనే సీజనల్ వ్యాధులు ఇబ్బంది పెడుతాయి. ఏటా ఇలాంటి సమ్యలు చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలో ఇప్పటి నుంచే సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలి. వర్షాకాల వ్యాధులపై చైతన్యం చేయాల్సి ఉంది. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. కరోనా మరోమారు భయపెడుతోంది. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతలకు అలవాటు పడాలి. ఇది కొనసాగితే విషజ్వరాలు లేదా, అంటువ్యాధులు ప్రబలవని వైద్యనిపుణులు అంటున్నారు. ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. అయితే కరోనా పరిస్తితి కారణంగా ఇప్పుడు ప్రజలకు గుణపాఠం వచ్చిందనే చెప్పాలి. అయితే ఇది ఎంతకాలం అన్నది కూడా చూడాలి. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం మరో రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవు తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి. ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్ధ్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు.

## మన సంప్రదాయంలో యోగా ముఖ్యం

- అంతర్జాతీయ యోగా నిర్వహంచడం అదృష్టం
- హోం మంత్రి వంగలపూడి అనిత

**విశాఖపట్నం :** భారత్‌లో సంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ యోగా అని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. యోగా ఆరోగ్యానికి అవసరమని అన్నారు. నిత్యం యోగాతో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నాహకంలో భాగంగా విశాఖలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్రలో మంత్రులు డీబీవీ స్వామి, అనిత పాల్గొన్నారు. విశాఖ బీచ్ రోడ్‌లో యోగాసనాలు వేశారు. అనంతరం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. 11వ యోగా దినోత్సవం విశాఖలో నిర్వహించనుండటం అదృష్టం అన్నారు. దీనికి ప్రధాని రావడం మరింత సుదినమని అన్నారు. రోజూ గంట ఆసనాలు వేస్తే రోజంతా ఉత్సాహంగా ఉంటాం. వచ్చే నెల 21న విశాఖలో జరిగే యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతారని మంత్రి అనిత తెలిపారు. ఆరోగ్యమే మనకు గొప్ప ఆస్తి అని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. అందరిలో ఆరోగ్య భద్రత పెరిగిందని, ప్రస్తుతం పాత తరం ఆహారపు అలవాట్ల వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. విశాఖలో జరిగే యోగా దినోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## మృగాళ్లను బహిరంగంగా ఉరితీయాలి

**-చిన్నారులపై అత్యాచారాలను తీవ్రంగా పరిగణించాలి**

**అమరావతి :** కఠిన చర్యలు తీసుకోక పోవడం, సకాలంలో శిక్షలు పడకపోవడం వంటి కారణాల వల్ల లైంగిక వేధింపులు, ప్రేమదాడులు, అత్యాచారాలు ఆగడం లేదు. మృగాళ్లు విజృంభిస్తూనే ఉన్నా రు. అత్యాచార ఘటనలు సాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటున్నా రోజూ ఎక్కో ఒకచోట ఘటనలు తారసపడుతున్నాయి. అలాగే వరుస ఘటనలు ఎపిలో ఆందోళన కలిగిస్తున్నాయి. మృగాళ్ల కార ణంగా ఆడపిల్లలకు భయం కలుగుతోంది. మరీ ముఖ్యంగా చిన్నారులను కూడా ఈ రాక్షసులు వదిలి పెట్టడం లేదు. ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు మరింత క్షోభకు గురవుతున్నారు. పటిష్ట చట్టం తీసుకుని రావడం నిజంగా అభినందనీయం అనుకున్న వారు కూడా ఇప్పుడు భయపడేలా పరిస్థితులు దాపురించాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు కఠిన శిక్షలు పడేలా చూడాలని సత్వర శిక్షలు అమలు చేయాలని యావత్ దేశం కోరుకుంటున్న వేళ కఠిన చట్టాన్ని తీసుకుని వచ్చి అమలు చేయాల్సిఉంది.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో జోడెడ్లలా సంక్షేమం

- నిర్ణీత గడువు లోపు గ్రామాలలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, మే 24 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ హయాంలో సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లల పాలన సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం కూసుమంచి మండలాల్లో శనివారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా నుండి మన్నెగూడెం వరకు 3.75 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు, పాతర్లపాడు క్రాస్ రోడ్ నుండి రావి చెట్టు తండా రోడ్డు వరకు 27 కోట్ల అంచనా విలువతో రెండు వరుసల రహదారిగా అభివృద్ధి పరుచు పనులు, మహ్మదాపురంలో బోడతండ నుండి సుబ్లేడు, మేడిదపల్లి రోడ్డు నుండి భవాని గుడి వరకు 3.15 కోట్లతో బిటి రోడ్డు, తెట్టెలపాడు గ్రామంలో ఏడు అంతర్గత సిసి రోడ్లు, గోపాలపురం నుండి జల్లేపల్లి వరకు 38 కోట్ల రూపాయిలతో రెండు వరసల రహదారి పనులకు, చిన్న పోచారం నుండి కిష్టాపురం తాళ్ళచెరువు జెడ్పి రోడ్డు వరకు 2.80 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జీళ్ళచెరువు గ్రామంలో సూర్యాపేట- అశ్వరావుపేట రోడ్డు నందు 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి లకు ప్రాధాన్యత నిస్తూ పాలన సాగిస్తుందని అన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా నిరుపేదలకు ఉగాది నుండి సన్న బియ్యం సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ కమిటి అందించిన జాబితా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడా చిన్న పొరపాటు జరగడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తామని అన్నారు. రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ నిరుపేదలకు ఇచ్చిన భరోసా ప్రకారం చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఇచ్చిన ప్రతి మాటను పేదవానికి చేర్చడానికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి అన్నారు. మంత్రి తన పర్యటనలో పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏడిఏ సరిత, తిరుమలాయపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, కూసుమంచి మండల ఇన్ చార్జి తహశీల్దార్ కరుణశ్రీ, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యం

- ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం,మే 24 (నినాదం):** రాష్ట్రం లో ప్రజా ప్రభుత్వం నడుస్తోందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా.. పాలన సాగుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం నేలకొండపల్లిలో తిరుమలాపురం తండా, అజయ్ తండా అర్హులైన లబ్ధిదారులు 14 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. చెరువు మాదారంలో రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల సంచులు అందజేశారు. ఈ సందర్భంగా.. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. రైతులు, మహిళలు, యువజనుల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో 80 శాతం సీసీ రోడ్లు పూర్తయ్యాయని తెలిపారు. గతంలో పదేళ్లు పాలించి కేసీఆర్ లక్ష కోట్ల తో కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టును రూ. 7 వేల కోట్లతో చేపట్టి 20 శాతం మాత్రమే పనులు చేశారని అన్నారు. ప్రజలు ఓట్లేసి గెలిపిస్తేనే చట్ట సభలకు పోతున్నామని.. నిరంతరం వారి పక్షాన పని చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం లో ముఖ్యమంత్రి ని కలవలేని దుర్భర పరిస్థితి ఉండేదని, ఇప్పుడు నిత్యం ప్రజలతో సెక్రటేరియట్ కళకళలాడుతోందని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకువెళ్లామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న మేకల మల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్



**ఖమ్మం,మే 24(నినాదం):** కామేపల్లి మండలం పండి తాపురం గ్రామానికి చెందిన భూక్యా -శంకర్ బద్రి ల కుమార్తె మన్విత, మనోజ్ ( బయ్యారంమండలం మిర్యాల పెంట శివారు సాంబ తండా గ్రామానికి చెందిన మాలోత్ బన్య, అంకి ల కుమారుడు) ల వివాహం కార్యక్రమంలో శనివారం నాడు డిసిసిబి డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. తదనంతరం ఖమ్మం నగర%శీ% ఖానాపురం కు చెందిన బయ్య కోటమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో శనివారం నాడు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ తో పాటు జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరియు వైరా మండలం అష్ట గుర్తి గ్రామానికి చెందిన గుమ్మ హుస్సేన్ గారి తండ్రిగారైన నాగేశ్వరరావు మరణించడంతో వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లోడిగరామయ్య ఉపేంద్రమ్మ, మానుకొండ రవికుమార్ భూలక్ష్మి, లోడిగ కృష్ణకాంత్ ప్రవల్లిక, లోడిగ రాహుల్ కాంత్ అనిత, గుమ్మ సైదులు, గుమ్మ వెంకటేశ్వర్లు, బండారు ప్రభాకర్ భూక్య బాల, పాటిబండ్ల ప్రసాద్ మరియు తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు.

## 50 కేజీల బియ్యం వితరణ



**ఖమ్మం,మే 24(నినాదం):** మరణించిన కుటుంబ సభ్యులకు50 కేజీల బియ్యాన్ని వితరణగా మాజీ ఉపసర్పంచ్, గుత్తా వెంకటేశ్వర్లు శనివారం అందించారు. చిమ్మపూడి గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబ సభ్యులు ను పరామర్శించి తన వంతు సహాయంగా 50 కేజీలు బియ్యాన్ని అందిస్తున్న ఖమ్మం జిల్లా బిజెపి ఉప అధ్యక్షులు, చిమ్మపూడి గ్రామ మాజీ ఉప సర్పంచ్ గుత్తా.వెంకటేశ్వర్లు చిమ్మపూడి గ్రామంలో ఈ మధ్యనే స్వర్గస్తులైన గొర్రె మాధవరావు కుటుంబానికి పరామర్శించి 50 కేజీలు బియ్యాన్ని అందించిన గుత్తావెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డు నెంబర్లు గంగిరెడ్డి.విజయ రెడ్డి . గుండ్ల ముత్తయ్య సచ్చు.వీరబాబు, గొర్రె మాధవరావు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది గుత్తా సేవలును ప్రశంసించిన చిమ్మపూడి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఆకుల అంజయ్యకు ఘన నివాళి



**ఖమ్మం,మే 24(నినాదం):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులు ఆకుల గాంధీ, తోట రామారావు తదితరులతో కలిసి శనివారం ఖమ్మం సారథినగర్ వాస్తవ్యులు స్వర్గీయ ఆకుల అంజయ్య నివాసాన్ని సందర్శించారు.ఆయన ఈనెల 9వతేదీన దివంగతులయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, గాంధీ, రామారావులు స్వర్గీయ అంజయ్య చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించి,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.అంజయ్య సతీమణి భరతమ్మ,కుమారులు శేఖర్,సత్యం, నర్సింహారావులను వారు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## జర్నలిస్టుకు పరామర్శ



**ఖమ్మం మే 24(నినాదం):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఖమ్మం నగరంలోని తన నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆంధ్రజ్యోతి క్రైమ్ రిపోర్టర్ శబరీష్ (రిషి )ని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి బృందం శనివారం పరామర్శించింది. ఖమ్మం లోని వారి స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.. త్వరగా కోలుకోవాలని, ఆహార నియమాలకు చెందిన పలు సూచనలు చేశారు.. పరామర్శించిన వారిలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని తదితరులున్నారు..

## అభివృద్ధి పనులను వర్షాకాలం లోపు పూర్తిచేయాలి





- మైనర్ బ్రిడ్జి, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, మే24(నినాదం):** చేపట్టిన అభివృద్ధి పనులను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామంలో ఎస్సి కాలనీ నందు సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత సిసిరోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, ఎఫ్.డి.ఆర్. నిధులు 99 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కోయచలక కమలాపురం రహదారిపై చేపట్టిన మైనర్ బ్రిడ్జి పున: నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కోటపాడు గ్రామంలో చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్, మైనర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వర్షాకాలం లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో ఉంటున్న పేద ప్రజలకు మొదటి దశలో ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి ఆదేశించారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రానికి కాంపౌండ్ వాల్, కమ్యూనిటీ హాల్ నిర్మాణం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఏ ఏం సి చైర్మన్ మాను కొండ రాధా కిషోర్, నాయకులు ఎండ్లపల్లి సత్యం, చెరుకూరి పూర్ణచంద్రరావు, హనుమంతరావు, కొంటెముక్కల నాగేశ్వరరావు, కాట్రాల రమేష్, బాతుల రమణ సుధాకర్, ఎస్కె హరీఫ్, నెల్లూరు చంద్రయ్య, దీప్లా నాయక్, ఉయ్యూరి వెంకటరమణ, నాగేశ్వరరావు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పిసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**మణుగూరు, మే 24 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పిసిసిఅధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను శనివారం మణుగూరు పట్టణంలో రేణుక చౌదరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల గోపి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాల గోపి కేకులు కట్ చేసి పార్టీ కార్యకర్తలకు అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురజాల గోపి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ కులానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ ను పిసిసి అధ్యక్షులుగా ఎంపిక చేయడం, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీసీ కులాలకు అగ్ర తాంబూలం ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ముందుగానే ప్రకటించడం చాలా హర్షనీయమని ఆయన పేర్కొన్నారు. అలాగే మహేష్ కుమార్ గౌడ్ మంచి రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి, పేదలపాలిటీ ఉదార స్వభావం కలిగిన వ్యక్తిని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ ఆవ భావాలను ఇనుమడింపజేసుకున్న ఆయన పేద మధ్య బడుగు వర్గాల ప్రజలకు పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకుని వెళ్లేందుకు ఆయన కు ఆయనేచాటి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తల మధ్య నేతల మధ్య వచ్చే చిన్న చిన్న సమస్యలను అభిప్రాయ భేదాలను త్వరితగతిన పరిష్కరించుటలో ట్రబుల్ షూటర్ గా పేరు ఉన్న మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో ఆయన సేవ లు అభినందనీయమని అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కులాలకు అతీతంగా పనిచేస్తున్న కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పనిచేసే వ్యక్తి మహేష్ కుమార్ గౌడ్ అని ఆయన సేవలు శిరస్మరణీయంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. అలాగే రానున్న కాలంలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నూరుద్దీన్ ఎండి షరీఫ్ పింగళి మాధవరెడ్డి మహిళా నాయకులైన పుణ్యం సరోజ కోరి శ్యామల రేణుక సౌజన్య రమ్య శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట, మే 24(నినాదం న్యూస్):** మండలంలో అనారోగ్యంతో బాధపడుతూ పలు రకాల హాస్పిటల్లో చికిత్స పొందిన 25 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 9,99,500 విలువైన చెక్కులను గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి ప్రజలకు వైద్య ఖర్చుల నిమ్మితం అత్యవసర సర్జరీలకు ఎల్వోసిలు, ముఖ్యమంత్రి సహాయనిధి రూపంలో కోట్ల రూపాయలు హెచ్చించి ప్రజల ప్రాణాలు కాపాడుతోందని అన్నారు. వేలాది మంది పేద మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయనిధి ద్వారా చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి లాంటి పథకాలు గరిష్టంగా ప్రజలకు ఉపయోగపడాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు మందుల కిట్టు అందజేత



**ఆళ్లపల్లి మే 24 నినాదం న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆళ్లపల్లి లో గ్రాన్యూల్ అనే స్వచ్ఛంద సంస్థ వారు అక్షయపాత్ర కార్యక్రమం ద్వారా పంపించిన న్యూట్రిషనల్ కిట్లను స్థానిక వైద్యాధికారి సంఘమిత్ర 15 మంది క్షయ వ్యాధి కి మందులు వాడుతున్న రోగులకు కిట్టు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం అనగా మాంసాహారం,చికెన్ చేపలు గుడ్లు పన్నీరు పాలు మరియు పాల పదార్థాలు చిక్కుడు జాతి ఉత్పత్తులు డ్రై ఫ్రూట్స్ మొదలగునవి అధికంగా తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి ద్వారా క్షీణించిన ఊపిరితిత్తుల కణజాలం త్వరగా అభివృద్ధి చెంది వ్యాధిగ్రస్తుడు చాలా త్వరగా కోలుకుంటాడని మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ జిల్లా కావడం వల్ల పేదరికం ఎక్కువ కాబట్టి ఈ సమస్యను గుర్తించిన గ్రాన్యూల్ స్వచ్ఛంద సంస్థ వారు పెద్ద మనసుతో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషనల్ కిట్లు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని వీరిలాగే సమాజంలోని పారిశ్రామికవేత్తలుధనవంతులు స్వచ్ఛంద సంస్థలు కూడా క్షయ వ్యాధిగ్రస్తులకు తమ వంతు సహాయంగా మంచి పోషకాహారం స్వచ్ఛందంగా అందజేసి క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవడానికి సహకరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్న 2025 సంవత్సరం కల్లా క్షయ వ్యాధి అంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డివిజన్ క్షయ యూనిట్ అధికారి శంకర్, క్షయ నోడల్ పర్సన్ మంకిడి నరేష్, ఫార్మసీ ఆఫీసర్ బి. మురళీమోహన్ ల్యాబ్ టెక్నీషియన్ బి. పార్వతి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బస్తీ పర్యటనలో ఎమ్మెల్యే శ్రీగణేష్



**మేడ్చల్ మల్కాజిగిరి, మే24,(నినాదం న్యూస్):** కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన పాదయాత్రలో భాగంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం వార్డు 2 రసూల్ పురా లోని మజీద్ లేన్, గన్ బజార్ హట్స్, మిలాద్ గల్లీ, అంబేద్కర్ నగర్ మరియు శ్రీలంక బస్తీ లలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. బస్తీలలో ముఖ్యంగా నీటి సమస్య, సిసి రోడ్లు, విద్యుత్ స్తంభాలు డ్రైనేజీ సమస్య గురించి స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. డ్రైనేజీల నిర్మాణం లాంటి సమస్యలను కూడా వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే తమ ఇంటి వద్దకే వచ్చి తమ సమస్యలు తెలుసుకోవడం పట్ల బస్తీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి మహేష్ కుమార్ గౌడ్ కృషి

- ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, మే 24 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూనే పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న కృషిని విజయవంతం చేస్తూ పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల పైన ఉందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఘనంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీ నాయకుడిగా ఎంతో ఎత్తుకు ఎదిగి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు కృషి చేస్తూనే అన్ని వర్గాలను సమానంగా చూస్తున్న నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, డిసిపల్లి అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, రూరల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉమ్మాజీ నరేష్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ మండలాలఅధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీకి వినతిపత్రం అందజేత



**ఖమ్మం, మే24(నినాదం):** ఖమ్మంలోని ఎం.పీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయం నందు ఖమ్మం నగరం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం నాడు ఖమ్మం ఎం.పీ రామ సహాయం రఘురాం రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్ నాయి,గుండ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఇతర రాష్ట్రాలలో నాయి బ్రాహ్మణులు ఎస్సీ జాబితాలో ఉన్నారని దానిని గుర్తించి తెలంగాణ రాష్ట్రంలో కూడా నాయి బ్రాహ్మణులను ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలలో నాయి బ్రాహ్మణులకు రావాల్సిన వాటాను మాకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. నాయి బ్రాహ్మణులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అదేవిధంగా నాయి బ్రాహ్మణులను ఆదుకునేందుకు చొరవ తీసుకోవాలని అదేవిధంగా కార్పొరేటర్ సెలూన్స్ను నివారించాలని అదేవిధంగా నాయి బ్రాహ్మణులు నిర్వహిస్తున్న సెలూనులకు ప్రాధాన్యత కల్పించాలని రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పడాలని ఈ సందర్భంగా ఎం.పీ ని కోరారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాలో మంచినీరు అందించిన లయన్స్ క్లబ్బులు



**వైరా,మే 24 (నినాదం న్యూస్):** వైరా జూనియర్ కళాశాలలో స్థానిక శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ వైరా సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళాకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు అధికారులకు మంచినీటి బాటిల్స్ మంచినీటిని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ 5వేలకు మందికి సరిపోను మంచినీరు అందించడం మంచి సేవా కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్బులను కొనియాడారు అనంతరం ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ క్లబ్బుల సభ్యులు మంచినీటి కోసం ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రారంభించి బాటిల్స్ ను జాబ్ మేళాకు వచ్చిన వారికి అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర హస్త కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, వైరా సొసైటీ అధ్యక్షులు బోర్ర రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు, జోన్ చైర్మన్ ఎలెక్ట్ చింతోజు నాగేశ్వరరావు, వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ, క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులు గంగవరపు కిషన్, వైరా క్లబ్ సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు, ఏపూరి రాజారావు, గజ్జల కృష్ణమూర్తి, పులి కృష్ణార్జునరావ్, గద్వాల రవీందర్ తదితరులు మంచినీటిని అందించారు.

# వైద్యులు అంకిత భావంతో పనిచేయాలి

- తీరు మారకుంటే బదిలీపై వెళ్ళండి
- ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు గార్చితే సహించేది లేదు
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని
- ఎమ్మెల్సీతో కలిసి ఎంజీఎం సందర్శన
- అన్ని విభాగలు పరిశీలన
- వైద్యులు, అధికారుల తీరు పై అసహనం



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** వైద్యం కోసం ఆసుపత్రి కి వస్తున్న వారికి సేవలు అందించడం లో వైద్యులు అంకిత భావంతో పని చేయాలని, లేని పక్షంలో బదిలీ పై వెళ్లాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంను నీరు గార్చినట్లయితే సాహించేది లేదని స్పష్టం చేశారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ని శనివారం ఆయన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డిలతో కలిసి సందర్శించి అన్ని విభాగాలను తనిఖీ చేశారు. అందులో భాగంగా ముందుగా అత్యవసర విభాగానికి చేరుకుని అందుతున్న సేవలపై రోగుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ క్రమంలో నే ఎంజీఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి యంత్ర పరికరాలను, రికార్డులను పరిశీలించి, నిర్వహణపై అసహనం వ్యక్తం చేశారు. విధులకు హాజరు కాని వైద్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంజీఎం సిబ్బంది ఫోన్లు చేసి ప్రజాప్రతినిధులు వచ్చారన్న విషయం చెబితేకాని వైద్యులు. విధులకు హాజరు కారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ విధుల పట్ల అంకితభావం లేని వైద్యులు బదిలీ చేసకొనిగాని, సెలవు పెట్టిగాని వెళ్ళిపోవచ్చునని హెచ్చరించారు. బాధ్యత వహించే అధికారులను, వైద్యులను తీసుకువస్తామని వైద్యాధికారులకు తేల్చిచెప్పారు. డైట్ తయారీ కిచెన్ను, మేల్ మెడికల్, ఫీమేల్ మెడికల్ వార్డులను, ఫార్మసీ విభాగాన్ని, రేడియా లజీ, పీడియాట్రిక్ విభాగాలను సందర్శించారు. పీడియాట్రిక్ విభాగంలో చికిత్స పొందుతున్న చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి వైద్యసేవలపై ఆరా తీశారు. హాస్పిటల్ ఆవరణలో సానిటేషన్ నిర్వహణపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యవేక్షణ లోపాల కారణంగా ఎంజీఎంలో వైద్య సేవలు కుంటుపడు తున్నాయని అన్నారు. అంతేకాకుండా జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడు తూ విధులకు హాజరుకాని వైద్యులతో పాటుగా సానిటే షన్ కాంట్రాక్టు సంస్థపై చర్యలు తీసుకో వాలని సూచించారు. ప్రజలకు నమ్మకాన్ని పెంచా ల్సిన ఎంజీఎం వైద్యాధికారుల తీరు సరిగాలేదని అన్నా రు. ఇకపై ప్రతి వారానికి రెండు సార్లు ఎంజీఎం సందర్శిస్తానని, వైద్యసేవల్లో మార్పులు కనిపించ నట్లయితే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళడం జరుగుతుందని హెచ్చరిం చారు. ఈ సందర్భంలో అయన వెంట ఎంజీఎం ఆసుపత్రి వైద్యాధికారులు, విభాగాధిపతులు, ఉద్యోగులు ఉన్నారు.



## ఆపరేషన్ కగారు పేరుతో నక్సలైట్ల ఊచకోత



**పాలకీడు మం మే 25( నినాదం న్యూస్ ప్రతినిధి) :** అడవుల్లోని ఖనిజాలను దోచుకోవడం కోసం నక్సలైట్లను కేంద్ర ప్రభుత్వం చంపుతుంది అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు ఈరోజు పాలకీడు మండల కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతోటి అడవుల్లో ఉన్న నక్సలైట్లను ఈ కేంద్ర ప్రభుత్వం బలగాల తోటి ఊచకోత కోస్తున్నారు అని మండిపడ్డారు ఈ దేశం పుట్టిన దగ్గర నుండి కూడా నక్సలైట్లు అడవుల్లో ఉన్నారు కానీ గత ప్రభుత్వాలు ఏవి కూడా నక్సలైట్లపై ఇలా యుద్ధం చేస్తూ చంపలేదు కానీ ఈ బీజేపీ ప్రభుత్వం నక్సలైట్లైన చంపడమే వాళ్ళ పనిగా పెట్టుకోవడం చాలా దుర్మార్గం అసలు నక్సలైట్లను ఎందుకు చంపుతున్నారు అనే ప్రశ్న ఈరోజు ఈ దేశ ప్రజలలో మొదలైంది అడవుల్లో ఉన్న ఖనిజ సంపదను అడవి సంపదను ఈ కార్పొరేట్ శక్తులకు ఆదాని అంబానీలకు కట్టబెట్టడానికి అడవుల్లోని నక్సలైట్లను ఈ కేంద్ర ప్రభుత్వం చంపుతుంది అని అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ ఆపరేషన్ కగార్ ను తక్షణమే ఆపేసి కేంద్ర బలగాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో మంద నాగయ్య కోటయ్య వీరబాబు మురళి కరుణాకర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలలు ప్రారంభం నాటికి పాఠ్యపుస్తకాలు అందించాలి

- పెండింగ్‌లో ఉన్న సప్లమెంటరీ మంజూరు చేయాలి
- డీఈవో అశోక్‌కు యూటీఎఫ్ కోదాడ డివిజన్ వినతిపత్రం



**కోదాడ,మే 24(నినాదం న్యూస్):** పాఠశాలలో ప్రారంభమయ్యే తేదీ జూన్ 12 నాటికి పాఠ్యపుస్తకాలు, ఉచిత దుస్తులు, నోటు పుస్తకాలు పాఠశాలలకు చేర్చాలని టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. శనివారం కోదాడ కట్టా సాయి భవాని మెమోరియల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో మండల స్థాయి ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ శిభిరం సంరక్షణ నిమిత్తం హాజరైన డీఈవో అశోక్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. పాఠ్య పుస్తకాలు ఆలస్యం కావడం మూలంగా విద్యార్థుల చదువుకుంటూ పడుతుందని అధికారులు జాప్యం చేయకుండా సర్పంచ్ చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణలో భాగంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సూర్యాపేట జిల్లాలో మే 25 నుండి 30 వరకు జరిగే బడిబాట ప్రచార జాత కు సమాజంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ కోదాడ డివిజన్ కార్యదర్శి నాగేశ్వరరావు నడిగూడెం మండల ప్రధాన కార్యదర్శి తోడేటి బాబు, చింతలపాలెం మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ బ్రహ్మయ్య సీనియర్ నాయకులు సనత్ కుమార్, శ్రీనివాస్ రావు, ఓంకార్, ఎం శ్రీనివాసరావు, ఉపేందర్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపాలన అధికారి పరీక్షలకు ఏర్పట్లు పూర్తి



**కోదాడ,మే 24(నినాదం న్యూస్):** గ్రామపాలన అధికారి పరీక్షను సజావుగా నిర్వహిం చేందుకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ అదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగే గ్రామపాలన అధికారి పరీక్ష లకు సూర్యాపేట జిల్లాలో 193 మంది అభ్యర్థులు హాజరవుతారని సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ గర్ల్స్ కాలేజీలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. రెవెన్యూ డివిజనల్ నోడల్ అధికారిగా ఈ పరీక్షలను నిర్వహి స్తారని తెలిపారు. పరీక్షాకేంద్రాలకు సెల్ ఫోన్లు, చేతిగడియారాలను అనుమతి లేదు అన్నారు .అభ్యర్డులు పరీక్షకి వచ్చేటప్పుడు 2 పాస్ ఫొటోలు, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ను తీసుకొని రావాలని సూచించారు.పరీక్ష కేంద్రం గేటు ఉదయం 10గంటలకు మూసివేయడం జరుగుతుందని, గేటు మూసివేసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించ వద్దని పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కలెక్టర్ కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బియన్ యస్ యస్ సెక్షన్ అమలుచేసి పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

## తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 24 (నినాదం న్యూస్) :** పట్టణంలో మైనర్ డ్రైవింగ్ రాంగ్ రూట్ , ట్రిపుల్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వాహనదారుల తల్లిదండ్రులకు శనివారం పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ రాజశేఖర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వాహన యజమాని, తల్లిదండ్రులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.మోటార్ వాహనాలు చట్ట ప్రకారం 25వేల రూపాయల జరిమానా జైలు శిక్ష 25 సంవత్సరాల వయసు వరకు డ్రైవింగ్ లైసెన్సు రద్దు ఉంటుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వారం రోజుల తనిఖీలో 64 వాహనాలు పట్టుకున్నామని మొదటిసారిగా కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేస్తున్నామని మరో మారు మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పోలీసులకు పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు .రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించడం లో పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సాయిరాం, ప్రవీణ్ కుమార్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కోదాడ వాసికి డాక్టరేట్

- డాక్టరేట్ ప్రకటించిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యాలయం
- మమతను ప్రత్యేకంగా అభినందించిన పట్టణ వాసులు



**కోదాడ,మే 24(నినాదం న్యూస్):** కోదాడ పట్టణానికి చెందిన చింతల పాటి మమత నాగేంద్రంకు ఉస్మానియా యూనివర్శిటీ విశ్వవిద్యాలయం డాక్టర్ ప్రకటించింది. ఉస్మానియా యూనివర్శిటీ బిజినెస్ మేనేజిమెంట్ విభాగంలో "కోవిడ్ మహమ్మారికి ముందు తరువాత ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగుల నిలుపుదల వ్యూహాలపై తులనాత్మక అధ్యయనం" అనే పరిశోధన అంశంపై ప్రొఫెసర్ వి. శేఖర్ పర్యవేక్షణలో చింతల పాటి మమత పిహెచ్డి పూర్తి చేయడంతో ఈ డాక్టరేట్ వరించింది. మమతకు డాక్టరేట్ వరించడంతో పట్టణానికి చెందిన మమత నాగేంద్రం, తల్లిదండ్రులు శ్రీరాములు- నాగమణి వారి కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు పట్టణవాసులు సైతం అభినందించారు.

## వైట్ టీషర్ట్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న రాకేష్



**చింతపల్లి, మే 24 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులోని కీసర బాలవికాస కేంద్రంలో నిర్వహించిన 3రోజుల వైట్ టీ షర్ట్ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రాకేష్ శిక్షణ పొందాడు. ఈ నేపథ్యంలో శిక్షణ పొందిన రాకేష్ జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చీబ్, రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ల చేతుల మీదుగా సర్టిఫికెట్ తీసుకోవడం జరిగింది. వారితో పాటు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ సయ్యద్ ఖలీద్ , జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రావణ్ రావు , జాతీయ యువజన కాంగ్రెస్ నాయకులు మనీష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## మ్యాంటా క్రిప్టో కరెన్సీ పేరుతో ఘరానా మోసం..!

**కోదాడ,మే 24(నినాదం న్యూస్):** మ్యాంటా క్రిప్టో కరెన్సీ పేరుతో ఘరానా మోసం చేశాడు ఓ వ్యక్తి.పెట్టుబడుల పేరుతో లక్షల్లో దండుకొని అమాయక ప్రజలను మోసం చేస్తు, ఆన్లైన్లో డబ్బులు పెట్టి కాయిన్స్ కొనండి 10 రెట్లు మీకు డబ్బులు వస్తాయని హామీ ఇచ్చి,చివరకు మ్యాంటా కాయిన్స్ రెట్టింగ్ పడిపోయిందని సులువుగా సమాధానం ఇచ్చి నట్టేట ముంచాడు.దీంతో ఆ వ్యక్తికి లక్షల్లో కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో బాధితులు లబోది బోమంటున్నారు. వివరాల్లోకి వెళితే.. సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి 10 సంవత్సరాల నుండి ఆన్లైన్లో క్రిప్టో వ్యాపారం చేస్తున్నానని నమ్మ పలికించాడు. నా వద్ద మా బాబాయ్ వద్ద 11 బిట్ కాయిన్స్ ఉన్నాయని,ఆన్లైన్లో మీరు కూడా కాయిన్స్ తీసుకుంటే 10రెట్లు లాభాలు ఉంటాయని ఆశ పెట్టి ఒక్కొక్క వ్యక్తి నుండి 2లక్షల నుంచి 4లక్షల వరకు దండుకొని ముఖం చాటేశారు. బాధితులు ఇదేందని అడగగా ఆన్లైన్లో మ్యాంటా కాయిన్స్ రేటింగ్ పడిపోయిందని సులువుగా సమాధానం చెప్పి తప్పించుకున్నాడు. దీంతో బాధితులు ఎవరికి చెప్పుకోలేక తమలో తాము మోసపోయాం అనుకుంటూ ఆవేదన చెందుతున్నారు. ఇలాంటి ఘరానా మోసాలు చేస్తున్న వారికి చట్టప రమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు. ఇందులో మోస పోయిన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడి డిప్రెషన్ లోకి వెళ్లిపోయాడని సమాచారం.

## విద్యుత్ షాక్‌తో రెండు ఎద్దులు మృతి



**మంగపేట, మే24 (నినా దం న్యూస్) :** విద్యుత్ షాక్ తో మండ లంలోని పూరేడుపల్లికి చెందిన సాధు రామకృష్ణకు చెందిన ఒక ఎద్దు, సిరి కొండ మల్లయ్యకు చెందిన ఒక ఎద్దు మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. ఇందుకు సంబందించి బాధితులు సాధు రామకృష్ణ, సిరికొండ మల్లయ్య తెలిపిన ప్రకారం విరాలు ఇలా ఉన్నాయి. సాధు రామకృష్ణకు చెందిన ఒక ఎద్దు, సిరికొండ మల్లయ్యకు చెందిన ఒక ఎద్దు శనివారం ఉదయం మేత కోసం వెళ్లి మేత మేస్తున్న క్రమంలో విద్యుత్ స్థంభం తీగ తెగి కింద పడి ఉండటంతో ఆ తీగకు తగిలిన రెండు ఎద్దులు అక్కడికి అక్కడే మృతి చెందాయి. మృతి చెందిన ఒక్కో ఎద్దు విలువ 75 వేల రూపాయలు ఉంటుందని , నిరుపేద కుటుంబానికి చెందిన తమను ప్రభుత్వం, విద్యుత్ శాఖ ఆఫీసర్లు ఆదుకోవాలని సాధు రామకృష్ణ, సిరికొండ మల్లయ్య కోరుతున్నారు.

## ఫలితాలు సాధించిన రోజే నమ్మకం ఏర్పడుతుంది

- జిల్లా విద్యాధికారి రాజేందర్



**మహాదేవపూర్ మే 24, ( నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు సాధించిన రోజే ప్రభుత్వ పాఠశాలలపై ఉపాధ్యాయులపై నమ్మకం ఏర్పడుతుందని భూపాలపల్లి జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలోపాఠశాల విద్యాశాఖ, రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న మౌలిక భాష గణిత సామర్థ్యాల సాధన కోర్స్ డైరెక్టర్ మరియు మండల విద్యాధికారి బాల్నే ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో బోధిస్తున్న ప్రధానోపాధ్యాయులకు సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు రోజులపాటు శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు వ్యయ ప్రయాసల కోర్చి అయిన నేర్పించి మంచి ఫలితాలు తీసుకువచ్చిన రోజే ప్రభుత్వ పాఠశాలలు ఉపాధ్యాయులపై నమ్మకం ఏర్పడుతుందని ప్రభుత్వ పాఠశాలను పది కాలాలపాటు నిలబడే సామర్థ్యాన్ని తెచ్చుకుంటాయని ఆయన వివరించారు. అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాగిత లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ ఐదు రోజులు శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న బోధన పరమైన మెలకువలను మన పాఠశాలల్లో కచ్చితంగా ఉపయోగించినట్లయితే విద్యార్థులు అభ్యాసనా సామర్థ్యాలు మెరుగుపడి ఫలమంతమైన అభ్యాసన ఫలితాలు వెలువడతాయని తెలిపారు. ఎంఈఓ బాల్నే ప్రకాష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వృత్తి బోధనపరమైన నైపుణ్యాలను మెరుగుపరచుకొని విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడతారని ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మండల రిసోర్స్ పర్సన్స్ గా బాధ్యతలు నిర్వర్తించిన నవీన, స్పందన, మనోజ్, సాంబయ్య, అర్జున్, సదయ్య, కుమారస్వామి, రాంబాబు శాలువాల తో సత్కరించి సన్మానించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు తిరుపతి,కళ్యాణి,శంకర్, శ్రీను, రాజ్ కుమార్, సునీత, కోటేష్, మొండయ్య, ఎర్రయ్య, పద్మ, శ్యామ్, స్రవంతి, రమేష్, రాము తో పాటు పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు



**మహాదేవపూర్ మే 24, ( నినాదం న్యూస్) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలంలోని బూర్గు గూడెం గ్రామంలో జరిగిన వివాహ మహోత్సవంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ దంపతులుపాల్గొన్నారు. తమ్ముడు మాజీ సర్పంచ్ మడే సుక్కమ్మ కుమారుడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సత్యనారాయణ వివాహానికి ఒకరోజు ముందు నుండే వివాహ వేడుకల్లో వారు పాల్గొనడం గమనార్హం. ఛత్తీస్గఢ్ బార్డర్ అయిన అటవీ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే దంపతులు ఆ గ్రామంలో బస చేసి గిరిజన సాంప్రదాయ పద్ధతిలో జరిగిన ఈ వివాహంలో కార్యక్రమాలలో ఆనందంగా పాలుపంచుకొని వారి బంధువులతో మమేకమై వివాహ వేడుకల్లో పాల్గొనడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మహాదేవపూర్ పలిమెల మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, జవ్వాజి తిరుపతి, మంథని డివిజన్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, అలీమ్ ఖాన్, పెండ్యాల మనోహర్, ఆన్కారి ప్రకాష్, తడకల రమేష్, పోల్సాని వంశి వర్ధన్ రావు తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దాటవేసే ధోరణి

- టిజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మోహన్ రావు




**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దాటవేసే ధోరణిని కొనసాగిస్తుందని టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావు అన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా యూనిట్ కార్యవర్గం జిల్లా అధ్యక్షుడు డి. మురళీధర్ రెడ్డి అధ్యక్షతన ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించేందుకు శనివారం హనుమకొండ ఐ డి ఓ సి లోని టిజివో భవన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జగన్మోహన్ రావు మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు ఉద్యోగుల జాక్ ఇంతకాలం వేచి చూసింది అన్నారు. ప్రభుత్వం నుంచి సానుకూల ప్రకటన వస్తుందనే ఆశాభావంతో ఉద్యోగులు వేచి చూస్తున్నాని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం ఇదే వైఖరిని కొనసాగిస్తే ఉద్యోగులందరూ జాక్ తీసుకునే ఆందోళన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమావేశంలో సభ పలు తీర్మానాలను ఆమోదించింది. ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ వి. ప్రవీణ్ కుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాం రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ కుమార్, సెంట్రల్ అసోసియేషన్ కార్యదర్శి కిరణ్ కుమార్ గౌడ్, కోల రాజేష్ కుమార్, ఆస్నాల శ్రీనివాస్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు అన్వర్ హుస్సేన్, మాధవి, వెంకటేశ్వర్ రావు, మాధవరెడ్డి, రఘుపతి రెడ్డి,డాక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యా మండలి ఏకపక్ష ధోరణి విడనాడాలి

- డాక్టర్ కే.అరుణ ప్రియ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 24 (నినాదం న్యూస్) :** యు జి సి నిబంధనల పేరుతో ఉన్నత విద్యా మండలి భాషల పట్ల చూపిస్తున్న ఏకపక్ష ధోరణిని విడనాడాలని తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ కె. అరుణ ప్రియ అన్నారు. శనివారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో తెలుగు అధ్యాపకుల సమావేశాన్ని నిర్వహించారు .ఈ సమా వేశానికి తెలుగు శాఖ అధ్యక్షులుగా ఆమె వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులకు 20 క్రెడిట్ ఉండగా యుజిసి 12 క్రెడిట్లకు తగ్గించడం సరికాదని అన్నారు. అంతేకాకుండా వివిధ కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో పీజీ అడ్మిషన్ పొందుటకు ఉపాధ్యాయుల అర్హత సాధించుటకు ఆటంకంగా మారుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆర్ట్స్ కళాశాల డీన్ ప్రొఫెసర్ అంజిరెడ్డి మాట్లాడుతూ భాషల స్థాయిని తగ్గించడం వల్ల విద్యార్థులలో భావవ్యక్తీకరణ నైపుణ్యం తగ్గిపోతుందని తెలిపారు. విద్యార్థులు ప్రతిభ ఉన్న భావవ్యక్తీకరణ సామర్థ్యం లేకపోతే వృధా అవుతుందని అన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పాఠ్యప్రణాళిక సంఘం సభ్యులు డాక్టర్ కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్థానిక భాషలకు ప్రాధాన్యత ఇస్తూ సాంకేతిక విద్యను సైతం మాతృభాషలోనే బోధించాలనే నిబంధన తీసుకొస్తున్న తరుణంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి భాషల ప్రాధాన్యతను తగ్గించడం సరికాదని దుయ్యబట్టారు. పాలకులకు భాషల పట్ల చిత్తశుద్ధి లేకపోవడంతో ఇటువంటి అనర్థాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఉన్నత విద్యా మండలి తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే తెలుగు భాష ఉపాధ్యాయులు ఉద్యమ బాట పట్టవలసి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎం ఆనంద్ తెలుగు సీనియర్ అధ్యాపకుడు, శాస్త్రి ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# సమస్య రహిత కాలనీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

• పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేసారు. శనివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టీఎన్జీవో కాలనీ, నల్లగండ్ల హుడా కాలనీలలో రూ. 6 కోట్ల 74 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు, మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, తెలంగాణ శాసన మండలి తొలి చైర్మన్ స్వామి గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులకు, మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు ఈ రోజు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు. టీఎన్జీవో కాలనీ, నల్లగండ్ల హుడా కాలనీలలో గల ఎన్నో ఏండ్ల సమస్య నేటితో తిరునని, నిత్యం పొంగుతుండటం వలన కాలనీ వాసులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ రోజు యూజీడీ పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీమ్ నరేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, అన్నివేళలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. శనివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శిల్ప వ్యాలీ, మాధవ హిల్స్ కాలనీలలో రూ. 1 కోటి 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, గంగాధర్ రెడ్డి, జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని అన్నారు. పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని



తెలిపారు. ఈ రోజు శిల్ప వ్యాలీ, మాధవ హిల్స్ కాలనీలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. యూజీడీ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అన్నారు. . పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీమ్ నరేందర్ రెడ్డి, మేనేజర్ సందీప్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

• కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్
• కళ్యాణలక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ



**మేడ్చల్ మల్కాజిగిరి,మే24,(నినాదం న్యూస్):** కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధి లో కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకం లబ్దిదారులకు శనివారం చెక్కులు పంపిణి నిర్వహించారు. 42 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ చేతుల మీదుగా పికెట్ లోని వారి క్యాంపు కార్యాలయంలో చెక్కులను పంపిణి చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదవాళ్లందరికి అందుతాయని, ఆర్దికంగా కొన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాల విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 గ్యాస్ సిలిండర్, మహిళలను కోటీశ్వరులను చేసే పథకాలు ఇలా మహిళా సాధికారిత దిశగా ప్రభుత్వం పనిచేస్తుంది ఎమ్మెల్యే అన్నారు. ప్రజల ఆశీర్వాదం రాష్ట్ర ప్రభుత్వం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉండాలని, అప్పుడే ప్రజలకు సేవ చేయడానికి మరింత శక్తి వస్తుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్దిదారులు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ కు ధన్యవాదాలు తెలియచేశారు.

## వెంకటేశ్వర స్వామికి 108 సువర్ణ పుష్పాలు అందజేత



**అల్వాల్, మే 24 (నినాదం న్యూస్):** బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి 108 సువర్ణ పుష్పాలు బంగారపు పూతతో చేసిన మరియు వెండి పద్మం నో అందజేసిన గూడాల బాలకృష్ణ వారి కుటుంబ సభ్యులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి వెంకటేశ్వర ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజా గోపాల్ సైచర్ కు అందజేశారు. తదనంతరం అన్న ప్రసాద వితరణ గా వించారు

## నాలా పూడిక తీత పనులు పటిష్టంగా చేపట్టాలి

• కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, మే 24 (నినాదం న్యూస్):** డివిజన్‌లో నాలా పూడిక తీత పనులను పటిష్టంగా చేపట్టాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపఇబ్బందులుల్వాల్ సర్కిల్ అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి ఇన్ తెలంగాణకి సూచించారు. ఇట్టి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యము తగదని ఇట్టి పనులు పనులు వేగవంతం చేయాలని అన్నారు.ఆల్వాల్ డివిజన్ ఆదర్శనగర్. ఇందిరానగర్. లో పూడికతీత పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని నాల పూడికతీత పనులను పటిష్టం చేయాలని అధికార యంత్రాంగానికి సూచించారు. ప్రధానంగా వరద నీరు ప్రవాహం రోడ్లపై ప్రవహించని రాదని అదేవిధంగా లోకట్టు ప్రాంతాలలో ముంపు సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సర్కిల్ ఇంజనీరింగ్ యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోఏఈ వరుణ్ దేవ్ కాలనీవాసులు గోపాల్ కృష్ణ, గోపి రమణ భాస్కరన్ ,మురుగయ్య, అభిషేక్, గీత, స్థానిక నాయకులు యాదగిరి గౌడ్ ప్రేమ్ కుమార్, సాజిద్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ



**కుత్బుల్లాపూర్, మే 24 (నినాదం న్యూస్) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు కుటుంభ సభ్యులు, పార్టీ ముఖ్య నేతలు, అభిమానులు, ఆత్మీయుల మధ్య ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ చేతుల మీదుగా శ్రీ కృష్ణ నగర్ ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ సొసైటీ,సాయి సహకార్ అనాథ ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవిస్తూ మరిన్ని ఉన్నత పదవులు పొందుతూ ప్రజాసేవలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భగవంతున్ని కోరుకున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చెయ్యాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి మరింత బలం చేకూరిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్,బాలప్ప,నర్సింహా రావు ఎటిఎం,డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి సాయి గౌడ్, పూర్ణచందర్, మురళి,వీరబాబు,బుచ్చి రెడ్డి,మోటే శ్రీనివాస్,షాకీర్, గోపాల్, గుమస్తా మధు, జంగిర్, రిజ్వన్ గార్లతో పాటు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

• లబ్ధిదారులకు ఎల్ఓసీ చెక్కులు అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, మే 24 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలువురు పేదలకు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్తోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు. అందుకు పొలం హనుమంత రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ( ఎల్ ఓ సి ) ని మంజూరు చేయించారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాసులు బోదాస్ గట్టయ్య- 60,000/-, ప్రగతి నగర్ వాసులు పోసాని సీత కళ్యాణికి 60,000/-లు, 132 డివిజన్ కుత్బుల్లాపూర్ వాసులు నార్లకంటి కృష్ణకు -60,000/-లు, చింతల్ వాసులు దార శాంతి స్వరూప్ కు -60,000/- లు, 132 డివిజన్ జీడిమెట్ల వాసులు ఇందుర్తి రఘుపతి రావు -60,000/-లు, కుత్బుల్లాపూర్ వాసులు కావడి భాగ్యలక్ష్మి కి -47,500/-, 129 డివిజన్ సూరారం వాసులు కె .సాయమ్మ కు 60,000/-ల చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్ఓసి మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనలో..
# అధికారుల నిర్లక్ష్యం తగదు

• ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన నిజాంపేట్ కార్పొరేషన్ లోని వివిధ డివిజన్ల లో అభివృద్ధి పనుల పురోగతి పై వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పలు డివిజన్ల లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఇప్పటికే పలుమార్లు ప్రత్యేకంగా క్షేత్రస్థాయిలో పర్యటించామన్నారు. ఆయా కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చేపట్టి అభివృద్ధి పనులను పూర్తిచేయాలని, మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే హితో పలికారు. ఈ సమావేశంలో నిజాంపేట్ కార్పొరేషన్ కమీషనర్ సాబేర్ అలీ, డిప్యూటీ ఎమ్మార్వో, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖ, విద్యాశాఖ లతో పాటు వివిధ శాఖల అధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నాచారం, మే 24 (నినాదం న్యూస్) :** మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ లోని భక్షిగూడ మరియు కృష్ణనగర్ కాలనీలలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తీ స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకి మరియు డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం సతీష్, కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, బాలయ్య గౌడ్, చారి, అంజయ్య గౌడ్, నవీన్ గౌడ్, అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ నాయక్, రత్నమాల, ఎల్లప్ప, మరియు బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, నిసార్ అహ్మద్ గోరి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాప్రమాణాల పెంపునకై కలిసికట్టుగా పనిచేయాలి

• ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న "వృత్యంతర శిక్షణ" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుకై అవసరమైన అన్ని వసతులను సద్వినియోగం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు అవసరమైన విషయ పరిజ్ఞానంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థుల్లో పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులుగా మేము, విద్యార్థుల తల్లిదండ్రులు సమిష్టిగా సమన్వయంతో కలిసికట్టుగా పని చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మండల విద్యాధికారి కృష్ణ, మండల్ రిసోర్స్ పర్సన్ రమేష్, ఉపాధ్యాయ ఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

• పరమేశ్వర్ రెడ్డి



**నాచారం, మే 24 ( నినాదం న్యూస్) :** మల్లాపూర్ డివిజన్ కు చెందిన ఎండి.మిస్బా అనారోగ్య సమస్యతో బసవతారకం ఆసుపత్రిలో చికిత్స చేపించాలని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ఓసి ?500000/-(ఐదు లక్షలు)రూపాయలు మంజూరు చేయించి పత్రాన్ని కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ చేసిన విధ్వంసాన్ని గాడిలో పెడుతున్న సీఎం

• జెఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్



**జవహర్‌నగర్, మే 24 (నినాదం న్యూస్):** బి ఆర్ఎస్ పార్టీలో లుకలుకలు మొదలయ్యాయని తాజాగా ఎమ్మెల్సీ కవిత లేఖతోనే బండారం మొత్తం బయటపడిందని కవిత లేఖ బహిరంగం కావడం జీర్ణించుకోలేక కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని ఖబర్దార్ కేటీఆర్ అంటూ నీ భాషను మార్చుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోనవలసి వస్తుందని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే మోడల్ గా తీర్చిదిద్దుతున్న సీఎం రేవంత్ రెడ్డి పై అక్కసుతో మీడియాలో అహంకార పూరితమైన వ్యాఖ్యలను నిరసిస్తూ ఈ మేరకు శనివారం జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. బి ఆర్ఎస్ పాలనను ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్ ప్రజాపాలనకు అధికారాన్ని కట్టబెట్టారని నష్టాలను పూడ్చుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను గాడిలో పెట్టడం ఇష్టం లేక కేటీఆర్ నోటి దురుసు మాటలు మాట్లాడడం తగదన్నారు. కవిత చేసిన వ్యాఖ్యలను పక్కనపెట్టి కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీపై అసంబద్ధ మాటలు మాట్లాడుతున్నాడని మీ పార్టీని చెక్కబెట్టుకోలేక ఇతరులపై బురద జల్లడం మానుకోవాలని పేర్కొన్నారు. కేటీఆర్ కు దమ్ముంటే కవిత చేసిన ఆరోపణలపై స్పందించాలని సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.

## రజక సంఘం మేడ్చల్ జిల్లా యూత్ అధ్యక్షుడిగా జవహర్‌నగర్ వాసి



**జవహర్‌నగర్, మే 24 (నినాదం న్యూస్):** రజక రిజర్వేషన్ సమితి మేడ్చల్ జిల్లా యూత్ అధ్యక్షులుగా పొలాస సాయికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ రజక కమ్యూనిటీ హాల్లో శనివారం జిల్లా అధ్యక్షుడు చాగంటి వెంకటేష్ ఆధ్వర్యంలో రజక రిజర్వేషన్ సమితి యూత్ అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక, ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మణ్ రజక హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ రజకులు చదువుతోపాటు రాజకీయంగా రాణించాలని అన్నారు. రజక రిజర్వేషన్ కోసం సంఘటితంగా ఏకమై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రజక రిజర్వేషన్ సమితి మేడ్చల్ జిల్లా యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన సాయికుమార్.కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబరాజు కుమార్, కన్నయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్



**నాచారం, మే 24 (నినాదం న్యూస్) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, చిరకాలం ప్రజాసేవ లో కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నాచారం, మే 24 (నినాదం న్యూస్) :** నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ అల్ అక్సా మసీదు రోడ్డు అలాగే చర్చ్ రోడ్డు లో కొత్తగా 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక బస్తీవాసులు చాలాకాలంగా పరిష్కారం గానీ భూగర్భ డ్రైనేజీ మస్యను అలాగే మంచినీటి సమస్యలను పరిష్కరించి రోడ్డు కూడా మంజూరు చేయించినందుకు కృతజ్ఞతగా కార్పొరేటర్, ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈ బాలకృష్ణ, ఏఈలు కీర్తి, వినీత్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మల్లేష్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, ప్రీతి రెడ్డి, యాదగిరి, రాజబాబు, రామ్ చందర్, గణేష్, సుగుణాకర్ రావు, అజ్మీరి శ్రీనివాస్, సంపత్ యాదవ్, జయరాజ్, చంద్రశేఖర్, హరి ప్రసాద్ కుమార్, యాకి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాలకు మార్గదర్శకురాలు అహల్యాబాయ్ హెూల్కర్

• ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా



**నిజామాబాద్ ప్రతినిధి, మే 24 (నినాదం న్యూస్) :** అహల్యాబాయ్ హెూల్కర్ 300వ జయంతి సందర్భంగా నీలకంఠేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరై మాట్లాడారు. అహల్యాబాయి హెూల్కర్ హిందూ దేవాలయాలకు మార్గదర్శకురాలు, నిర్మాణకర్త అని అన్నారు. దేశంలో ద్వారక మొదలుకొని వారణాసి, ఉజ్జయిని, నాసిక్, గయ, వైద్యనాథ్ ఆలయం (మహారాష్ట్ర) వంటి ప్రాంతాల్లో ధర్మశాలలు నిర్మాణం చేపట్టిందన్నారు. ప్రసిద్ధ కాశీ విశ్వనాథ ఆలయ పునరుద్ధరణలో ఆమె కృషి ఎంతో ఉందన్నారు. హిందువులపై, హిందూ దేవాలయాలపైన జరుగుతున్నా దాడులను అందరం సంఘటితమై ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాగోళ్ళ లక్ష్మినారాయణ, ప్రోగ్రాం కన్వినర్ పోతంకర్ లక్ష్మినారాయణ, కో కన్వినర్ ప్రవళిక, స్రవంతి , జ్యోతి బీజేపీ మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిపిసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, మే 24 (నినాదం న్యూస్):** టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారథి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ జమ్మి కుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతుందని రేవంత్ రెడ్డికి అండగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిలబడి పార్టీని బలోపేతం చేసే విధంగా సేవలు అందిస్తున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కార్యదర్శి సాయిని రవి మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం రెడ్డి సతీష్ రెడ్డి మాజీ ఇల్లంతకుంట దేవస్థాన కమిటీ చైర్మన్ దేశిని కోటి జిల్లా కార్యదర్శి గూడపు సారంగపాణి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగురి సదయ్య మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పుదరి రేణుకా శివ కుమార్ గౌడ్ మహిళా మండల అధ్యక్షులు తోట స్వప్న మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న మరపెల్లి భిక్షపతి దేశిని సదానందం దిడ్డి రాము పిట్టల రమేష్ శ్రీహరి పాతకాల అనిల్ పంజాల అజయ్ గౌడ్ మైసా మహేందర్ చిన్నింటి నాగేంద్ర పోతుల శీను ముద్దమల్ల రవి మొలుగురి రమేష్ ప్రణయ్ పతకాల సతీష్ బాణాల సుధాకర్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీని కలిసిన ఏఎంసి వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి



**జమ్మికుంట, మే 24 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన వాసంశెట్టి మాధవిని మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ, ఫైర్ బ్రాండ్ ఆఫీసర్ గా పేరుపొందిన ఎసిపి మాధవి గతంలో హుజురాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేసి లా అండ్ ఆర్డర్ విషయంలో పటిష్టంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందారని ఇప్పుడు హుజురాబాద్ ఏసీపీగా బాధ్యతలు తీసుకొని సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో అదే ఉత్సాహంతో పనిచేస్తూ శాంతిభద్రతలను కాపాడాలని వారు కోరారు. శాంతి భద్రతల రక్షణ కొరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన వారికి అండగా ఉంటామని చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన కఠినంగా శిక్షించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్టి సెల్ జిల్లా నాయకులు మానుపాటి సూర్య ఉన్నారు.

### ప్రత్యామ్నాయ పంటల్లో
## ఆయిల్ ఫామ్‌కు ప్రాధాన్యతనివ్వాలి
**-కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, మే 24(నినాదం న్యూస్):** రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, ఈ సాగులో ఆయిల్ ఫామ్ కు ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. లోహియా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై “బంగారు రైతు అవగాహన కార్యక్రమాన్ని కరీంనగర్ లోని కె.ఎస్.ఎల్ గార్డెన్ లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడుతూ కేవలం వరి మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై కూడా రైతులు దృష్టి సారించాలని అన్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉండే పంటలపై దృష్టి పెట్టాలన్నారు. ఒక సీజన్లో వరి వేస్తే మరో సీజన్లో ప్రత్యామ్నాయ పంట వేయాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలలో ఆయిల్ ఫాం సాగు ప్రయోజనకరమైనదని తెలిపారు. ఈ పంటలో అంతర పంట కూడా సాగు చేయవచ్చని అన్నారు. మూడు సంవత్సరాల పాటు కష్టపడితే 30 సంవత్సరాల నికర ఆదాయం ఈ పంట ద్వారా చేకూరుతుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం నాలుగు సంవత్సరాలకు గాను ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఎకరానికి 22,500 రూపాయల సబ్సిడీని బిందు సేద్యం కోసం సబ్సిడీ అందిస్తోందని వివరించారు. జిల్లాలో కేవలం 320 మంది రైతులు మాత్రమే 1200 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారని అన్నారు. ఈ సాగు విస్తీర్ణాన్ని ఈ ఏడాది 3000 ఎకరాల వరకు విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయిల్ ఫామ్ ద్వారా రైతులు లాభాలను అర్జించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, లోహియా సంస్థ సీఈవో సిద్ధాంత్ లోహియా, ప్రతీక్ పట్నాయక్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదు

- బిఆర్ఎస్ పార్టీలో బయటపడుతున్న అంతర్గత విభేదాలు
- మీడియా సమావేశంలో యూత్ కాంగ్రెస్ నేతలు



**జమ్మికుంట, మే 24 (నినాదం న్యూస్):** టిఆర్ఎస్ పార్టీలో తిరుగుబాటు మొదలైందని పార్టీ అధినేత కేసీఆర్ కూతురు స్వయంగా కేసీఆర్‌కు పలు ప్రశ్నలు సంది ,స్తూ లేఖ రాయడం రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ, పది సంవత్స రాలు తెలంగాణ ప్రజలను మోసం చేసి అక్రమంగా కోట్ల రూపాయలను సంపాదించిన కేసీఆర్ కు రాష్ట్ర ప్రజలు సరైన గుణపాఠం చెప్పి కెసిఆర్ ను ఫామ్ హౌస్ కి పంపించారని వారు తెలిపారు. కెసిఆర్ మీద నమ్మకం లేక రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నిర్ణయించుకొని భారీ మెజార్టీతో అభ్యర్థులను గెలిపించి టిఆర్ఎస్ పార్టీకి సరైన బుద్ధి చెప్పారని వారు తెలిపారు. కెసిఆర్ సొంత కూతురు కల్వకుంట్ల కవిత కెసిఆర్ చుట్టూ నాలుగు దయ్యాలు ఉన్నాయని ఆ నలుగురిని దూరం పెడితే పార్టీకి భవిష్యత్తు ఉంటుందని బహిరంగంగా తండ్రికి ఉత్తరం రాయడం టీఆర్ఎస్ నాయకుల్లో భయం పుచ్చుకున్నదని వారు అన్నారు. సొంత పార్టీని చక్కదిద్దుకోలేని కెసిఆర్ రేవంత్ రెడ్డి పరిపాలన పై దుష్ప్రచారం చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నాయని వారు ఎద్దేవ చేశారు. అమెరికా నుండి హైదరాబాద్ కు చేరుకున్న కల్వకుంట్ల కవిత తండ్రికి తానే ఉత్తరం రాసానని బహిరంగంగా చెప్పడంతో టిఆర్ఎస్ నేతల్లో అలజడి మొదలైందని సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న టిఆర్ఎస్ నేతలు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ఉండాలని లేకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు. కెసిఆర్ కు పట్టిన దయ్యాన్ని వదలగొట్టాలంటే జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాకు తీసుకు వస్తే ఆ దయ్యాలను పంపిస్తామని కవిత కు సూచించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిన్నల శ్రీకాంత్ నియోజకవర్గ కార్యదర్శి ఉమ్మడి సందీప్ యువజన కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి రంజిత్ రెడ్డి జమ్మికుంట పట్టణఅధ్యక్షులు బిసాడి వంశీ జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్ అకినపల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు హుండీ ఆదాయం రూ . కోటి 51 లక్షలు

**మల్యాల, మే 24 (నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం హుండీలు లెక్కించారు మూడు రోజులపాటు కొనసాగిన స్వామివారి జయంతి ఉత్సవాలకు వివిధ టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయం వివరాలు లడ్డు ప్రసాదం ద్వారా 79 లక్షల 14,200, పులిహోర ప్రసాదం ద్వారా 10 లక్షల 45 వేల 920, దీక్ష విరమణ ద్వారా 30 లక్షల 56వేల 100, కేశఖండన ద్వారా 08,51 ,450, శీఘ్ర దర్శనం ద్వారా 23, 0 4 ,800,) మొత్తం రూపాయలు ఒక కోటి 51 లక్షల 72,470 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు వివరించారు .అంతేకాకుండా జయంతి ఉత్సవాలకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ, వివిధ శాఖల అధికారులకు, దేవాలయ సిబ్బంది ,బ్యాంకు సిబ్బంది ,స్వచ్ఛంద సేవ సమితి సభ్యులకు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం తరుపున కృతజ్ఞతలు తెలిపారు .గత ఏడాది కంటే ఆదాయం అధికంగా సమకూరినట్లు ఆలయ ఈవో తెలిపారు.

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**కరీంనగర్, మే 24(నినాదం న్యూస్):**

కొత్తపెల్లి మండలం కమాన్పూర్ గ్రామంలో శనివారం రోజున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్ ఈ సందర్భంగా పంజాల స్వామి గౌడ్ మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్ అనేది నిరుపేదలకు వరమని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆటో కార్మికులు తడి పొడి చెత్తను వేరుగా స్వీకరించాలి

- **మునిసిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్**



**.కరీంనగర్, మే 24(నినాదం న్యూస్):** స్వచ్ఛ్ ఆటో కార్మీకులు.ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తను వేరుగా స్వీకరించాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుద్యం లో భాగంగా శనివారం రోజు నగరపాలక సంస్థ కళాభారతి లో పారిశుధ్య విభాగం అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నగర పరిశుభ్రత, తడి పొడి వేరు చేయడం, డీఆర్ సీసీలకు డ్రై వేస్టు తరలించడం, స్వచ్ఛ్ ఆటోల్లో తడి పొడి చెత్తకు పార్టేషన్ చేయించడం, స్వచ్ఛ్ ఆటో రిపేర్స్ తదితర అంశాలపై చర్చించారు. నగర పారిశుధ్యం పై పలు సలహాలు సూచనలు చేస్తూ.... అధికారులు సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ.... నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగు పరచాలన్నారు. నగర పరిసర ప్రాంతాలతో పాటు చెత్త కలెక్షన్ పాయిట్ల వద్ద చెత్త కనిపించకుండా స్వీపింగ్ చేసి చెత్తను తరలించాలన్నారు. డివిజన్లలో వారిగా మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏరియాల్లో ఎక్కడ చెత్త పరిసర ప్రాంతాల్లో కనిపించకూడదని ఆదేశించారు. పారిశుధ్య పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన సంబంధిత జవాన్, ఎస్పైల పై చర్యలు తప్పవన్నారు. పారిశుధ్య పనుల్లో చాలా మార్పులు తెచ్చి నగరాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి రోజు స్వచ్ఛ్ ఆటో కార్మీకులు ఇంటింటికీ తిరిగి తప్పకుండా చెత్తను వేరుగా సేకరించాలని కోరారు. తడి చెత్త పొడి చెత్తను వేరు చేసిన తర్వతే స్వీకరించాలని... ఇంట్లోనే చెత్త డబ్బాలలో వేరు చేయబడి రావాలన్నారు. ప్రతి ఇంటి మహిళలను చెత్తను వేరు చేసి ఇచ్చేలా అవగాహన పరచాలన్నారు. చెత్తను తడి పొడిగాట్క వేరు చేయకుండ ఇస్తే తీస్కోమని గృహిణిలకు తెలపాలని చెత్తను వేరు చేసిన తర్వాతే కార్మీకులు స్వీకరించాలన్నారు. ఉదయం డివిజన్ లలో చెత్త సేకరణ సమయంలో సౌండ్ సిస్టమ్ తప్పని సరిగా పాటించాలని కోరారు. మైక్ లు చెడిపోయాయని చాలా ఫిర్యాదులు వచ్చాయని చెడి పోయిన మైక్ లను వెంటనే రిపేర్ చేయాలని కోరారు. మైకులు పని చేయకుంటే ప్రజలకు చెత్త సేకరణ ఆటోలు వస్తున్న విషయం తెలియదన్నారు. ప్రతి ఇంటి నుండి చెత్తను వేరుగా సేకరించి డ్రై వేస్టును నగరపాలక సంస్థ డీఆర్ సీసీలకు మాత్రమే తరలించాలని... ప్రైవేటు డీఆర్ సీసీలకు వెల్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని అలాంటి ఫిర్యాదులు రాకుండ జాగ్రత్త లు పాటించాలన్నారు. డ్రై వేస్టును అధిక మొత్తంలో డీఆర్ సీసీలకు తరలించేలా చర్యలు తీస్కోవాలన్నారు. ప్రభుత్వ డీఆర్ సీసీ సెంటర్లలో నో వాల్యు వేస్టును కూడ కలెక్ట్ చేయడం జరుగుతుందని అది గమనించాలన్నారు. డ్రై వేస్టుకు ప్రభుత్వ డీ ఆర్ సీసీల సెంటర్లలోనే అధికంగా రేటు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కొన్ని స్వచ్ఛ్ ఆటోలలో మైనర్ బాలురు డ్రైవింగ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. మైనర్ లతో లైసెన్స్ లేని వారితో స్వచ్ఛ్ ఆటోలను నడిపించే చర్యలకు పాల్పడవద్దని మళ్లీ మా దృష్టికి వస్తే అలాంటి వారి పై చర్యలు తీస్కుంటామన్నారు. తడి చెత్తను నగరపాలక సంస్థ వర్మి కంపోస్టు కేంద్రాలకు తరలించాలని అన్నారు. జవానులు ఎస్పైలు మీ ఏరియాలో పూర్తి బాధ్యత మీరే వహించాలని కోరారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం గా వ్యవహరించిన ఊరుకోమన్నారు. నగరపాలక సంస్థ పారిశుధ్య కార్యక్రమాలు చాలా మెరుగ్గా సాగేలా సిబ్బంది బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ, వెటర్నరీ అధికారి, ఎస్పైలు జవానులు, స్వచ్ఛ్ ఆటోల డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు సాధన సమితి నాయకుల అరెస్టు హేయం



**.జమ్మికుంట, మే 24 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గం లోని రెండో విడత దళిత బంధు కోసం ఉద్యమం చేస్తున్న దళిత బంధు సాధన సమితి నాయకులను అరెస్టు చేయడం ప్రభుత్వం పిరికి పందల చర్య అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కె.వి.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ అన్నారు. శనివారం హుజురాబాద్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం హుజురాబాద్ కేంద్రంగా పైలెట్ ప్రాజెక్టు కింద హుజురాబాద్ నియోజకవర్గంలో 18 వేల కుటుంబాలకు దళిత బంధు నిధులు విడుదల చేసిన అప్పటి కెసిఆర్ ప్రభుత్వం . 14 వేల కుటుంబాలు ఒకేసారి నిధులు తీసుకున్నారని మిగతా 5 వేల కుటుంబాలు అన్ని అర్హతలు ఉన్నా కూడా ప్రభుత్వం బ్యాంకులలోని ఫ్రీజింగ్ ఎత్తివేయకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. రెండో విడత దళిత బంధు నిధుల విడుదల కోసం 2023 వ సంవత్సరం ఎన్నికలలో మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు రెండో విడత ఫ్రీజింగ్ ఎత్తివేయకుండా కాలయాపన చేస్తూ దళితులను విస్మరిస్తున్నారని గత జనవరి 28వ తేదీ ఒక ఆర్డర్ ఇస్తూ దళిత బంధు ఇస్తున్నామని చెప్పి ఎమ్మెల్సీ ఎన్నికల కోసం హడావిడిగా ప్రభుత్వం జీవో జారీ చేసి త్వరలో ఇస్తున్నామని చెప్పి ఇప్పటికీ 5 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు దాని గురించి మళ్లీ మాట్లాడటం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దళిత బంధు కోసం ఉద్యమిస్తున్న నాయకుల పై కేసులు పెట్టడం అరెస్టు చేయడం ప్రభుత్వంది సరైన నిర్ణయం కాదని దళిత బంధు రెండో విడత నిధులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ జూన్ 2 వ తేదీ లోపు ఇవ్వాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ పార్టీలు, దళిత సంఘాలు , ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి కదిరే రమేష్, నాయకులు రాచపల్లి సారయ్య, మైస చేరాలు, ఎం రవి నాతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎఫ్ రజతోత్సవ వేడుక పోస్టర్ ఆవిష్కరణ



**.జమ్మికుంట మే 24 (నినాదం న్యూస్):** టీయూడబ్లుజె హెచ్143 జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యం లో శనివారం హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి చేతుల మీదుగా టీజేఎఫ్ రజతోత్సవ వేడుక పోస్టర్ ఆవిష్కరణ చేశారు, ఈనెల 31న హైదరాబాద్ జలవిహార్ ఆడిటోరియంలో తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో తెలంగాణ జర్నలిస్టు ఫోరం నిర్వహించనున్న టీజేఎఫ్ రజతోత్సవ వేడుక కు భారీ ఎత్తున జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలని హుజురాబాద్ టీ యూ డబ్లు జె హెచ్143 యూనియన్ టీ జే ఎఫ్ 25 వసంతాల సంబరం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడహక్ కమిటీ కన్వీనర్ గూడూరి కొండల్ రెడ్డి, కో కన్వీనర్లు కోయల్ కార్ శ్యామ్, కనకం శ్రీనివాస్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మండల యాదగిరి, జర్నలిస్టులు, కేసరి మధుకర్ రావు, సబ్బని వెంకటేష్, నరేష్ సుంకరి రాజమౌళి, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ జన్మదినం



**.కరీంనగర్, మే 24 (నినాదం న్యూస్):** సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగర కాంగ్రెస్ కార్యాలయంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి తాజొద్దీన్, కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ గుండేటి శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహేశ్ కుమార్ గౌడ్ చేసిన సేవలను గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ తిరుగులేకి శక్తిగా ఎదుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అక్బర్, ధన్నాసింగ్,ఉమాపతి,తోట అంజయ్య,సుదర్శన్,జీడి రమేష్, అస్తపురం రమేష్, పెద్దిగారి తిరుపతి,గడమల శ్రీనివాస్,సయ్యద్ లైక్, కమ్రుద్దీన్,బీసీ సెల్ నాయకులు లింగమూర్తి, గాలి అనిల్ కుమార్, ముల్కల యోనా,మహమ్మద్ ఇమ్రాన్,మహమ్మద్ మిరాజ్, బషీర్,భారీ,అష్రఫ్,హనీఫ్ మాసూమ్ ఖాన్,లక్కీరెడ్డి కిరణ్ రెడ్డి,ముల్కల కవిత,మొహమ్మద్ షబానా,అస్తపురం తిరుమల, ఊరడి లత,శిల్ప, కోడూరి రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిపిసిసి రథసారథి జన్మదిన వేడుకలు



**.జమ్మికుంట, మే 24 (నినాదం న్యూస్):** ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రథసారథి ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ 59వ జన్మదినాన్ని పురస్కరించుకొని అపర భద్రా ద్రిగా పేరుపొందిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో వారి పేరు మీద ప్రత్యేక పూజలు అర్చనలు చేసి ఆయన ఆయురారో గ్యాలతో ఉండాలని మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆ భగవంతుడిని వేడుకున్నట్లు తెలిపారు. మహేష్ గౌడ్ వారి రాజకీయ జీవితం ఎన్ ఎస్ యు ఐ విభాగం నుండి కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా పని చేసిన వారికి ఎమ్మెల్సీ పదవి వివరించిందనీ అలాగే పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షునిగా నియమించిందనీ వారిని స్ఫూర్తిగా తీసుకుంటూ మేమందరం పార్టీని బలోపేతం చేసేం దుకు ముందుకు వెళ్తామని వారి వెంట ఉండి పార్టీని మరింత బలోపేతం చేస్తామని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ గుడేపు సారంగపాణి,జిల్లా ఫిషరిష్ అధ్యక్షులు బండి మల్లేశం,జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ గంగారపు మహేష్, ఇల్లందకుంట వైస్ ప్రెసిడెంట్ గైకోటి రాజు ,దేవస్థాన ధర్మకర్తలు రాజేందర్, గోల్ కిరణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనుమల్ల రామకృష్ణ ,కనుమల్ల సంపత్,బొమ్మ శ్రీనివాస్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు, మర్రి వీరారెడ్డి,గురుకుంట్ల స్వామి,బండి మల్లయ్య,కొండల్ రెడ్డి,18 గ్రామాల కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న మంత్రి వర్గ విస్తరణలో మైనారిటీలకు అవకాశం



**.కరీంనగర్, మే 24(నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రవేశ ప్రవేశ పెడుతున్న ముస్లిం మైనారిటీ లోన్స్ షాదీ ముబారక్ రానున్న రోజు లలో బడ్జెట్ పెరుగుదలను చూసి ఇంకా ఎన్నో సాంక్షేమ పథకాలు అందిస్తుదని ఎమ్మెల్సీ ఆమెర్ అలీ ఖాన్ అన్నారు.శనివారం రోజున ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం లొ మాట్లాడుతూ, రానున్న రోజులలో ఇంటిగ్రేట్ స్కూల్స్ లను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతుందని అన్నారు త్వరలో మిగతా 6 గురు మంత్రులను వచ్చే నెల చివరి వారంలో వేస్తారని, అందులో ఒకటి ముస్లిం. మైనారిటీ లకు ఉంటుందని అన్నారు. నామినేట్ పదవులలో తెలంగాణా ఇంచార్జ్ మీ నాక్షి నటరాజన్ తప్పక అందరికి న్యాయం చేస్తా రని అన్నారు. జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మ న్ మొహమ్మద్ తాజోద్దీన్ సమద్ నవాబ్, ఎస్కె అక్బర్ అలీ, నేహల్ అహ్మద్, కమరోద్దీన్, లేయిక్ ఖాద్రీ పాల్గొన్నారు.

## విగ్రహ ఏర్పాటుకు రూ.20 వేల ఆర్థిక సహాయం



**మల్యాల, మే 24 (నినాదం న్యూస్):** మండలంలోని సర్వాపూర్ పరిధిలోగల కొత్తపల్లిలో ఏర్పాటు చేస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రూ:20వేల సహాయం నగదు స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందించడంతో పార్టీ నాయకులు శనివారం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, తక్కల్లపల్లి సింగిల్ ఎండ చైర్మన్ తోట్ల చంద్రశేఖర్ ,నాయకులు మేక లక్ష్మణ్, కనకట్ల జలంధర్, శనిగరపు తిరుపతి ,నక్క అనిల్, జంగిలి హనుమంతు, సదాశివరెడ్డి, బండి రవి గౌడ్, లక్ష్మణాచారి ,రమణ ,సంజీవ్, శ్రీనివాస్, అంబేద్కర్ సంఘ సభ్యులు ఉన్నారు.

## పార్టీ పదవుల కోసం నామినేషన్లు



**మల్యాల, మే 24 (నినాదం న్యూస్):** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సంస్థ గత బలోపేతం కోసం కృషి చేయడానికి పార్టీ పదవుల కోసం శనివారం ఇంచార్జి వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో నామినేషన్ కార్యక్రమం నిర్వహించగా మండల పార్టీ అధ్యక్ష స్థానానికి మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కంచర్ల లక్ష్మణ చారి అలాగే మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష స్థానానికి రామన్నపేట గ్రామానికి చెందిన మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నేరెళ్ల సతీష్ రెడ్డి నాయకుల సమక్షంలో పార్టీ ఇంచార్జి కి నామినేషన్ పత్రాలు అందజేశారు.

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి
**-ఎంఈవో మంతెన హేమలత**



**జమ్మికుంట, మే 24 (నినాదం న్యూస్):**

2025 -26 విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులు మరింత రెట్టింపు ఉత్సాహంతో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని జమ్మికుంట మండల విద్యాధికారి మంతెన హేమలత అన్నారు. ఈనెల 20 నుండి 24 వరకు స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల లో ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమము ఎంతో ఉత్సాహంగా ప్రభావంతంగా నిర్వహించారు. శనివారం శిక్షణ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆమె మాట్లాడారు.రానున్న విద్యా సంవత్సరంలో మన ఉపాధ్యాయులు నూతన ఉత్సాహం తో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు , హాజరును పెంపొందిస్తారని, నూతన పద్ధతుల ద్వారా సాంకేతికత ను వినియోగిస్తూ, విద్యా ప్రమాణాలు పెంపొందించే విధంగా నాణ్యమైన విద్యను అందించే లక్ష్యం తో ముందుకు వెళ్లాలని ఆమె అన్నారు. శిక్షణ ఐదు రోజుల్లో కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ఉపాధ్యాయులను ,రిసోర్స్ పర్సన్స్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా పీసీసీ అధ్యక్షుడి జన్మదినం



**మల్యాల, మే 24 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను శని వారం బ్లాక్ చౌరస్తాలోని సోనియా గాంధీ గుడి ముందు ఘనంగా నిర్వ హించారు .ఈ సంద ర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్చార్జి వైద్యుల అంజన్ కుమార్ ,పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద్ రెడ్డి, జిల్లా ,మండల, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యం శంకర్ ,శనిగారపు తిరుపతి, మాజీ ఎంపీపీలు ఆదిరెడ్డి, రామలింగారెడ్డి ,మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి ,బత్తిని శ్రీనివాస్ గౌడ్, నాయకులు మేక లక్ష్మణ్ ,వీరబత్తిని ప్రసాద్, ప్రతాప్, లక్ష్మణ చారి ,సంత ప్రకాష్ రెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి, నరసింహారెడ్డి, హరినాథ్ ,నక్క అనిల్, కటకం వినయ్ తదితరులు ఉన్నారు.

# అవని

## కోపం రాకుండా వ్యవహరించడానికి సులభమైన మార్గాలు?

**కోపం అనే భావోద్వేగానికి తీవ్ర అసంతృప్తి అనేది ముఖ్య లక్షణం. కొన్నిసార్లు కోపంగా రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తి మనల్ని కోపగించుకోవడంలో ఆనందం పొందుతున్నట్లు కనిపించే వ్యక్తిని మనం తరచుగా చూస్తుంటాం. ఈ రెచ్చగొట్టే ప్రవర్తన చికాకు కలిగించేది, గందరగోళంగా కూడా ఉంటుంది. అది ఆటపట్టించడం, వ్యంగ్యం లేదా మరింత బహిరంగ శత్రుత్వం రూపంలో ఉంటుంది.**

### రెచ్చగొట్టబడినప్పుడు మీ భావోద్వేగాలను ఎందుకు సమతుల్యం చేసుకోవాలి?

రెచ్చగొట్టేవారిలో ఎక్కువ మంది మిమ్మల్ని బలంగా భావించడానికి, మిమ్మల్ని అసమతుల్యతలోకి నెట్టడానికి లేదా తప్పు స్థానంలో కొట్టడానికి ప్రయత్నిస్తారు. ఇది మీ వ్యక్తిగత సరిహద్దులు, నైతికత, ప్రాధాన్యతలపై స్వల్పంగా దాడి చేయడంలా ఉంటుంది. మీరు వెంటనే స్పందించలేకపోతే, మిమ్మల్ని మీరు రక్షించుకోలేకపోతే... వాటిని వాటి సరైన స్థానంలో ఉంచలేకపోతే ఆ పరిష్కారం కాని భావాలు చెడిపోతాయి. మీరు ఒక లూప్‌లో బంధి అయిపోతారు. దెబ్బతిన్న వ్యక్తిగత సరిహద్దులతో తిరుగుతారు. మీరు అలాంటి తారుమారుని ఎలా ఎదుర్కోవాలో రెచ్చగొట్టే వ్యక్తులతో కోపం రాకుండా వ్యవహరించడానికి ఇక్కడ 3 సులభమైన మార్గాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం..

ప్రశాంతంగా ఉండండి- సరిహద్దులను నిర్ణయించండి

భావోద్వేగ ప్రతిస్పందనను నివారించండి. కొన్నిసార్లు లోతుగా శ్వాస తీసుకోండి. మీరు ఎలా స్పందిస్తారనే దానిపై మీకు నియంత్రణ ఉందని గుర్తుంచుకోండి. వాదనను తీవ్రతరం చేయడానికి బదులుగా, మీరు కరుణ, సానుభూతితో స్పందించవచ్చు, సరైన ప్రవర్తన కోసం మర్యాదపూర్వకమైన, స్పష్టమైన మార్గదర్శకాలను ఏర్పాటు చేయవచ్చు. రెచ్చగొట్టడం తరచుగా మీ చర్యల గురించి తక్కువగా ఉంటుంది. రెచ్చగొట్టే వ్యక్తి మీకు బాగా తెలిసిన వ్యక్తి అయితే నిజాయితీగా చర్చించడం గురించి ఆలోచించండి.

### కమ్యూనికేషన్ నైపుణ్యాలు మెరుగుపర్చుకోండి..

మీరు ప్రతిస్పందించే ముందు ఆగి వినడానికి ప్రయత్నించండి. ఆ తర్వాత మీ ప్రతిస్పందనను జాగ్రత్తగా పరిశీలించడానికి కొంత సమయం కేటాయించండి. ఇతరులపై నిందలు వేయకుండా ప్రశాంతంగా మీ భావోద్వేగాలను వ్యక్తపరచండి. తీవ్రమైన పరిస్థితిని వదిలి మీరు మరింత ప్రశాంతంగా ఉన్నప్పుడు తిరిగి రావడం ఆమోదయోగ్యమైనది. కొనసాగించే ముందు ప్రశాంతంగా ఉండటానికి విరామం తీసుకోవాల్సి వస్తే సంభాషణను పూర్తి చేయడానికి తర్వాత తిరిగి రావడానికి నిబద్ధత చేసుకోండి.

### ప్రతికూలతను సానుకూలంగా మార్చండి

మానిప్యులేటర్, రెచ్చగొట్టే వ్యక్తి నుండి ప్రతికూల శక్తిని మంచిగా మార్చడానికి మరిన్ని పద్ధతులు కూడా ఉన్నాయి. మీరు ఆ శక్తిని క్రీడలు, జిమ్ లేదా శారీరక దృఢత్వం అవసరమయ్యే మరేదైనా ఉపయోగించవచ్చు. మొదటిది మానసిక పరివర్తన పద్ధతి, ఇది శారీరకమైనది. తన శక్తిని మార్చుకోవడం ద్వారా తన దూకుడును అద్భుతమైన ప్రదర్శనగా మార్చుకునే వ్యక్తికి విరాట్ కోహ్లీ ఉత్తమ ఉదాహరణ. శారీరక శ్రమలో పాల్గొనడం వల్ల మానసిక స్థితి పెరుగుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. మైండ్‌ఫుల్‌నెస్ ధ్యానం వంటి పద్ధతుల్లో పాల్గొనడం ద్వారా మీరు మీ భావోద్వేగ నియంత్రణ నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.



## అలర్ట్.. మొలకెత్తిన బంగాళాదుంపలు తింటున్నారా..?



ఒక్కోసారి ఇంట్లో నిల్వవుంచిన బంగాళదుంపలు మొలకెత్తుతుంటాయి. అలా మొలకలు వచ్చిన బంగాళాదుంపలను కూడా వంటకు ఉపయోగిస్తుంటారు చాలా మంది. కానీ, ఇలా మొలకెత్తిన బంగాళాదుంపలను తినడం ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తినటం ఆరోగ్యానికి హానికరం అంటున్నారు నిపుణులు. మొలకెత్తిన బంగాళదుంపలు తినటం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తాయో ఇక్కడ తెలుసుకుందాం.. మొలకెత్తిన లేదంటే ఆకుపచ్చగా మారిన బంగాళాదుంపలను వంటకు వాడకుండా ఉండటమే మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే.. మొలకెత్తిన బంగాళాదుంపలలో పోషక విలువలు తగ్గిపోతాయని అంటున్నారు. అంతేకాదు.. ఇవి ఫుడ్ పాయిజన్ కలిగిస్తాయని చెబుతున్నారు. అలాగే.. మొలకెత్తిన బంగాళాదుంపల్లో సోలనిన్ అనే విష రసాయనం ఉత్పత్తి అవుతుంది. ఇది శరీరానికి ప్రమాదకరమైనది. మొలకెత్తిన బంగాళాదుంపలు తినడం వల్ల కడుపు నొప్పి, వాంతులు, ఒక్కోసారి విరేచనాలు వంటి జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరంలోని నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. దీంతో తలనొప్పి, మైకము వంటి సమస్యలు కూడా తలెత్తుతాయని నిపుణులు చెబుతున్నారు. మొలకెత్తిన బంగాళాదుంపలను తినడం వల్ల చర్మంపై చికాకు, కంటి చికాకు వంటి అలెర్జీలు కూడా వస్తాయి. పిల్లలు, వృద్ధులలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. కాబట్టి వీరు మొలకలు వచ్చిన బంగాళాదుంపలను తినకూడదు. అలాగే, బంగాళాదుంప తినడానికి చేదుగా ఉంటే, అది తినకూడదని అర్థం.



## ఉదయం 7 గంటలకంటే ముందు నిద్రలేచేవారే...

## జీవితంలో సంతోషంగా ఉంటారు..

సంతోషంగా ఉండటమనేది మానసిక భావనకు సంబంధించినదే అయినప్పటికీ, రోజువారీ దినచర్యలతో కూడా ముడిపడి ఉంటుంది. ముఖ్యంగా నిద్ర అలవాట్లు ఇందులో కీలకపాత్ర పోషిస్తాయని తాజా అధ్యయనం పేర్కొన్నది. ఏ సమయానికి నిద్రపోతారు, ఏ సమయానికి మేల్కొంటారనే దానిని బట్టి కూడా ఆయా వ్యక్తుల జీవితంలో సంతోషం, బాధలు, ఆరోగ్యాలు ప్రభావితం అవుతుంటాయని వెల్లడించింది. సాధారణంగా ఉదయం 7 గంటలకంటే ముందే నిద్రలేచేవారు, ఇతరులతో పోలిస్తే ఆనందగా ఉంటారని స్పష్టం చేసింది. అందుకు గల కారణాలేమిటో ఇప్పుడు చూద్దాం. సాధారణంగా ఉదయం 7 నుంచి 8 గంటలలోపు నిద్రలేచేవారు, అంతకంటే ఆలస్యంగా నిద్రలేచేవారితో పోలిస్తే ఆరోగ్యంగా, సంతోషంగా, తక్కువ బరువు కలిగి ఉంటారని నిపుణులు చెబుతుంటారు. ఇటీవల 1,068 మంది పెద్దలపై నిర్వహించిన ఓ క్రోనో బయాలజీ అధ్యయనం కూడా అదే వెల్లడించింది. ఉదయం త్వరగా, అంటే 7 గంటల నుంచి 7:47 గంటలలోపు నిద్రలేచేవారి వారితో పోల్చినప్పుడు, మార్నింగ్ లేట్‌గా, అంటే 9 గంటల తర్వాత నిద్ర లేచేవారు ఎక్కువగా అనారోగ్యాలను ఎదుర్కొంటారని, జీవితంలో మానసిక ఆనందాన్ని కోల్పోతారని తెలిపింది. ఎందుకంటే ఉదయం లేట్‌గా నిద్రలేచేవారు సాధారణంగా రాత్రి ఆలస్యంగా పడుకుంటూ ఉంటారు. పైగా ఆహారంలో భాగంగా ఫాస్ట్‌ఫుడ్ ఎక్కువ తింటూ పండ్లు, కూరగయలు వంటివి తక్కువ తినే అవకాశం ఉంటుంది. ఈ విధమైన అలవాట్లు ఆలస్యంగా నిద్రలేచేవారిలో అనారోగ్యానికి దారితీస్తాయి. ఉదయం 7 గంటలలోపు లేదా 7:47 గంటలలోపు నిద్రలేచేవారు ఇతరులతో పోలిస్తే మెరుగైన మానసిక స్థితిని కలిగి ఉంటారని అధ్యయనాన్ని విశ్లేషించిన నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే త్వరగా లేచేవారు ప్రకృతి సిద్ధమైన సహజ కాంతికి బహిర్గతం కావడంవల్ల వీరి సర్కాడియన్ రిథమ్ నియంత్రణలో ఉంటుంది. అలాగే ఉదయపు వాతావరణం సెరోటోనిన్ స్థాయిలు పెరగడానికి దారితీస్తుంది. దీంతో వీరు ఆలస్యంగా నిద్రలేచేవారితో పోలిస్తే ఎక్కువ సంతోషంగా ఉంటారు. డిప్రెషన్ వంటి మానసిక రుగ్మతలు వచ్చే చాన్స్ కూడా తక్కువ. అంతేకాకుండా మార్నింగ్ నిద్రలేవడం వల్ల వ్యాయామాలు, దినచర్యలో భాగంగా వివిధ పనులు చేస్తుంటారు. ఆహారపు అలవాట్లు కూడా సమతుల్యంగా ఉంటాయి. దీంతో వీరు అధిక బరువు పెరిగే అవకాశం ఉండదు. ఫలితంగా ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు వంటివి రాకుండా ఉంటాయి. ఇవన్నీ మానసిక ఆనందానికి, జీవితంలో సంతోషానికి కారణం అవుతాయి.

## భారతీయ వాతావరణానికి అనువైన పెంపుడు కుక్క జాతులివే..?

**మీరు భారతదేశంలో నివసిస్తున్నారా..? మీ కోసం లేదా మీ కుటుంబం కోసం పెంపుడు కుక్కను పొందాలని ఆలోచిస్తున్నారా? అయితే భారతదేశంలో పెంపుడు కుక్కను ఎంచుకునేటప్పుడు గుర్తుంచుకోవలసిన కొన్ని విషయాలు తెలుసుకోవాల్సిందే. ముఖ్యంగా చాలా మంది అన్యదేశ జాతిని కలిగి ఉండాలని కలలు కంటారు. అయితే అన్ని విదేశీ జాతులు భారతదేశంలోని వేడి, తేమతో కూడిన వాతావరణంలో జీవించలేవు. కాబట్టి ప్రత్యేకమైనవి మాత్రమే కాకుండా స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉండే జాతులను ఎంచుకోవడం చాలా ముఖ్యం. మరీ భారతీయ వాతావరణానికి అనువైన కొన్ని అన్యదేశ పెంపుడు కుక్క జాతులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..**

### బాక్సర్...

జర్మనీకి చెందిన బాక్సర్లు, కండరాలు, శక్తివంతం, స్నేహపూర్వక కుక్కలు, వాటి విధేయత.. ఉల్లాసానికి ప్రసిద్ధి చెందినవి. బాక్సర్లు అన్యదేశ జాతి అయినప్పటికీ, వాటి పొట్టి కోటు, అధిక శక్తి స్థాయిలకు ధన్యవాదాలు చెప్పవచ్చు. భారతదేశం వంటి వెచ్చని వాతావరణాలకు బాక్సర్లు బాగా అనుగుణంగా ఉంటాయి. బాక్సర్లు పిల్లలతో కలిసి ఎక్కువగా ఆడుకోవడానికి ఇష్టపడుతాయి. భారతీయ ఇళ్లకు అద్భుతమైన తక్కువ నిర్వహణ పెంపుడు జంతువులు.

### డోబెర్మాన్ పిన్షర్....

తెలివితేటలు, కాపలా స్వభావంతో ప్రసిద్ధి చెందిన డోబర్‌మాన్ పిన్‌షర్, భారతదేశ వాతావరణానికి అనువైన మరొక అన్యదేశ జాతి. వాటి సొగసైన, పొట్టి కోటు పొడవాటి జుట్టు ఉన్న ఇతర కుక్క జాతుల కంటే వేడిని బాగా నిర్వహించడానికి సహాయపడుతుంది. అవి అప్రమత్తంగా విశ్వాసపాత్రంగా, త్వరగా నేర్చుకునేవి. కుటుంబాలకు కాపలా కుక్కలుగా వాటిని ఆదర్శంగా చేస్తాయి. డోబర్‌మాన్‌లకు రోజువారీ వ్యాయామం, మానసిక ఉద్దీపన అవసరం కానీ వాటిని పెంచుకోవడం చాలా సులభం.

### డాల్మేషియన్...

డాల్మేషియన్లు ప్రత్యేకమైన నల్ల మచ్చలకు ప్రసిద్ధి చెందాయి. ఇవి వాటిని ప్రత్యేకంగా అందంగా చూపిస్తాయి. డాల్మేషియన్లు ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా, వాటి పొట్టి కోటు కారణంగా భారతీయ ఉష్ణోగ్రతలకు కూడా బాగా సరిపోతాయి. ఇది వేడిని నిర్వహించడానికి సహాయపడుతుంది. డాల్మేషియన్లు పెద్ద, చురుకైన, సామాజిక కుక్కలు ప్రజల చుట్టూ ఉండటానికి ఇష్టపడతాయి. అయితే ఈ అన్యదేశ కుక్కలకు తిరగడానికి తగినంత స్థలం అవసరం. అవి పొలాలు లేదా భారీ భారతీయ గృహాలకు అనుకూలంగా ఉంటాయి.

### ఇండియన్ మాస్టిఫ్..

ఇండియన్ మాస్టిఫ్‌ను బుల్లి కుట్టా అని కూడా పిలుస్తారు. సాంకేతికంగా స్థానికంగా ఉన్నప్పటికీ, దాని అరుదైన, గంభీరమైన రూపం తరచుగా ప్రజలను దీనిని అన్యదేశంగా భావిస్తుంది. ఇండియన్ మాస్టిఫ్ దాని బలం, విధేయత, గంభీరమైన రూపానికి ప్రసిద్ధి చెందింది. అవి భారతీయ వాతావరణానికి బాగా సరిపోతాయి. కానీ ఈ శక్తివంతమైన జాతి పెద్ద, ఆధిపత్య కుక్కలు కాబట్టి అనుభవజ్ఞులైన కుక్కల యజమానులు వాటిని నిర్వహించాలి. ఇది స్వభావరీత్యా రక్షణాత్మకమైనది. అద్భుతమైన కాపలా కుక్కను చేస్తుంది.

### గ్రేట్ డేన్...

గ్రేట్ డేన్ జాతికి చెందిన ఈ జాతి కుక్కలను ప్రేమగా సున్నితమైన రాక్షసులు అని పిలుస్తారు. ముఖ్యంగా మధ్యస్థ, వెచ్చని ప్రాంతాలలో భారతీయ వాతావరణాలకు బాగా అనుగుణంగా ఉంటాయి. వాటి భారీ పరిమాణం ఉన్నప్పటికీ, అవి స్నేహపూర్వకంగా, ఓపికగా, పిల్లలతో మంచిగా ఉంటాయి. వేడిని తట్టుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే రోజులో అత్యంత వేడిగా ఉండే సమయాల్లో వాటిని ఇంటి లోపల ఉంచాలి. పుష్కలంగా నీరు ఇవ్వాలి.



## EPFO వడ్డీ రేట్లు ఖరారు




కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఉద్యోగుల భవిష్య నిధి వడ్డీ రేటును 8.5%గా ఖరారు చేసింది. దీనిని EPFO యొక్క కేంద్ర ట్రస్టీల బోర్డు సిఫారసు చేయగా, ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదించింది. ఈ రేటును కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ 2024 మే 31న గెజిట్‌లో ప్రకటించనుంది. దీంతో 7 కోట్లకు పైగా చందాదారులకు ప్రయోజనం చేకూరుస్తుంది. వడ్డీ నెలవారీ బ్యాలెన్స్‌పై 0.688% రేటుతో లెక్కించి వారి ఖాతాల్లో జమ చేయనుంది కేంద్ర ప్రభుత్వం. కాగా UMANG యాప్, EPFO పోర్టల్, మిస్డ్ కాల్ ద్వారా చందాదారులు తమ బ్యాలెన్స్ తనిఖీ చేసుకోవచ్చు.

## ఆ టాటా స్టాక్‌తో కష్టాలకు టాటా.. ఐదేళ్లల్లో నమ్మలేని రాబడి

టాటా టెలీ సర్వీసెస్ మహారాష్ట్ర (టీటీఎంఎల్) మరోసారి మార్కెట్ దృష్టిని ఆకర్షించింది. గత మూడు ట్రేడింగ్ సెషన్లలో దాని స్టాక్ మంచి రాబడినిచ్చింది. గత ఐదు సంవత్సరాలుగా పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించడంలో పేరు పొందిన టీటీఎంఎల్ గత రెండు సెషన్లలో ఏకంగా 30 శాతం రాబడిని ఇచ్చింది. ముఖ్యంగా ఈ మల్టీబ్యాగర్ స్టాక్ తన అప్‌వర్డ్ ట్రెండ్‌ను కొనసాగించింది. శుక్రవారం కూడా ఈ ఎన్ఎస్ఈలో 2 శాతం కంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. ముఖ్యంగా మార్కెట్ సెంటిమెంట్ బాగా ఉండడంతో టీటీఎంఎల్ షేర్లు బాగా పెరిగాయి. నిఫ్టీ 204 పాయింట్లు తగ్గి 24,610 వద్ద ముగిసింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు కూడా ఈ స్టాక్ కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. మార్చి 2025తో ముగిసిన త్రైమాసికంలో ఎఫ్ఐఐలు టాటా టెలిసర్వీసెస్ మహారాష్ట్రలో తమ వాటాను 2.5 శాతానికి పెంచుకున్నారు. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఇప్పుడు రూ.15,000 కోట్లను అధిగమించింది. ఇటీవల 150 బిలియన్ల టాటా గ్రూప్‌నకు సంబంధించిన హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ లిమిటెడ్, నష్టాల్లో ఉన్న దాని టెలికాం అనుబంధ సంస్థ టాటా టెలిసర్వీసెస్ లిమిటెడ్ (టీటీఎస్ఎల్)కి కొత్త మూలధనాన్ని చొప్పించవచ్చని నివేదికలు వెలువడింది. దీంతో పెట్టుబడిదారులు టీటీఎంఎల్ స్టాక్స్‌ను కొనుగోలుకు ముందుకు వచ్చారు. గత ఐదు సంవత్సరాలలో టాటా టెలీసర్వీసెస్ మహారాష్ట్ర పెట్టుబడిదారులకు 2,900 శాతం రాబడిని అందించింది. గత ఆరు నెలల్లో ఈ స్టాక్ 15 శాతం లాభపడింది. ఐదు సంవత్సరాల క్రితం ఈ మల్టీబ్యాగర్ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారుడు ఇప్పుడు వారి పెట్టుబడి విలువ రూ. 2,981,132గా మారింది. ఐదు సంవత్సరాల క్రితం ఈ స్టాక్ విలువ కేవలం రూ. 2.65గా ఉండేది. ఇప్పుడు అది రూ. 79.45కి పెరిగింది. టీటీఎంటల్ స్టాక్ 5-రోజుల, 10-రోజుల, 20-రోజుల, 30-రోజుల, 50-రోజుల, 100-రోజుల, 150-రోజుల, 200-రోజుల సింపుల్ మూవింగ్ యావరేజ్‌ల కంటే ఎక్కువగా ట్రేడవుతోందని నిపుణులు చెబుతున్నారు.




# NINADAM MARKET

## ట్రంప్ అల్టిమేటంపై ఆపిల్ సీఈవో స్పందన

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రముఖ ఫోన్ల కంపెనీలకు అల్టిమేటం జారీ చేశాడు. ఆపిల్, శాంసంగ్ వంటి స్మార్ట్ ఫోన్ల తయారీదార్లు తమ ఫోన్లను అమెరికాలో తయారుచేయాలని లేదా 25% సుంకాన్ని(25% ) ఎదుర్కోవాలని ట్రంప్ హెచ్చరించాడు. అమెరికాలో విక్రయించే ఏ ఫోన్ తయారుదారుకైనా ఈ సుంకం వర్తిస్తుందని ఆయన తెలిపారు. భారతదేశంలో కొత్తగా నిర్మించబోయే ప్లాంట్లలో అమెరికాలో విక్రయించే ఐఫోన్స్ తయారు చేయాలనే ఆపిల్ సీఈవో టామ్ కుక్ ప్రణాళికలపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆపిల్ కు భారత్, చైనాలే ఎందుకంటే.. ఆపిల్ విదేశాలలో లక్షలాది నైపుణ్యం కలిగిన ఇంజినీర్లకు తయారు చేయటానికి బిలియన్ డాలర్లను పెట్టుపడి పెట్టింది. భారీ జనాభా కలిగిన చైనా, భారత దేశంలో అమెరికాను కంటే ఎక్కువ నైపుణ్యం కలిగిన ఇంజనీర్లు ఉన్నారు. వారికి



చెల్లించటానికి ఆపిల్ చాలా తక్కువ ఖర్చు చేస్తుంది. అమెరికాలో పేలవమైన విద్యా వ్యవస్థ, అధిక వేతనాలు ఆపిల్ కు ఒక అడ్డంకిగా మారడంతో.. ప్రత్యామ్నాయంగా భారత్, చైనా వంటి దేశాలను ఎంపిక చేసుకుంది. ఒక వేళ అమెరికాలో ఐఫోన్ ఉత్పత్తి చేస్తే ఆపిల్ ప్రస్తుత ధర వెయ్యి డాలర్ల కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఉండవచ్చు. ముడి సరుకు వంటి వాటిపై భారీగా ఖర్చు చేయాల్సి రావడం కూడా ఒక కారణం అని తెలుస్తోంది. దీనిపై కుక్ స్పందిస్తూ.. "అమెరికాలో ఆపిల్ ఫోన్లను ఉత్పత్తి చేయాలనే భావనే ఒక అద్భుత కల. అయితే అది సాధ్యం కాదు." అని తేల్చేశాడు. ఇప్పుడు ఈయటర్ దేశాల్లో ఉన్న తమ కంపెనీలను అమెరికాకు తరలించటానికి 5 నుండి 10 ఏళ్ళు పట్టవచ్చు." అని కూడా అన్నారు.

ట్రంప్ హెచ్చరికల తరువాత, ఈ త్రైమాసికంలో ఆపిల్ 900 మిలియన్ల డాలర్ల వరకు సుంకాన్ని ఎదుర్కుంటుందని భావిస్తున్నట్లు కుక్ తెలిపారు. వినియోగదారులపై తీవ్ర ప్రభావం ఆపిల్ పై 25% సుంకం విధించటం వలన అమెరికాలో ఐఫోన్ ధరలు పెరగవచ్చు అని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతిమంగా దీని ప్రభావం కొనుగోలుదారులపై పడుతుందని అంచనా వేస్తున్నారు. ఐఫోన్ ఉత్పత్తి అమెరికాలో సాధ్యం కాకపోవచ్చు కాని ఆపిల్ ఈ ఏడాది అమెరికాలో తన కార్యకలాపాలు విస్తరించటానికి 500 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ప్రకటించింది. ఈ పెట్టుబడితో హుస్టన్ లోని సర్వర్లను ఉత్పత్తి చేయటానికి కొత్త సౌకర్యాలను సృస్టిస్తామని, అమెరికాలోని 20 స్టేట్స్ లో కార్పొరేట్ సౌకర్యాలను కల్పిస్తామని తెలిపింది.

## నిలిచిపోయిన X సేవలు



మరోసారి X సేవలు నిలిచిపోయాయి. దేశవ్యాప్తంగా శనివారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ట్విట్టర్ సేవలు ఆగిపోయాయి. దాదాపు అరగంటపాటు సర్వర్ డౌన్ అయినట్టు పలువురు యూజర్స్ సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టులు పెట్టారు. X ఓపెన్ చేయగా.. "సమ్ థింగ్ వెంట్ రాంగ్, ప్లీజ్ ట్రై అగైన్" అని, "రిట్రై" అంటూ చూపించిందని వినియోగదారులు వాపోయారు. కాగా దీనిపై ట్విట్టర్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.


## రాయల్ ఎన్‌ఫీల్డ్‌ను తలదన్నే బైక్..

### హెూండా నుంచి ప్రీమియం క్రూయిజర్.. ధర ఎంతో తెలుసా?

హెూండా మోటార్‌సైకిల్ అండ్ ఆటోమొబైల్ ఇండియా HMSI చాలా కాలం వేచి ఉన్న తర్వాత భారతదేశంలో రెబెల్ 500ను విడుదల చేసింది. ఈ బైక్ ధరను రూ.5.12 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా నిర్ణయించారు. గురుగ్రామ్, ముంబై, బెంగళూరులోని ఎంపిక చేసిన బిగ్‌వింగ్ టాప్‌లైన్ డీలర్‌షిప్‌లలో బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి. డెలివరీలు జూన్ 2025లో ప్రారంభమవుతాయి. ఇది హెూండా నుండి వచ్చిన ప్రీమియం క్రూయిజర్ బైక్. భారతదేశంలో ఈ బైక్ రాయల్ ఎన్‌ఫీల్డ్ షాట్‌గన్ 650, సూపర్ మీటియర్ 650, కవాసకి ఎలిమినేటర్ 500 లతో పోటీ పడనుంది.

రెబెల్ 500 ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందింది. హెూండా తన ప్రీమియం మోటార్‌సైకిల్ పోర్ట్‌ఫోలియో విస్తరణలో భాగంగా భారతదేశంలో మొదటిసారిగా ప్రారంభించబడింది. బ్లాక్డ్-అవుట్ స్టైలింగ్‌తో కూడిన ప్రత్యేక రెట్రో క్రూయిజర్ డిజైన్‌ను కలిగి ఉన్న ఈ బైక్‌లో స్టీప్లీ రేక్డ్ ఫ్యూయల్ ట్యాంక్, రౌండ్ LED హెడ్‌ల్యాంప్, 690 mm తక్కువ సీటు ఎత్తు ఉన్నాయి. ఇది రైడింగ్‌ను సులభతరం చేస్తుంది. ఇది ఒకే స్టాండర్డ్ వేరియంట్,మ్యాట్ గన్‌పౌడర్ బ్లాక్ మెటాలిక్ రంగులో లభిస్తుంది.

**ఈ బైక్ ఇంజిన్ చాలా శక్తివంతమైనది:**
రెబెల్ 500 471cc లిక్విడ్-కూల్డ్ ప్యారలల్ ట్విన్-



సిలిండర్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది 8,500 RPM వద్ద 34 kW, 6,000 RPM వద్ద 43.3 Nm టార్క్‌ను అభివృద్ధి చేస్తుంది. ఈ ఇంజిన్ 6-స్పీడ్ గేర్‌బాక్స్‌కి జత చేయబడింది. ఇది బలమైన తక్కువ-ముగింపు టార్క్, రెవ్ రేంజ్ అంతటా మృదువైన డెలివరీ కోసం ట్యూన్ చేయబడింది. మోడు ఎగ్జాస్ట్ ఎగ్జాస్ట్ నోట్ తో క్రూయిజర్ ఆకర్షణను పెంచుతుంది.

**బైక్‌లో అద్భుతమైన ఫీచర్లు:**
ట్యూబులర్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించబడిన రెబెల్ 500లో టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్కులు, ట్విన్ రియర్ షోవా షాక్ అబ్జార్బర్‌లు ఉన్నాయి. బ్రేకింగ్ కోసం 296 mm ముందు, 240 mm వెనుక డిస్క్ బ్రేక్ సెటప్ ఉంది. దీనికి డ్యూయల్-ఛానల్ ABS మద్దతు కూడా ఉంది. దీనికి 16-అంగుళాల రిమ్‌లతో క్రూయిజర్ డన్‌లాప్ టైర్లు లభిస్తాయి. ఇది రైడర్ సమాచారం కోసం LCD డిస్ప్లేను కూడా కలిగి ఉంది.

ఎంపిక చేసిన నగరాల్లో బైక్‌లను కొనుగోలు:
రెబెల్ 500 ప్రతి హెూండా షోరూమ్‌లోనూ అందుబాటులో ఉండదు. ఇది గురుగ్రామ్, ముంబై, బెంగళూరులోని బిగ్‌వింగ్ టాప్‌లైన్ డీలర్‌షిప్‌ల ద్వారా విక్రయించబడుతుంది. బుకింగ్‌లను హెూండా బిగ్‌వింగ్ షోరూమ్‌లలో లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో చేయవచ్చు. భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ప్రీమియం మోటార్‌సైకిల్ విభాగంలో తనకంటూ ఒక ముద్ర వేయడానికి HMSI చేసిన ప్రయత్నం రెబెల్ 500.

## పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి

### -అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, మే 24(నినాదం):** పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శుక్రవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు,రాఘవాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ డి.వేణు తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇప్పటివరకు 13 వేల 500 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 3 వేల 500 క్వింటాళ్లు సైతం నాణ్యత ప్రమాణాలు రాగానే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సెంటర్ ఇంచార్జి కు సూచించారు. తడిసిన ధాన్యం ఆరబెట్టిన తర్వాత తేమ శాతం రాగానే తూకం వేసి కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన గన్ని బ్యాగులు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రాఘవాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అదనపు హమాలీలను ఏర్పాటు చేసి పెండింగ్ ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ 3 నుంచి 4 రోజులలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ



**.ఆసిఫాబాద్ , మే 24 (నినాదం న్యూస్):** వర్షాల కారణంగా రహదారి సంబంధాలు తెగిపోయి రాకపోకలు వీలుకాని గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. శనివారం మండలంలోని గోండ్ కొసారా వాగును పరిశీలించారు. కటౌట్ గ్రామానికి రాకపోకలు కష్టతరంగా మారుతాయని. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన వైద్య సేవలు. నిత్యవసర వస్తువుల సరఫరాలో ఎదురయ్యే సమస్యలను అధిగమించి సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని. తక్షణ చర్యలు చేపట్టాలని. త్రాగునీరు. విద్యుత్ సరఫరా. వైద్య సేవలకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

## తప్పిన పెనుప్రమాదం

- భారీ వర్షానికి కొట్టుకుపోయిన గుండి వంతెన ఆటో
- సురక్షితంగా బయటపడిన డ్రైవర్ ఇద్దరు ప్రయాణికులు



**.ఆసిఫాబాద్, మే 24 (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని గుండి పెద్దవాగు వద్ద శనివారం ఉదయం పెద్ద ప్రమాదం తప్పింది. గుండి ఆసిఫాబాద్ పెద్దవాగు పై తాత్కాలికంగా నిర్మించిన వంతెన శనివారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షాలతో వాగు ఉధృతంగా ప్రవహించడంతో వంతెన కొట్టుకుపోతున్న అదే సమయంలో గుండి నుంచి ఆసిఫాబాద్ వస్తున్న ఆటో డ్రైవర్ ప్రమాదాన్ని గమనించిన ఆటో డ్రైవర్లతో పాటు ఇద్దరు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఆటో మాత్రం వాగులో కొట్టుకుపోయిన. పెద్ద ప్రమాదం తప్పింది. అలాగే ఆసిఫాబాద్ మండలంలోని నందుపా పెద్దవాగు పై ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన సైతం కొట్టుకో వడంతో పరిసరా గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోయి.

## ఆకట్టుకున్న హరిణి కళ నైపుణ్యం

### -బ్రైటర్ మైండ్ ఏకాగ్రతతో మెదడుకు వ్యాయామం



**.సుల్తానాబాద్, మే 25(నినాదం న్యూస్):** హరిణి కళ్లకు గంతలు కట్టుకొని నిర్వహించిన కళ నైపు ణ్యత పలువురిని ఆకట్టుకుంది.ఏకాగ్రతతో ఏదైనా సాధించవచ్చునని,ఆత్మవిశ్వాసం మరింత రెట్టింపు అవుతుందని పెద్దపల్లి విద్యార్థిని హరిణి అన్నారు. శనివారం సుల్తానాబాద్ మండలం గర్రె పల్లి మోడల్ స్కూల్లో జరుగుతున్న ఆంగ్ల, ప్రధానో పాధ్యాయులు, ఎస్ జి టి ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం లో పెద్దపల్లికి చెందిన పదవ తరగతి వి ద్యార్థిని హరిణి కళ్ళకుగంతలుకట్టుకొని నిర్వ హించిన కార్యక్రమం అబ్బురపరిచింది. సాధారణం గా అంధులు స్పర్శ ద్వారా వస్తువులను గుర్తిస్తా రు. కాని హరిణి మాత్రం కనులకు గంతలు కట్టు కొని కేవలం వాసన, స్పర్శ ద్వారా రంగులను గు ర్తించడం, కాగితం పై వేసిన చిత్రాలను చెప్పడం, రాసిచ్చిన అక్షరాల ను చదవడం, ఐడి కార్డు ను వాసన చూసి సులువుగా చదవడం చూసి, ప లువురు అబ్బురపోయారు. ఈ సందర్భంగా హ రిణి మీడియాతో మాట్లాడుతూ, శ్రీ రామచంద్ర మిషన్ అప్పన్న పేట (పెద్దపల్లి) లో మంచిర్యాల వెంకట్ గురువు ఆశ్రమానికి వచ్చి పది రోజులు బ్రైటర్ మైండ్ శిక్షణ ఇచ్చాడని అన్నారు. ఈ శిక్ష ణ ద్వారా మనిషికి ఏకాగ్రత,మెదడు వ్యాయా మం, జ్ఞాపకశక్తి పెంపొందుతుందనిఅన్నారు. అ లాగే బ్రైటర్ మైండ్ శిక్షణ 5 నుండి15 సంవత్స రాల వారు తీసుకోవచ్చునని,వారికి చదువు పట్ల నైపుణ్యత సాధించడానికి ఎంతో గాను ఉపయో గపడుతుందనిఅన్నారు.

## స్త్రీనిధి రుణాల్లో వీఓఏ చేతివాటం

### -ఉన్నతాధికారుల తనిఖీల్లో రూ.12 లక్షలు స్వాహా చేసినట్లు వెల్లడి

**.కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 24(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల సమాఖ్యలో వీఓఏగా విధులు నిర్వహిస్తున్న కరుణాకర్ మహిళా సంఘాల నుంచి రుణ బకాయిలను వసూలు చేసి బ్యాంకులో చెల్లించకుండా రూ.12 లక్షలు స్వాహా చేసినట్లు అధికారుల తనిఖీల్లో వెల్లడయింది. శనివారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఐకేపీ డీపీఎం అన్నాజీ, స్త్రీనిధి ఆర్ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారులు కౌటాల మండల సమాఖ్యలో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. మహిళా సంఘాలు ప్రతీ నెల స్త్రీనిధి అప్పు వాయిదాల వారీగా చెల్లించినట్లు పలువురు మహిళలు తమ రశీదులను ఉన్నతాధికారులకు చూపించారు. దీంతో సమగ్ర విచారణ చేపట్టగా వీఓఏ మహిళా సంఘాలు తనకు ఇచ్చిన డబ్బులను బ్యాంకులో చెల్లించకుండా పక్కదారి పట్టించినట్లు అధికారులు గుర్తించారు. ఈ విషయంపై సదరు వీఓఏను అధికారులు ప్రశ్నించగా ఎలాంటి స్పందన లేకపోవడంతో మండల సమాఖ్య వీవోలతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు ఏపీఎం ముక్తేశ్వర్ తెలిపారు.

# దళితుల పేరుతో రాజకీయం చేయొద్దు

- శ్రీధర్ బాబుపై ఆరోపణలు నిరాధారం
- రాజకీయాల్లో విలువలు పాటించండి
- ఎంపీ వంశీకృష్ణ పై గజ్జెల కాంతం ఆగ్రహం



**.పెద్దపల్లి,మే 24(నినాదం న్యూస్):** పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ వ్యవహారశైలిపై తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాప అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జెల కాంతం తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.మంత్రి శ్రీధర్ బాబుపై వంశీకృష్ణ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని,వాటిని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.శనివారం పెద్దపల్లి విశ్రాంత భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గజ్జెల కాంతం మాట్లాడు తూ,వంశీకృష్ణ రాజకీయ ప్రస్థానంలో మంత్రి శ్రీధర్ బాబు పోషించిన కీలక పాత్రను విస్మరించడం హాస్యాస్పదం అన్నారు.శ్రీధర్ బాబు నాయకత్వ పటిమ,పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత వల్లే వంశీకృష్ణకు ఎంపీ టికెట్ లభించిందని గుర్తు చేశారు.శ్రీధర్ బాబు పట్టుబట్టి వంశీకృష్ణ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారని,ఇప్పుడు ఎంపీగా గెలిచిన తర్వాత వంశీకృష్ణ ఇవన్నీ మర్చిపోయి, మంత్రి శ్రీధర్ బాబుపై ధళిత నాయకుతో అసత్య ఆరోపణలు చేయడం దారుణం అని కాంతం ధ్వజమెత్తారు.రాజకీయాల్లో అవకాశాలు కల్పించిన వారిని విస్మరించడం,వారికి వ్యతిరేకంగా నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని ఆయన నొక్కి చెప్పారు.ఇది రాజకీయ విలువలకు విరుద్ధమని, ప్రజలు దీన్ని గమనిస్తున్నారని ఆయన హెచ్చరిం చారు. ఇటీవల గోదావరి సరస్వతి పుష్కరాల సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ చేసిన ఆరోపణలను గజ్జెల కాంతం తీవ్రంగా ఖండించారు.కొన్ని దళిత సంఘాలు, నాయకులతో కలిసి సరస్వతి పుష్కరాలకు వంశీకృష్ణ దళితుడైనందుకే ఆహ్వానించలేదని ఆరోపణలు చేయడం సిగ్గుచేటని,ఇది పూర్తిగా రాజకీయ లబ్ధి కోసమే చేస్తున్న నిరాధార ఆరోపణలని, దళితులను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం వంశీకృష్ణ మానుకోవాలని కాంతం హితవు పలికారు.మతపరమైన కార్యక్రమాలను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదని,ఇది సమాజంలో అనవసర విభేదాలను సృష్టిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దళితుల పేరుతో రాజకీయాలు చేయడం వల్ల నిజమైన దళిత సమస్యలు పక్కదారి పడతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.దళిత సమాజం పట్ల వంశీకృష్ణకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే,వారి సంక్షేమం కోసం పాటుపడాలని కాంతం సూచించారు.ఇలాంటి అసత్య ఆరోపణలతో దళితుల మధ్య విభేదాలు సృష్టించవద్దని ఆయన హెచ్చరించారు.శ్రీధర్ బాబు ఎప్పుడూ కుల,మతాలకు అతీతంగా ప్రజల సంక్షేమం కోసమే పనిచేశారని, దళితుల అభివృద్ధికి ఆయన అనేక కార్యక్రమాలు చేపట్టారని కాంతం గుర్తుచేశారు. శ్రీధర్ బాబు దళిత బంధు,దళితులకు విద్య,ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించా రని, ఆయన నిస్వార్థ సేవలను వంశీకృష్ణ గుర్తించాలని అన్నారు.దళితుల అభివృద్ధికి పాటుపడే వారిని అగౌరవపరచడం తగదని ఆయన స్పష్టం చేశారు. వంశీకృష్ణ తన తీరు మార్చుకుని, బాధ్యతాయుత మైన ఎంపీగా వ్యవహరించాలని,ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని గజ్జెల కాంతం సూచించారు. నిరా ధార ఆరోపణలతో కాలం గడప కుండా, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని, హితవు పలికారు.లేనిపక్షంలో ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.ఈ సమా వేశంలో కోంద్ర స్వరూప, మల్యాల తిరుపతి, మంథని కరుణ కృష్ణ, మంథని సత్యం,బూడిద శంకర్, అక్కపాక సంపత్,తోకల మల్లేష్,రొడ్డ రాజే శ్వర్ రావు,అక్కపాక సది,ఇరుగురాళ్ళ మహేందర్, సాట్ల అమరజ్యోతి,పులిపాక శ్రీనివాస్, క్యాదాసి ప్రభాకర్,సుద్దాల లక్మన్, గజ్జల ఆనంద్ రావు, నీరుకుల్ల అనిల్, భీమరపు సతీష్,తప్పట్ల అంజమ్మ, మైసాని మనోహర్,చాట్లా రాజమల్లు, కల్వల ప్రకాష్, రేణుకుంట్ల దుర్గయ్య, సముద్రాల అజయ్,మీసాల సాయిలు,గడ్డం నాగరాజు,మీసాల సాయిలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకుల నిరసన

**.చెన్నూర్ మే 24 (నినాదం న్యూస్):** తెలంగాణాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతీ పుష్కరాలకు పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణను ఆహ్వానించకుండా, ఫోటో పెట్టకుండా అవమాన పరచడం పట్ల నిరసన వ్యక్తం చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు చెన్నూర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు.దళిత ఎంపీ అయిన గడ్డం వంశీ కృష్ణ ఫోటో పెట్టకుండా ఆహ్వానించకుండా స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అవమానించారని ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని డిమాండ్. ప్రోటోకాల్ పాటించకుండా దళిత ఎంపీ వంశీ కృష్ణను అవమానపరచిన దేవాదాయ శాఖ చీఫ్ సెక్రటరీని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు అసం పల్లి శ్రీనివాస్, స్తానిక అంబేద్కర్ సంగం అధ్యక్షులు తగరం వెంకటి.జనగామ తిరుపతి కాంగ్రెస్ డిడిసి మెంబర్. లింగంపల్లి మహేష్.చెన్నూర్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ



నాయకులు దుర్గం వెంకటి.దాసరి కమలాకర్ భీమ్ మధు వేల్పుల శ్రీనివాస్ రావుల తిరుపతి చెడం మదు కుమ్మరి రమేష్ కొండ గుర్ల మధుకర్ సెగ్గెం గట్టయ్య సోదరి రాజయ్య అసంపల్లి మెహన్ అకుదరి రమేష్ అరేపల్లి సారయ్య సునాత్కరి మధుకర్ కెమెరా సంపత్ దెబ్బ రామన్న తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమా?



**.మంచిర్యాల ప్రతినిధి, మే 24(నినాదం న్యూస్):** ఇండస్ట్రి యల్ పార్కు పేరుతో దళితుల వద్ద ఎమ్మెల్యే సాగర్ రావు, అధికారులు అన్యాయంగా భూములు లాక్కుంటున్నారని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ఆరోపించారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి, కాంగ్రెస్ హయాంలో అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమంటూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు సవాల్ విసిరాడు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు విషయంలో పోచంపాడు గ్రామ శివారులోని వేంపల్లి, ముల్కల్ల గ్రామాలకు చెందిన దళిత సోదరుల, బీసీ సోదరుల, భూములను ఎకరం చొప్పున రూ. 13.50 లక్షలు చొప్పున తక్కువ ధర కు నష్ట పరిహారం చెల్లించి అధికారులు,అధికార పార్టీ నాయకులు బెదిరించి వారి భూములను లాక్కోవడం జరిగింది అన్నారు. బాధితులకు ఇవ్వవలసినంత డబ్బు(నష్టపరిహారం) న్యాయంగా చెల్లించి, ఆ స్థలంలో ఇండస్ట్రియల్ పార్క్ చేస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. భయపెట్టి, బెదిరించి వాళ్ల దగ్గర నుంచి అన్యాయంగా భూములు గనుక తీసుకుంటే, రేపు మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మేము దళిత, బీసీ సోదరులకు అండగా ఉంటా మని తెలిపారు. ఇప్పుడు ఎవరైన అక్కడ భూములు కొనుగోలు చేసిన,అట్టి భూములను మళ్ళీ దళిత,బీసీ సోదరులు వారి ఆధీనంలోకి తీసుకుంటార ని తెలిపారు.ఈ రోజు అక్కడ భూమి విలువలో 30% డబ్బు ప్రభుత్వాన్ని కట్టి, మిగతా 70% శాతం డబ్బు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇచ్చి మీరు భూములు కొనుగోలు చేస్తే,భవిష్యత్తులో మీరు కట్టిన డబ్బులు మీకు తిరిగి రావు అన్నారు,ఒకవేళ మీరు చెల్లించకపోతే ఆ భూమిని వాళ్ళ ఆక్రమిం చుకుంటారు వారికి బిఆర్ఎస్ ప్రభుత్వంలో పోలీసులు,వివిధ శాఖల అధికారులు పూర్తిగా అండగా ఉంటారు అని అన్నారు. ఇంతే కాదు మీకు ఇప్పుడే తెలియజేస్తున్నాను అన్యాయానికి మీ రు కొమ్ముగాసి, పేదవాళ్ల ను రోడ్డున పడేసి,మీరు అక్కడ వ్యాపారం చేసి డబ్బులు సంపాదించుకుంటామని అంటే ఇది సరైన పద్ధతి కాదు అని అన్నారు. భవిష్యత్తులో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దళిత,బీసీ సోదరులకు ఆ రైతులకు భూమి యజమానులకు న్యాయం జరిగేంత వరకు మా సహకారం ఉంటుంది అనే విషయాన్ని మరొక్కసారి సూటిగా మీడియా ద్వారా తెలియజేస్తున్న అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ గారు పట్టణ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు,కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది..

## ద వైట్ టీ షర్ట్ ఇనీషియేటివ్‌లో పాల్గొన్న మొహమ్మద్ ఇలియాజుద్దీన్

- మంచిర్యాల జిల్లాలోని ఏకైక నాయకుడిగా చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ఇలియాజుద్దీన్



**.చెన్నూర్ మే 24 ( నినాదం న్యూస్):** లీడర్ ఆఫ్ అపోజిషన్ రాహుల్ గాంధీ పైలెట్ ప్రాజెక్టు క్రింద హైదరాబాద్ లోని బాలవి కాస కేంద్రంలో స్టేట్ లెవెల్ సంవిధాన్ లీడర్షిప్ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లాలోని ఏకైక నాయకుడిగా చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ మే 22 నుండి 24 వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన ద వైట్ టీ షర్ట్ ఇనీషియేటివ్ క్యాంపులో పాల్గొని యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సయ్యద్ ఖాలిద్ అహ్మద్, తెలంగాణ యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ జక్కిడి శివచరణ్ రెడ్డి గార్ల చేతుల మీదుగా పార్టిస్పేషన్ సర్టిఫికెట్ పొందడం జరిగింది ఇందులో భాగంగా నియోజకవర్గ నాయకులు గ్రామస్తులు ఇలియాజుద్దీన్ కు అభినందనలు తెలిపారు...

## ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం



**.కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 24(నినాదం న్యూస్)** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 60 లక్షల విలువచేసే 20 క్వింటల్లా నకిలీ పత్తి విత్తనాలు జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ స్వాధీన పరుచుకున్నట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ కాగజ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో తెలిపారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు శనివారం కాగాజ్నగర్ కు చెందిన కొత్తపల్లి సదాశివ అనే వ్యక్తి నకిలీ బీటీ విత్తనాలను జిల్లాలో అమ్ముతున్నడన్న సమాచారం మేరకు ఉదయం పెద్దవాగు దగ్గర అనుమానంగా వెళ్తున్న ఐచెర్ వ్యాన్ ఏపీ 39 టీవై 9741 ను ఆపి తనిఖీ చేయగా అందులో 20 క్వింటాళ్ల (సుమారు 60 లక్షలు విలువ )ప్రభుత్వ నిషేధిత నకిలీ బీటీ 3 రకం విత్తనాలు దొరికాయని ఎస్పీ తెలిపారు. కొత్తపల్లి సదశివ్ ను విచారించగా కరీంనగర్ జిల్లా మల్రిగడ్డ కి చెందిన వేణుగోపాల్ రెడ్డి అనే వ్యక్తి సంతోష్ ద్వారా ఒక వాహనం లో పంపినట్లు తెలిపారు.నిందితుల వివరాలను ఎస్పీ వెల్లడించారు. కొత్తపల్లి సదశివ్, కాగజ్ నగర్, పుప్పాల లక్ష్మణ్ ( డ్రైవర్), కర్నూల్ జిల్లా, ఆదోని, సంతోష్ కిషోర్, మహారాష్ట్ర, ఆహేరికి చెందిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. మరో వ్యక్తి వేణుగోపాల్ రెడ్డి, (రాజన్న సిరిసిల్ల జిల్లా, చందుర్తి మండలం, మల్రిగడ్డ) పరారి లో ఉన్నాడని, త్వరలో పట్టుకుంటామని ఎస్పి తెలిపారు. ఇంతటి భారీ మొత్తంలో నకిలీ పత్తి విత్తనాలు స్వాధీన పరుచుకోవడంలో ముఖ్యపాత్ర పోషించిన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు గాని, నకిలీ ఏ విత్తనాలైనా సరఫరా చేసే వారిపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ఎస్పీ డివి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డిఎస్పి రామానుజం, టాస్క్ స్ఫోర్ట్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, కాగజ్నగర్ రూరల్ సిఐ శ్రీనివాసరావు, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ వెంకటేష్, కాగజ్నగర్ రూరల్ ఎస్సై సందీప్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది మధు, రమేష్, మహమ్మద్, దేవేందర్, సంజీవ్, హెూంగార్డ్ శేఖర్ , ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి



**.మంచిర్యాల ప్రతినిధి, మే 24(నినాదం న్యూస్):** ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. శనివారం మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని మంచిర్యాల గోదావరి తీరాన ఉన్న మాతా శిశు ఆసుపత్రి ను సందర్శించి రోగులు, డాక్టర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని పేర్కొన్నారు.

## ఉపాధ్యాయుల పాత్ర కీలకం



**.మంచిర్యాల ప్రతినిధి, మే 24(నినాదం న్యూస్):** విద్యార్థుల ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రంగు వేణు కుమార్ పేర్కొన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల యందు విద్యాశాఖ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రభుత్వ హిందీ పండిత్ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ యందు చివరి రోజు ఆయన పాల్గొని హ్యూమన్ ట్రాఫికింగ్ (మానవ అక్రమ రవాణా) అనే అంశంపై ట్రైనింగ్ సెషన్ తీసుకొని ఉపాధ్యాయులకు అవగాహన, నివారణ చర్యలు మరియు పలు చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయులు అడ్వకేట్ అండ్ సైకాలజిస్ట్ రంగు వేణు కుమార్ మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జ్ రాజ్ కుమార్, నీలేష్ మాచల్, ఎస్ నాగోరావ్, ఎం రమణయ్య, రంజిత బారాయ్, సుమన చైతన్య, శ్రీదేవి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 26న లైసెన్స్డ్ సర్వేయర్లకు శిక్షణ

**.మంచిర్యాల ప్రతినిధి, మే 24 (నినాదం న్యూస్):** జిల్లా కేంద్రంలోని శ్రీఉషోదయ ఉన్నత పాఠశాలలో ఈ నెల 26న ఉదయం 10 గంటల నుండి మొదటి బ్యాచ్ కోసం ఎంపిక చేయబడిన లైసెన్స్డ్ సర్వేయర్ల అభ్యర్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా సర్వే, భూరికార్డుల ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ ఎస్.ఎస్.సి., విద్యార్హత, కమ్యూనిటీ సర్టిఫికెట్లు నిజ ప్రతులతో పాటు ఒక సెట్ నకలు ప్రతులతో సకాలంలో హాజరు కావాలని సూచించారు. సివిల్ సర్జన్ చే జారీ చేయబడిన శారీరక ధృఢత్వ ధృవీకరణ పత్రాన్ని కూడా సమర్పించాలని తెలిపారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు టీచర్ కృషి చేయాలి

### -జిల్లా బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేష్



**ఆసిఫాబాద్,మై 24 (నినాదం న్యూస్):** బాల్య వివాహాల నిర్మూలన కు ఉపాధ్యాయులు తమవంతు కృషి చేయాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేష్ కోరారు. శనివారం ఆసిఫాబాద్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఫోక్స్ చట్టం 2012 పైగా ఉపాధ్యాయు లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పాఠశాలల్లో జరిగే లైంగిక దాడుల నుంచి పిల్లలు తమను తాము రక్షించుకొనేందుకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ పై అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే ఫోక్స్ చట్టంలోని అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ఉపాధ్యాయు లు బాలల సంరక్షణలో తమవంతు పాత్ర పోషించాలని ఆయన కోరారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

ఆదివారం । తెలంగాణ
25 । మే । 2025
www.ninadam.co.in



మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా పిలవబడే వెలుగుల సిటీ 'రామగుండం' ముగిసిన జాతరలా ఎందుకుమారింది. కార్పోరేషన్ స్థాయిలో ఉండి కనీస సదుపాయాలులేని దుస్తితి ఎందుకు ఏర్పడింది. పాలించిన ప్రజాప్రతినిధుల నెందరినో ఐశ్వర్యవంతులను చేసి తానెందుకు అందవిహీనంగా మారింది. ఈ తరహా సందేహాలకు సమాధానం దొరకాలంటే ఓసారి రామగుండాన్ని సందర్శించాల్సిందే.

సానుభూతితో ఒకరు... అండర్ గ్రౌండ్ డ్రైన్ల పేరుతో మరొకరు.. ఉద్యమం పేరుతో ఇంకొకరు. గత పాలకులు రామగుండాన్ని మరుగుజ్జును చేయగా, ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ ఎంట్రీ రామగుండం బ్యూటీకి దారులు వేసింది. సొంతగడ్డకు ఏదో చేయాలనే తన ఆశయం ప్రగతికి ప్రాణం పోసింది. కళ తప్పిన కోల్ సిటీని బ్యూటీ సిటీగా మార్చేందుకు రాజ్ ఠాకూర్ చేస్తున్న కృషిపై 'నినాదం' ప్రోత్సాహక కథనం.



**- రవికుమార్ పూసాల (నినాదం గోదావరిఖని)**

# కోల్ సిటీ... ఇక బ్యూటీ..!

## రామగుండానికి సుందర శోభ...

### జీరో ప్రమాద నగరంగా రోడ్ల విస్తరణ - కావనుకున్నవన్నీ అవుతున్న వైనం

### పాలకులతోనే పతనం..



విశాలంగా మారిన బట్టలబజారు రోడ్డు

పక్కనే ఉన్న మంచిర్యాల, పెద్దపల్లి జిల్లా కేంద్రాల ప్రజలు వ్యాపార, వాణిజ్య ఎంటర్ టైన్ మెంటు కోసం గతంలో గోదావరిఖని పైనే ఆధారపడేవారు. సింగరేణి, ఎన్టీపీసీ, బసంత్ నగర్ సిమెంటు ఫ్యాక్టరీ మొదలగు ఇండస్ట్రీలకు చెందిన ఉద్యోగ, కార్మికులతో పాటు ఇరుగు, పొరుగు ప్రాంతాల ప్రజల రాకతో ఖని పట్టణం కిక్కిరిసిపోయేది.తద్వారా నిత్యం స్థానికంగా కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగేవి. కొంతకాలంగా ఇరుకు రోడ్లతో వ్యాపారాలు సన్నగిల్లాయి. కుటుంబంతో సహా షాపింగ్‌కు వస్తే వాహనాలు ఎక్కడ పెట్టుకోవాలో కూడా తెలియని పరిస్థితి. మనిషిని మనిషి చూసు కుంటూ లక్ష్మీ నగర్‌లో తిరగాల్సిన వైనం ఉండేది. దీంతో తప్పనిసరిగా అన్ని ప్రాంతాలలో రోడ్ల వెడల్పు చేయాల్సి వచ్చింది.

### బ్యూటీ ఆవిష్కరణ...

నగరంలో ప్రస్తుతం కేవలం 10 ఫీట్ల విస్తీర్ణంగల పలు రహదారులన్నీ 30 ఫీట్లకు విస్తరించారు. లక్ష్మీనగర్ ప్రధాన రహదారి, గణేష్ నగర్‌టు లక్ష్మీనగర్ వరకు, అశోక ప్రింటింగ్ ప్రెస్ బట్టల బజారు రోడ్డు, స్థానిక ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలో రాజీవ్ రహదారి ఇరువైపులా సర్వీసురోడ్డు ఏర్పాటు కోసం క్వార్టర్ల తొలగింపు,మరో రెండు రోజుల్లో అంబికా హాస్పిటల్ గల్లీ సైతం 30 ఫీట్లకు విస్తరణ కాబోతోంది. అదేవిధంగా పోచమ్మ మైదానంలోని మూడు అక్రమ నిర్మాణాల తొలగింపు, చుట్టుపక్కల గల 2 నుండి 3 క్వార్టర్లను తొలగించి తిలక్ నగర్ చౌరస్తా ఆధునీకరణ చేస్తున్నారు.



విస్తరణ అనంతరం లక్ష్మీనగర్ ప్రధాన రహదారి

### రాజ్‌కు ప్రశంసలు...



గోదావరిఖనిలోని రోడ్లు, గల్లీలు ఇక ఇంతేనా అని అనుకున్న పరిస్థితుల్లో.. కావనుకున్న అభివృద్ధి పనులన్నీ చేస్తున్నాడం టూ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ను ప్రజలు ప్రశంసిస్తున్నారు. 2014 లో రాజీవ్ రహదారి నిర్మాణం అనంతరం స్థానిక ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలో సర్వీసు రోడ్డు లేక అనేక ప్రమాదాలు సంభవించాయి. దీంతో ప్రయాణ ప్రాంగణం కాస్త ప్రమాద కేంద్రంగా మారింది. ఈ క్రమంలో ఇక్కడ జరిగిన రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది వాహనదారులు చనిపోగా, మరికొందరు మేజర్ ఇంజూరీ అయి మంచానికే పరిమితమయ్యారు. కాగా ఈ పరిస్థితికి కారణమైన ఇక్కడి నిర్మాణాలను తొలగించటం గత పాలకులతో సాధ్యపడలేదు. ఇటీవలి కూల్చివేతలతో ఎట్టకేలకు సమస్య తీరనుంది. కాగా మార్కండేయకాలనీ రాజేష్ థియేటర్ ప్రక్కనగల రామాంజనేయ బార్ కు చెందిన బిల్డింగ్ కొంతభాగం రోడ్డు మార్జిన్ లో ఉండి రాకపోకలకు అంతరాయంగా మారింది. ఎన్నో ఏళ్లుగా సాధ్యం కాని దీని తొలగింపు ప్రస్తుతం సాధ్యపడింది.

### ఓసీ 5 లేకుంటే...

ఇక కొత్తగా ఈ మధ్య తవ్వకాలు జరిపిన ఓపెన్ కాస్ట్ ఐదవ గని వల్ల ఆ చుట్టుపక్కల ప్రాంతాన్ని ప్రజలు ఖాళీ చేశారు. అంతకుముందున్న ఓసి లతో దుమ్ము ధూళి బాధలు చాలా కాలంగా అనుభవించిన ప్రజలు ఓసి ఫైవ్ వల్ల ఇక భరించలేమంటూ వెళ్లిపోయారు. దీంతో కాస్త జనవాసాలు ఖాళీ అయ్యాయి. ఇక అభివృద్ధి పరంగా, ఎంటర్టైన్మెంట్ పరంగా వైద్య పరంగా పక్కనే ఉన్న మంచిర్యాల పుంజుకోగా, రామగుండం నుంచి ఇటు మంచిర్యాల అటు పెద్దపల్లి వైపు వెళ్లే ప్రజలు ఎక్కువయ్యారు. దీంతో గోదావరిఖని, రామగుండం అభివృద్ధిపై నీలి నీడలు కమ్ముకున్నాయి. రాజ్ ఠాగూర్ పట్టుదలతో, సింగరేణి షేప్ నిధులు ఇక్కడే కేటాయించే విధంగా యాజమాన్య సహకారంతో గోదావరిఖని ప్రధాన రహదారులన్నీ ప్రస్తుతం విశాలంగా మారాయి. సామాన్య ప్రజలకు ఆర్థికంగా ఇబ్బందులు ఉంటున్నప్పటికీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుంటే ఈ అభివృద్ధి పనులు తప్పనిసరి అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



ఆర్టీసీ బస్టాండు ముందు విశాలంగా మారిన రహదారి

# అభివృద్ధికి ఆమడ దూరంలో.. వైరా మున్సిపాలిటీ

ఉపాధి పనులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు.

వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి.

సీతారామ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు సిపిఐ(ఎం) వినతి.

వైరా మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టిపెడతాను.

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ



**వైరా మే 24 (నినాదం న్యూస్) :** వైరా మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. సిపిఐ (ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం బృందం శనివారం వైరాలో జరిగిన జాబ్ మేళాలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వైరా నియోజకవర్గ కేంద్రంలోని మౌలికమైన సమస్యలు పరిష్కారానికి నిధులు కేటాయించాలని, ఏన్కూర్ మండలంలో సీతారామ ప్రాజెక్టు లింకు కెనాల్ కింద భూములు కోల్పోయిన రైతులకు పెండింగులో ఉన్న నష్టపరిహారం డబ్బులు విడుదల చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ 2018 ఆగస్టు 2న సోమవారం మేజర్ గ్రామ పంచాయతీలో ఐదు గ్రామాలను విలీనం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైరా మున్సిపాలిటీని ఏర్పాటు చేసి నేటికీ ఆరు సంవత్సరాల తొమ్మిది నెలల 22 రోజులు కావస్తుందని, నాటి నుండి నేటి వరకు వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని, మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత ఉపాధి పనులు లేక గ్రామీణ ప్రజలు ఉపాధిని కోల్పోయారని, ఇంటర్నల్ రోడ్లు, డ్రైనేజీలు లేక వర్షాకాలంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,కావున వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరారు. అదేవిధంగా మధిర రోడ్డులో ఇందిరమ్మ కాలనీకి కరకట్ట నిర్మాణం చేపట్టాలని, మున్సిపాలిటీ పరిధిలో మిడిల్ కరెంట్ పోల్స్ వేయాలని, హనుమాన్ బజార్, బీసీ కాలనీ స్మశాన వాటిక రోడ్డు ఏర్పాటు చేయాలని, పల్లిపాడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద శాశ్వత డ్రైనేజీ నిర్మాణం చేయాలని, వైరా రింగ్ రోడ్డు నుండి కొత్తగూడెం రోడ్డు ఐ.బి కాల్వ వరకు ఇరుప్రక్కలా డ్రైనేజీ నిర్మించాలని, వైరా రింగ్ రోడ్డు నుండి మధిర రోడ్డుకు ఐ.బి కాల్వ వరకు ఇరుప్రక్కలా డ్రైనేజీ నిర్మాణం ఏర్పాటు చేయాలని, దళితులు ఎక్కువగా ఉన్న వైరా నియోజకవర్గ కేంద్రంలో కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని, అసంపూర్తిగా ఉన్న షాదీఖానా, గిరిజన భవనంలను నిర్మించాలని, అసంపూర్తిగా ఉన్న వెజ్ మార్కెట్ పనులు ప్రారంభించాలని వైరా నియోజకవర్గ కేంద్రంలోని పలు రకాల సమస్యలను ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వివరించారు. ప్రత్యేక నిధులను మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాలని, ప్రారంభించిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతానని, ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రత్యేకంగా అదనపు నిధులు మంజూరు చేపించి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని, సీతారామ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణి, సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, వైరా పట్టణ కమిటీ సభ్యులు కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు రైతులు బాణోత్ రవి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## ప్రభాస్.. సో కూల్ మ్యాన్

### మాళవిక ఆసక్తికర వ్యాఖ్యలు






పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి మాళవిక షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆమె చేసిన కామెంట్లు ఇప్పుడు సోషల్ మీడి యాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. వీరిద్దరూ కలిసి ది రాజాసాబ్ మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రభాస్ గురించి బయట విని నిజం గా అతను చాలా సైలెంట్‌గా ఉంటాడేమో.. ఎలా మాట్లాడాలి అనుకుంటూ ఉన్నాను. కానీ నా అంచనాలు పూర్తిగా ఫెయిల్ అయింది. ఎందుకంటే ప్రభాస్ చాలా సింపుల్‌గా అందరికీ సరదాగా ఉంటారు. అంత పెద్దస్టార్ అయినా సరే ఎలాంటి ఫ్రాడ్ ఉండదు. అందరితో కలిసి సరదాగా మాట్లాడు తూ కనిపిస్తారు. ఆయన సెట్‌లో ఉన్నంత సేపు సందడిగా ఉంటుంది. అస్సలు బోర్ కొట్టదు. జోక్స్ వేసి నవ్విస్తారు. ఎలాంటి వారిని అయినా ఒకే విధంగా పలకరిస్తారు' అంటూ చెప్పుకొచ్చింది మాళవిక. త్వరలోనే రాజాసా బ్ టీజర్ రిలీజ్‌అయ్యే అవకాశాలు ఉన్నాయని అంటూ తెలిపింది. మారుతి డైరెక్షన్‌లో వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఫస్ట్ టైమ్ ఇందులో ప్రభాస్ హర్రర్ సినిమాలో కనిపిస్తున్నారు. రీసెంట్ గానే డబ్బింగ్ వర్క్ స్టార్ట్ అయింది. త్వరలోనే టీజర్ వస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి.

## బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ కన్నుమూత

### సంతాపం తెలిపిన జూనియర్ ఎన్టీఆర్ తదితరులు



బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ (54) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న ఆయన ముంబయిలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారని కుటుంబసభ్యులు, సన్నిహితులు ఈ విషయాన్ని తెలియజేశారు. ముకుల్ దేవ్ మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందంటూ సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ముకుల్ దేవ్‌తో ఉన్న అనుబంధాన్ని టాలీవుడ్ హీరో ఎన్టీఆర్ గుర్తుచేసుకున్నారు. ముకుల్ మరణించడం బాధాకరం.'అదుర్స్'లో ఆయనతోపాటు– వర్క్ చేసినప్పుడు ఆయన నిబద్ధత తెలిసింది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నా అని ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు. ముకుల్‌ను గుర్తుచేసుకుంటూ బాలీవుడ్ ప్రముఖులు పోస్టులు పెడుతున్నారు. ఆయన ఇక లేరనే విషయాన్ని నమ్మలేకపోతున్నట్లు– మనోజ్ బాజ్‌పాయ్ విచారం వ్యక్తం చేశారు. గొప్ప కళాకారుడని.. కాలం ఆయన్ని త్వరగా తీసుకెళ్లిపోయిం దన్నారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ముకుల్ ఆత్మకు శాంతి చేకూరాలని సోనూసూద్ పోస్ట్ పెట్టారు. 'సింహాద్రి', 'సీతయ్య', 'మాస్' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన నటుడు రాహుల్ దేవ్ సోదరుడే ముకుల్. సీరియల్ నటుడిగా కెరీర్‌ను మొదలుపెట్టిన ముకుల్ పలు హిందీ సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. 'దస్తక్'తో నటుడిగా వెండితెరకు పరిచమైన ఆయన బాలీవుడ్‌లోనే కాకుండా తెలుగు, పంజాబీ, కన్నడ చిత్రాల్లోనూ నటించారు. రవితేజ హీరోగా నటించిన 'కృష్ణ'తో విలన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యా రు. ఆ సినిమా తర్వాత 'కేడి', 'అదుర్స్', 'సిద్ధం', 'మనీ మనీ మోర్ మనీ', 'నిప్పు', 'భాయ్' చిత్రాల్లో నటించారు. 2022లో విడుదలైన 'అంత్ ది ఎండ్' తర్వాత ఆయన సినిమాల్లో కనిపించలేదు.

## జూన్ 1 నుంచి థియేటర్ల బంద్ లేదు

### కావాలనే కొందరు తప్పుడు ప్రచారం

జూన్ 1వ తేదీ నుంచి తెలుగు రాష్ట్రాల్లోసినిమా థియేటర్ల బంద్ ఏమీ లేదని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రకటించింది. థియేటర్లకు కూడా పర్సంటేజీ విధానం అమలు చేయాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో శనివారం ఫిల్మ్ ఛాంబర్‌లో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లతో నిర్మాతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం సమావేశానికి సంబంధించిన వివరాలను ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్ వెల్లడించారు. థియేటర్ల బంద్ అనేది తప్పుగా చిత్రీకరించారు. చర్చలు జరగకపోతే, జూన్ 1వ తేదీ నుంచి అలాంటి నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందన్నది మాత్రమే నిజం. కానీ, అందరూ థియేటర్లు మూసి వేస్తారన్న సమాచారాన్నే ప్రచారం చేశారు. ప్రస్తుతం అలాంటిదేమీ లేదు. కేవలం ఒక్క సినిమాను దృష్టిలో పెట్టుకుని థియేటర్‌లను బంద్ చేస్తున్నామనడం సరికాదు. కొన్ని వార్తలు బిజినెస్‌ను దెబ్బతీస్తాయి. చిత్ర పరిశ్రమలో వంద సమస్యలు ఉన్నాయి. అన్నీ ఒకదానితో ఒకటి కనెక్ట్ అయి ఉన్నాయి. వాటిని ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ రావాలి. థియేటర్ల పర్సంటేజీ విషయమై కొన్నేళ్లుగా ఎలాంటి చర్చ జరగలేదు. ప్రస్తుతం జరుగుతోంది. తర్వాత రోడ్ మ్యాప్ ఏంటనేది నిర్ణయిస్తాం. మూడు సెక్టార్ల నుంచి కమిటీ వేస్తున్నాం. నిర్ణీత సమయంలోగా సమస్యలు పరిష్కరించుకుంటాం. ఈనెల 30న జరిగే సమావేశంలో కమిటీ ఎవరనేది నిర్ణయిస్తాం అని వివరించారు. అయితే థియేటర్ల బంద్ ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్, దాని ప్రతినిధుల నుంచి వచ్చే సమాచారమే అధీకృతం. దానికి మేము సమాధానాలు చెబుతాం. ఫిల్మ్ ఛాంబర్‌లో ఏం జరుగుతుందో తెలుసుకోకుండా రాయడం సరికాదన్నారు. . ఏపీ మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి ఇండస్ట్రీలోని సమస్యలను వివరిస్తామని ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్ అన్నారు.

## ఎత్తిపోతల పథకం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### లిఫ్ట్ ద్వారా 5000 ఎకరాలకి శాశ్వతంగా సాగునీరు

### రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**కోదాడ(అనంతగిరి), మే 24 (నినాదం న్యూస్):** రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం అనంతగిరి మండలం శాంతినగర్ లోని పాలేరు వాగుపై 52 కోట్ల రూపాయలతో నిర్మించే రాజీవ్ శాంతి నగర్ ఎత్తి పోతల పథకంను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చే శాంతి నగర్ లిఫ్ట్ ని ప్రారంభించటం జరిగిందని 2016 తరువాత లిఫ్ట్ పని చేయటం లేదని గత ఆగస్టు 30 న వచ్చిన వరదతో పుంపు హౌస్ దెబ్బ తినదని తెలిపారు.ఎంత పెద్ద వరద ఉధృతినైనా తట్టుకునేలా శాశ్వతంగా ఉండేలా గత పంపు హౌస్ కంటే 3 మీటర్ల ఎత్తులో రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ నిర్మించటం జరుగుతుందని దీని ద్వారా అనంతగిరి మండలంలోని 7 గ్రామాలలో 3129 ఎకరాలు, కోదాడ మండలం లోని 3 గ్రామాల పరిధిలో 1781 ఎకరాలు మొత్తం 5000 ఎకరాలు తీవ్ర కరవు వచ్చిన పాలేరు వాగు నుండి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకొని రావటం జరుగుతుందని తెలిపారు. పాలేరు రిజర్వాయర్ కి సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు,అలాగే మున్నేరు నీరు ని పాలేరుకి తరలించి సాగు నీరు వదలటం జరుగుతుందని తెలిపారు. శాంతి నగర్‌లో పాలేరు వాగుపై ఇప్పుడు ఉన్న చెక్ డ్యామ్ వల్ల ఉపయోగం లేదని మరొక చెక్ డ్యామ్ నిర్మిస్తామని అన్నారు. రైతులకి పైపులు భూమికింద నుండి పోయిన నష్టపరిహారం చెల్లిస్తామని, ఎత్తి పోతల పథకానికి, చెక్ డ్యామ్ కి రాజకీయాలకి తావు లేకుండా రైతులు సహకరించాలని మనం అందరం కలిసి అద్భుతమైన ఎత్తిపోతల పథకం నిర్మించుకుందాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,ఆర్డీవో సూర్యనారాయణ, లిఫ్ట్ ఇరిగేషన్ సీఈ రమేష్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ హిమబిందు, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి కొనతం ఉమా, గునుకుల గోపాల్ రెడ్డి పేరు,బుర్ర పుల్లారెడ్డి, కొండపల్లి వాసు, డేగ కొండయ్య, గుర్రం వెంకటరెడ్డి, బుర్ర నరసింహారెడ్డి, రాఘవరెడ్డి, కిరణ్ రెడ్డి, బద్దం కృష్ణారెడ్డి, నాగుల మీరా, దస్తగిరి,రైతులు పాల్గొన్నారు.

## లారీలు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి

నినాదం కథనానికి స్పందన



**మణుగూరు మే 24 (నినాదం న్యూస్):** మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో సాంబయ్య గూడెం రాజారం చిక్కుడు గుంట భద్రాద్రి పవర్ ప్లాంట్ ఏరియాలో, ప్రధాన రహదారిపై లారీలు నిలుపుదల చేసి ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి హెచ్చరించారు. నాలుగు గంటలు ట్రాఫిక్ జామ్ నినాదం పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన స్థానిక పోలీసులు శనివారం మణుగూరు పోలీస్ స్టేషన్లో జరిగిన లారీ ఓనర్లు, ఇసుక కాంట్రాక్టర్లు, 14 టైర్ లారీ యజమానులు, కోల్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ తో రోడ్డు సేఫ్టీ మరియు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఇసుక కోరి కాంట్రాక్టర్లు సంబంధించిన లారీలు రోడ్లపై అడ్డదిడ్డంగా పార్క్ చేయటం వల్ల ముఖ్యంగా మణుగూరు నుంచి ఏడూళ్ల బయ్యారం వెళ్లే ప్రధాన రహదారిపై ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని, దీంతో వాహనదారులకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా గోదావరి నది ఇసుక క్వారీలకు వచ్చే లారీలను పార్కింగ్ ప్లేస్ లను సంబంధిత టీఎస్ఎండిసి అధికారులు పార్కింగ్ ప్లేస్ ను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. లారీలు ప్రయాణించే రహదారులు దుమ్మి దూళీ లెగకుండా సంబంధిత గ్రామం ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు వాటర్ క్యూరింగ్ చేస్తూ ఉండాలని ఆయన సూచించారు. అలాగే ఇసుకలారీలు ప్రయాణించే ప్రదేశాలలో టీఎస్ఎండిసి అధికారులు వాలంటీర్లను నియమించుకోవా లని వారి ద్వారా ట్రాఫిక్ ను క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుక లారీ డ్రైవర్లు అతివేగం నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయడం ప్రమాదాలకు గురి కాకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని ఆయన సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి ప్రధాన రహదారిపై లారీలు నిలిపి ఉంచితే ఆ లారీల డ్రైవర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆ లారీలను సీజ్ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే మణుగూరు సింగరేణి కాలరీస్ నుంచి బి టి పి ఎస్ వెళ్లే బొగ్గు లారీలు వారితో సమన్వయం చేసుకొని రోడ్డు మీద పార్క్ చేయకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. శుక్రవారం రోజు రామంజవరం,సాంబయ్య గూడెం చిక్కుడు గుంట వరకు ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవటం జరిగిందని ఆయన అన్నారు. ఇది కేవలం ఇసుక లారీల డ్రైవర్ల నిర్లక్ష్యం వల్లనే రోడ్డుమీద అడ్డదిడ్డంగా లారీలను పార్కు చేయటం వలన ట్రాఫిక్ అంతరాయం కలిగిందని ఆయన పేర్కొన్నారు. ఇసుక లారీలు ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా లారీలకు టార్పల్ ఏర్పాటు చేసుకొని వెళ్లాలని ఆయన సూచించారు. బొగ్గు లారీలు డ్రైవర్లు అతివేగాన్ని విడనాడి రోడ్డు మీద ప్రయాణించే బాట సారులకు మిగతా వాహనాలకు ప్రమాదకరంగా లేకుండా ఉండే విధంగా లారీలను డ్రైవ్ చేయాలని ఆయన సూచించారు. ఇసుక లారీలు గాని బొగ్గు లారీలు గాని డ్రైవ్ చేసే డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్ సేఫ్టీ నియమ నిబంధనలను పాటించాలని ఆయన సూచించారు. అట్లా కాకుండా మద్యం సేవించి నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తూ రోడ్లపై అడ్డదిడ్డంగా పార్కు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు కూడా చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అలాగే అన్ని శాఖల వారు సమన్వయతో పనిచేసి రోడ్డు మీద ఎలాంటి లారీలు ఆగకుండా సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బి టి పి ఎస్ అసిస్టెంట్ కమాండర్ తిరుపతి, ఎ డులా బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, మణుగూరు ఎస్సై మేడా ప్రసాదు టిఎస్ఎండిసి అధికారులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741